


# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 21 జనవరి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 87

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


ఆనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం శుద్ధ ఏకాదశి రా.9.12, రోహిణి తె.5.28 వర్జ్యం రా.9.32 నుండి 11.07 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు, దుర్ముహూర్తం సా.4.12 నుంచి 4.56 వరకు

## ప్రధాని అకుంఠిత దీక్షకు నిదర్శనం

# రామాలయ నిర్మాణం

● బహిరంగ సభకు హాజరుకానున్న ప్రముఖులు ● అయోధ్యకి సంబంధించి కీలక ప్రకటనలకు చాన్స్ ● అన్ని చానళ్లలోనూ ప్రాణ ప్రతిష్ఠ వేడుకల ప్రత్యక్ష ప్రసారం ● ప్రత్యక్ష ప్రసారం చూసేందుకు పీవీఆర్, ఐనాక్స్ ఏర్పాట్లు



6 లో

జనవరి 22న ప్రధాని నరేంద్ర మోదీ అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ఠ చేయనున్నారు. ఈ మేరకు ఆ రోజు ప్రధాని షెడ్యూల్‌ని అధికారికంగా వెల్లడించారు. మధ్యాహ్నం 12.05 గంటలకు ఆయన పూజకు హాజరవుతారు. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం పూర్తన తరవాత ఆలయంలో పూజలు నిర్వహిస్తారు. ఆ తరవాత మధ్యాహ్నం 1 గంటకు ఓ పబ్లిక్ మీటింగ్‌కి హాజరవుతారు. 2.15 నిముషాలకు కుబేర్ తిలలోని శివాలయాన్ని సందర్శిస్తారు. ఉదయం 10.25 నిముషాలకు ప్రధాని మోదీ అయోధ్య ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుంటారు. రామజన్మభూమి ఆలయానికి 10.55 నిముషాలకు చేరుకుంటారు. 11 నుంచి 12 గంటల వరకూ అక్కడే ఉంటారు. 12.05 నిముషాలకు ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం మొదలవుతుంది. 12.55 నిముషాల వరకూ ఇది కొనసాగుతుంది. ఈ కార్యక్రమం పూర్తయ్యాక మోదీ అక్కడి నుంచి వెళ్లిపోతారు. బహిరంగ సభకు హాజరవుతారు. మధ్యాహ్నం 2 గంటల వరకూ సభలోనే ఉంటారు. ఈ సమయంలో ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు.

## జగన్ పాలనలో అంగన్‌వాడీల బలి



2 లో

● ఏపీలో డిమాండ్ల సాధన కోసం పోరాడుతున్న అంగన్‌వాడీలు ● 40 రోజులుగా సమ్మె ● అంగన్‌వాడీలకు టీడీపీ మద్దతు ● తాజాగా ప్రకటన విడుదల చేసిన నారా లోకేశ్

## ఝార్ఖండ్ సీఎం ఇంటికి ఈడీ అధికారులు



6 లో

● మనీలాండరింగ్ కేసులో సోరెన్‌పై ప్రశ్నల వర్షం


ఝార్ఖండ్ ముఖ్యమంత్రి, జేఎంఎం నేత హేమంత్ సోరెన్ మనీలాం డరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎన్ఫోర్స్‌మెంట్ డైరె క్టరేట్ దర్యాప్తు ముమ్మరం చేసింది.

## ఏపీ ముఖ్యమంత్రి

# దళిత ద్రోహి

● దళితులను పథకం ప్రకారం నాశనం చేశారు ● అంబేద్కర్‌కు 'భారతరత్న' వచ్చింది నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా ఎన్టీఆర్ ఉన్నప్పుడే ● కోనసీమ జిల్లా మండపేటలో రా కదలిరా సభలో చంద్రబాబు ● మరోసారి వైసీపీ వస్తే రాష్ట్రం అంధకారమే : టీడీపీ అధినేత నారా చంద్రబాబు

వైసీపీ ప్రభుత్వం మరోసారి వస్తే రాష్ట్రం అంధకారమేనని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. శనివారం కోనసీమ జిల్లా మండపేటలో నిర్వహించిన రా.. కదలిరా బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. ఆక్వారంగాన్ని ఆదుకుంటాం, రాయితీపై విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ పాలనలో రైతులు ఎవరైనా ఆనందంగా ఉన్నారా? అని ప్రశ్నించారు.



## మయన్మార్ సరిహద్దు వద్ద కంచె వేస్తాం



6 లో

● భారత్‌లోకి ఆ దేశీయుల రాకను నియంత్రించేందుకు నిర్ణయం ● కేంద్ర హోమ్‌మంత్రి అమిత్ షా వెల్లడి

మయన్మార్ లో కల్లోల పరిస్థితులు నెలకొనడంతో ఆ దేశ సైనికు లు పలువురు మిజోరం సరిహద్దుల ద్వారా భారత్లోకి ప్రవేశించడం కలవరం సృష్టిస్తుంది. దీనిపై కేంద్రం స్పందించింది.

## బీఆర్ఎస్‌ను బొందబెట్టుడు తర్వాత ముందు

# మీ హామీల సంగతేంటి

● తెలంగాణ తెచ్చినందుకా.. అభివృద్ధి చేసినందుకా ● లేక మిమ్మల్ని, మీ దొంగ హామీలను ప్రశ్నిస్తున్నందుకా ● సీఎం రేవంత్ రెడ్డిపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## వైఎస్ఆర్ ఆశయాల

# కోసమే కాంగ్రెస్‌లో చేరా

● ప్రత్యేక విమానంలో కడపకు షర్మిల ● ఇడుపులపాయలో తండ్రి సమాధి వద్ద షర్మిల నివాళి ● విజయవాడలో పీసీసీ చీఫ్‌గా బాధ్యతలను స్వీకరించనున్న షర్మిల



2 లో

రాజశేఖర్‌రెడ్డి ఆశయాల కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరానని వైఎస్ షర్మిల తెలిపారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా ఆదివారం బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో శనివారం సాయంత్రం ఇడుపులపాయ లోని వైఎస్ఆర్ సమాధి వద్ద ఆమె నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తండ్రి ఆశీర్వాదం కోసమే ఇడుపులపాయ వచ్చా. రాజశేఖర్‌రెడ్డికి కాంగ్రెస్, ఆ పార్టీ సిద్ధాంతాలంటే ప్రాణంతో సమానం. వాటి కోసం ఎంతదూరమైనా వెళ్లేవారు. మన దేశంలో సెక్యులరిజం అనే పదానికి అర్థమే లేకుండా పోయింది.

## మాట తప్పం

# మడమ తిప్పం



3 లో

● తెలంగాణలో పథకాల ప్రభంజనమే ● గడీల పాలనకు చెల్లు చీటీ ● అప్పుల కుప్పగా మార్చిన ఒకే కుటుంబం ● పదేళ్లలో అభివృద్ధి అధోగతి ● లాల్ ఖిల్లాపై జెండా ఎగరేస్తాం ● లండన్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## మహిళా సాధికారతకు

# మరో ముందడుగు

● నగరం నడిబొడ్డున అతివలకోసం అధునాతన నైపుణ్య శిక్షణ కేంద్రం ● ఆదివారం ఉదయం ప్రారంభించనున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ● సాలార్జంగ్ మ్యూజియంలో ఆధునిక వసతులతో కొత్త బ్లాక్‌ల నిర్మాణం ● నేటి సాయంత్రం ప్రారంభించనున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

మహిళలను నారీశక్తిగా గుర్తించి దేశాభివృద్ధిలో వారిని భాగ స్వామ్యం చేసేందుకు.. వారికి మహిళలకు సంపూ ర్ణమైన చేయూతను అందిస్తూ వారి సాధికార తకోసం కృషిచేస్తున్న ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం.. నగర యువ తులకు నైపుణ్యాభివృద్ధి అందించే దిశగా మరో అడుగు ముందుకేసింది.



6 లో

## అంతే ఇంతే!



అవన్నీ జనం డబ్బులే కదా సార్

# రోడ్లు,భవనాల శాఖకు పెద్దపీట



6 లో

● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ● రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ కీలకం ● భవిష్యత్తు తరాల అవసరాలకు అనుగుణంగా ఉండాలి ● మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ● నంది అవార్డుల ప్రదానంపై క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకుంటాం ● ఎఫ్‌డీసీ పరిధిలో ఉన్న భూములను సంరక్షణ చేయండి ● రాష్ట్ర సచివాలయంలో రోడ్లు, భవనాలు, సినమాటోగ్రఫీ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,మంత్రి కోమటిరెడ్డి

రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న రోడ్లు, భవనాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ సచివాలయంలో ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, రోడ్లు భవనాల శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లు 2024-25 వార్షిక బడ్జెట్ సన్నాహక సమావేశంలో వివిధ రోడ్లు, భవనాలు, రైల్వే బ్రిడ్జిలు, సినిమా పరిశ్రమకు సంబం ధించిన బడ్జెట్ కేటాయింపుల ప్రతిపాదనలపై ఆ శాఖల ఉన్నత అధికా రులతో శనివారం చర్చించారు. గత ప్రభుత్వం కేటాయింపులు పేపర్ల లో చూపించి, చెల్లింపులు చేయని కారణంగా చిన్న కాంట్రాక్టర్లు ఇబ్బం దులు పడుతున్నారని,పదిసార్లు టెండర్లు పిలిచినా పనులు చేయడానికి ముందుకు రాని పరిస్థితి ఉందని రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి ఆర్థికమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. తాను స్వయంగా డిప్యూటీ సీఎంతో మాట్లాడి చిన్నకాంట్రాక్టర్లకు ఆదుకున్న సంగతిని గుర్తుచేశారు.

## డిప్యూటీ సీఎం భట్టికి 'సూర్య' అభినందనలు



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి అయిన మల్లు భట్టి విక్రమార్కతో సూర్య దినపత్రిక చైర్మన్ నూకారపు సూర్య ప్రకాశ రావు శనివారం భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగా కలుసుకున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## జగన్ నియంతపాలనలో అంగన్‌వాడీ చెల్లెమ్మల బలి



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీలో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయక సిబ్బంది 40 రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని, వేతనాలు పెంచాలన్న డిమాండ్లతో అంగన్వాడీలు సమ్మె బాటపట్టారు. అంగన్వాడీలకు టీడీపీ మద్దతు పలుకుతోంది. ఈ క్రమంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అంగన్వాడీలను ఉద్దేశించి ఓ ప్రకటన విడుదల చేశారు. జగన్ నియంతపాలనలో అంగన్వాడీ చెల్లెమ్మలు బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. రాజులు, రాజ్యాలు అంతరించిపోయి ప్రజాస్వామ్యం అమల్లోకి వచ్చాక తొలిసారిగా సుమారు అయిదేళ్ల క్రితం ఏపీ ప్రజలు పొరపాటున జగన్మోహన్ రెడ్డి అనే నయా నియంతకు అధికారమిచ్చారు. ఆయన అనాలోచిత, పిచ్చి నిర్ణయాలతో అన్నివర్గాల ప్రజలను కష్టాలకు గురిచేస్తున్నాడు. ఎన్నికల సమయంలో తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటూ 40 రోజులుగా అంగన్వాడీలు ఆందోళనలు చేస్తుంటే కనీస స్పందన లేకపోగా, విధుల్లోకి చేరకపోతే ఉద్యోగాలు పీకేస్తామని తన పాలేరు సజ్జలతో బెదిరింపులకు దిగుతున్నాడు. ప్రభుత్వ అనాలోచిత, మొండివైఖరి కారణంగా ఇప్పటికే ఇద్దరు అంగన్వాడీ చెల్లెమ్మల ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి. జగన్ అంగన్వాడీలపై ప్రయోగించిన ఎస్మా ఆయన పాలిట భస్మాసుర హస్తంగా మారబోతోంది. ఎంతటి నియంత అయినా ప్రజాభీష్టానికి తలొగ్గక తప్పదన్న చారిత్రక సత్యాన్ని గుర్తించలేని జగన్... మరో 3 నెలల్లోపే ఇంటికి వెళ్లడం ఖాయం.

# ముఖ్యమంత్రి దళిత ద్రోహి



- దళితులను పథకం ప్రకారం నాశనం చేశారు
- అంబేద్కర్‌కు 'భారతరత్న' వచ్చింది నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా ఎన్టీఆర్ ఉన్నప్పుడే
- కోనసీమ జిల్లా మండపేటలో రా కదలిరా సభలో చంద్రబాబు
- మరోసారి వైసీపీ వస్తే రాష్ట్రం అంధకారమే : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

మండపేట నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : : వైసీపీ ప్రభుత్వం మరోసారి వస్తే రాష్ట్రం అంధకారమేనని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. శనివారం కోనసీమ జిల్లా మండపేటలో నిర్వహించిన రా.. కదలిరా బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. ఆక్వారంగాన్ని ఆదుకుంటాం, రాయితీపై విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ పాలనలో రైతులు ఎవరైనా ఆనందంగా ఉన్నారా? అని ప్రశ్నించారు. రైతుల నుంచి ధాన్యం కొనరు, గిట్టుబాటు ధర ఇవ్వరని ధ్వజమెత్తారు. కోనసీమ జిల్లా పచ్చని అందాలకు, అతిథి మర్యాదలకు పెట్టింది పేరు. మంచినీరు అడిగితే కొబ్బరి నీళ్లు ఇచ్చే ప్రాంతం ఇది. పంటలకు సాగునీరు ఇచ్చిన కాటన్ దొరను ఇప్పటికీ పూజిస్తారు. ఆకలి తీర్చిన అన్నపూర్ణ డొక్కా సీతమ్మ ఇక్కడి వారే. కాలువలు బాగు చేయకుండా పంటలను ముంచేశారు. పోలవరం పూర్తి చేసి ఉంటే జిల్లాకు సాగునీరు అందేది. టీడీపీ పాలనలో ఆక్వారంగం దేశంలోనే అగ్రస్థానంలో ఉండేది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆక్వా రైతులు మునిగిపోయారు. అనేక హామీలు ఇచ్చి ఆక్వా రైతులను జగన్ మోసం చేశారని చంద్రబాబు విమర్శించారు.

**దళితులను పథకం ప్రకారం నాశనం చేశారు :** కోనసీమ జిల్లా మండపేటలో ఏర్పాటు చేసిన రా కదలిరా సభలో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రసంగించారు. దళితులకు తానేదో చేశానని సీఎం గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. దళితులకు న్యాయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని స్పష్టం చేశారు. అప్పట్లో అంటరానితనం ఉండేది, రెండు గ్లాసుల విధానం ఉండేది. దీనిపై అధ్యయనం కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జస్టిస్ పున్నయ్య కమిషన్ వేశాం. దళితుల వెతలపై ఆయన ఓ నివేదిక ఇచ్చారు. ఎంతో అధ్యయనం చేసి 12 జీవోలు తీసుకువచ్చి, దళితుల అభ్యున్నతికి చర్యలు తీసుకున్నాం. అంతేకాదు, మహనీయుడు అంబేద్కర్ కు భారతరత్న వచ్చింది ఎన్టీ రామారావు నేషనల్ ఫ్రంట్ చైర్మన్ గా ఉన్నప్పుడేనని గుర్తించాలి. ఈ ప్రాంతానికి చెందిన జీఎంసీ బాలయోగిని లోక్ సభ స్పీకర్ గా నామినేట్ చేసింది టీడీపీనే. ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్ గా నామినేట్ చేశాం. దళిత వర్గానికి చెందిన కాకి మాధవరావును సీఎస్ గా నియమించాం. ఆ తర్వాత చీఫ్ సెక్రటరీగా మరో ఎస్సీ వ్యక్తి వచ్చిన దాఖలాలు లేవు. కేఆర్ నారాయణన్ ను రాష్ట్రపతిగా ప్రతిపాదించింది మేమే. దళితులను పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చేసేందుకు ఎన్నో చర్యలు తీసుకున్నాం.

ఈ ముఖ్యమంత్రి దళిత వ్యతిరేకి : ముఖ్యమంత్రి దళిత వ్యతిరేకి. దళితుల కోసం మేం తీసుకువచ్చిన 27 పథకాలను రద్దు చేశాడు. సబ్ ప్లాన్ ను పూర్తిగా నిర్వీర్యం చేశాడు. దళితుల కోసం ఖర్చు చేయాల్సిన రూ.28 వేల కోట్లను ఎక్కడికక్కడ దారి మళ్లించాడు. ఇతని అహంకారం ఎక్కడివరకు వెళ్లిందంటే అంబేద్కర్ విదేశీ విద్య పథకం పేరును మార్చివేసి జగన్ విదేశీ విద్య అని పెట్టుకున్నాడు. దళిత ద్రోహి ఈ జగన్ మోహన్ రెడ్డి. ఈయనొక పెద్ద పెత్తందారు. ఎవరూ మాట్లాడ్డానికి వీల్లేదు. దళితులు నోరెత్తకూడదు, ప్రశ్నించకూడదు, నిలబడకూడదు. ఎవరైనా నోరు విప్పితే వారిపై దాడులు, గొంతు నొక్కే పరిస్థితికి వచ్చారు. నాలుగున్నరేళ్లలో దళితులపై 6 వేలకు పైగా దాడులు జరిగాయి. 188 మంది దళితులు హత్యకు గురయ్యారని చంద్రబాబు వివరించారు.

**కోడికత్తి శ్రీనివాస్ ను జైలుకు పంపారు :** కోడికత్తి డ్రామా ఆడి గత ఎన్నికల్లో సానుభూతి తెచ్చుకుని కోడికత్తి శ్రీనివాస్ ను జైలుకు పంపారని విమర్శించారు. పెద్ద తప్పు చేయనివాడు జైల్లో ఉన్నాడు..బాబాయ్ ని చంపినవాడు మాత్రం బయట తిరుగుతూ, ఊరేగింపులు చేసుకుంటున్నాడని మండిపడ్డారు. ఈ రెండు విషయాల్లోనూ సింపతీ సంపాదించుకున్నాడు, సానుభూతితో ఓట్లు వేయించుకున్నాడు. కానీ ఈరోజు... అక్కడ హత్య చేసిన వాడ్ని కాపాడతాడు, నేరం చేయని వ్యక్తిని ఐదు సంవత్సరాలుగా జైల్లో పెట్టాడు.

ఈ జిల్లాలో దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం ఉదంతం కూడా మీకు తెలుసు. చంపిన ఎమ్మెల్సీకి ఊరేగింపులు నిర్వహిస్తారు. దళితుడ్ని చంపి డోర్ డెలివరీ పంపించాడు.

దీనిపై ఇంతవరకు చర్యలు లేవు. మా అక్కకు అన్యాయం చేయొద్దండీ, వేధించొద్దండీ అని ఓ బీసీ కుర్రాడు (అమర్నాథ్) అడిగితే అతడ్ని పెట్రోల్ పోసి తగలబెట్టారు. అమరావతిలో దళితులపైనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. దళితులను ఇంత నిర్వీర్యం చేసి, దళితులను పథకం ప్రకారం నాశనం చేసిన వ్యక్తి ఇవాళ అంబేద్కర్ విగ్రహం పెట్టి దళితులను ఉద్ధరిస్తాను, సామాజిక న్యాయం చేస్తాను అంటే ఎవరైనా నమ్ముతారా? అంటూ చంద్రబాబు విమర్శనాస్త్రాలు సంధించారు.



# వైఎస్ఆర్ ఆశయాల కోసమే కాంగ్రెస్‌లో చేరా

- ప్రత్యేక విమానంలో కడపకు షర్మిల
- ఇడుపులపాయలో తండ్రి సమాధి వద్ద షర్మిల నివాళి
- విజయవాడలో పీసీసీ చీఫ్‌గా బాధ్యతలను స్వీకరించనున్న షర్మిల

కడప, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాజశేఖర్‌రెడ్డి ఆశయాల కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరానని వైఎస్ షర్మిల తెలిపారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా ఆదివారం బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో శనివారం సాయంత్రం ఇడుపులపాయ లోని వైఎస్ఆర్ సమాధి వద్ద ఆమె నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తండ్రి ఆశీర్వాదం కోసమే ఇడుపులపాయ వచ్చా. రాజశేఖర్‌రెడ్డికి కాంగ్రెస్, ఆ పార్టీ సిద్ధాంతాలంటే ప్రాణంతో సమానం. వాటి కోసం ఎంతదూరమైనా వెళ్లేవారు. మన దేశంలో సెక్యులరిజం అనే పదానికి అర్థమే లేకుండా పోయింది. రాజ్యాంగానికి గౌరవం లేదు. కాంగ్రెస్ సిద్ధాంతాలు నిలబడాలి, దేశానికి మంచి జరగాలనే కాంగ్రెస్‌లో చేరా. రాహుల్‌గాంధీని ప్రధానిని చేసేంత వరకు మా పోరాటం ఆగదని తెలిపారు. మాజీ మంత్రి రఘువీరారెడ్డి మాట్లాడుతూ కొన్ని పార్టీలు బానిసలు కావొచ్చు. కానీ, రాష్ట్రంలో కాంగ్రెస్ బానిస కాదన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసే వరకు అందరం కలిసి పనిచేస్తామన్నారు. సీనియర్‌నేత కేవీపీ రామచంద్రరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి దిక్సూచిలా వైఎస్ఆర్ పనిచేశారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారు. ఆయన ఆశయాల కోసం, రాహుల్‌గాంధీని ప్రధానిగా చూసేందుకే షర్మిల కాంగ్రెస్‌లోకి వచ్చారని వివరించారు. ఈ సందర్భంగా షర్మిల సమక్షంలో మాజీ మంత్రి అహ్మదుల్లా కాంగ్రెస్‌లో చేరారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా నియమితులైన తర్వాత తొలిసారి కడప జిల్లాకు విచ్చేసిన షర్మిలకు కాంగ్రెస్ నేతలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. సీనియర్‌నేతలు శైలజానాథ్, తులసిరెడ్డి, గౌతమ్, అహ్మదుల్లా తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల హైదరాబాద్ నుంచి కడపకు బయల్దేరారు. ఆమెతో పాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు కేవీపీ రామచంద్రరావు, రఘువీరా రెడ్డిలు కూడా పయనమయ్యారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి వీరు ప్రత్యేక విమానంలో కడపకు బయల్దేరారు. కడప విమానాశ్రయం నుంచి వీరు రోడ్డు మార్గంలో పయనించి సాయంత్రం 5.30 గంటలకు ఇడుపులపాయలోని వైఎస్ ఘాట్ కు చేరుకుంటారు.



తండ్రి సమాధి వద్ద షర్మిల నివాళులర్పించారు. రాత్రికి వీరు ఇడుపులపాయలోనే బస చేస్తారు. ఉదయం విజయవాడకు చేరుకుని, ఏపీసీసీ చీఫ్ గా ఆమె బాధ్యతలను స్వీకరిస్తారు.

# కళాకారుల జీవితాల్లో కాంతులు

- రాష్ట్ర వ్యాప్తంగా కళాకారులకు గుర్తింపు కార్డుల ప్రదానోత్సవం
- నేడు 4 వేల మంది కళాకారులకు గుర్తింపు కార్డుల పంపిణీ
- గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా పారదర్శకంగా గుర్తింపు కార్డుల జారీ
- సాంస్కృతిక సంబరాల ద్వారా డేటా సేకరణతో కళాకారుల గుర్తింపు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్యక్రమాలు, రాయితీల్లో గుర్తింపు కార్డు పొందిన కళాకారులకు ప్రాధాన్యం
- పర్యాటక, సాంస్కృతిక, యువజనాభివృద్ధి శాఖామాత్యులు ఆర్.కె. రోజా



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : సాంస్కృతిక సంబరాల్లో గుర్తించిన కళాకారులకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకున్నామని, అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కళాకారులకు గుర్తింపు కార్డులు అందజేస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక మరియు యువజనాభివృద్ధి శాఖామాత్యులు ఆర్.కె. రోజా అన్నారు. రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి (భాషా సాంస్కృతిక శాఖ) ఆధ్వర్యంలో శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో కళాకారులకు గుర్తింపు కార్డుల ప్రదానోత్సవం అట్టహాసంగా నిర్వహించగా మంత్రి రోజా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, రాష్ట్ర సృజనాత్మకత , సంస్కృతి సమితి క్రియేటివ్ హెడ్ యల్. జోగి నాయుడు, రాష్ట్ర సృజనాత్మకత , సంస్కృతి సమితి చైర్ పర్సన్ వంగపండు ఉష, దృశ్య కళల అకాడమీ చైర్ పర్సన్ కె. సత్య శైలజ, సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ శ్రీలక్ష్మి, సంగీత నృత్య అకాడమీ చైర్ పర్సన్ పి. శిరీష, సైన్స్‌టెక్నాలజీ అకాడమీ చైర్ పర్సన్ టి. ప్రభావతి, అధికార భాషా సంఘం సభ్యులు మస్తానమ్మ, రాష్ట్ర సాంస్కృతిక శాఖ సీఈవో మల్లిఖార్జునరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ.. తోటి కళాకారులందరికీ గుర్తింపుకార్డుల పంపిణీ కార్యక్రమంలో ఓ మంత్రిగా పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. నవరత్నాలు పథకాల ద్వారా కళాకారులకు మన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో మేలు చేకూర్చిందన్నారు. రాష్ట్రం విడిపోయాక కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వలేదని, గుర్తింపు కార్డులు లేక కళాకారులు చాలా ఇబ్బందులు పడ్డారని వెల్లడించారు. కళాకారుల డేటా తీసుకోకపోవడం వల్ల కళాకారులకు తగిన న్యాయం జరగలేదన్నారు. కానీ అధికారం చేపట్టిన నాటి నుండి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కళాకారులకు అండగా నిలబడ్డారన్నారు. అందుకే తనకు మంత్రిగా అవకాశం కల్పించారని తెలిపారు. తాను పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత కళాకారుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేశానన్నారు. కళాకారుల వినతిపత్రాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతోందని స్పష్టం చేశారు. సాంస్కృతిక సంబరాల్లో కళాకారుల డేటా సేకరణ ద్వారా నిజమైన కళాకారులను గుర్తించామన్నారు. ఇప్పుడు ఆ కళాకారులకు గుర్తింపు కార్డులు కూడా అందజేస్తున్నామన్నారు. ఇది నిరంతరం జరిగే ప్రక్రియ అని గ్రామ/వార్డు సచివాలయాలు, వాలంటీర్ల ద్వారా కళాకారులు దరఖాస్తు చేసుకుని గుర్తింపు కార్డులు పొందవచ్చున్నారు. ప్రతిష్ఠాత్మక జీఐఎస్, జీ20 కార్యక్రమాల్లో మన కళాకారుల ప్రదర్శనలకు అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తుందో అర్థం చేసుకోవచ్చున్నారు. రాష్ట్ర చరిత్రలో 99 శాతం హామీలను నాలుగున్నరేళ్లలో అమలు చేయడమే గాక బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక ప్రాధాన్యం ఇచ్చింది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్కరే అన్నారు. ఇలా సంక్షేమమే లక్ష్యంగా ముందుకువెళ్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని కళాకారులే బాధ్యతగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

ప్రతి కళాకారుడికి గుర్తింపు కార్డు : రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి క్రియేటివ్ హెడ్ యల్. జోగి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కళాకారుడికి గుర్తింపు కార్డు ఇవ్వాలని నిర్ణయించడం చారిత్రాత్మకమన్నారు. ఈ విషయంలో కళాకరులందరూ రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటారన్నారు. గ్రామ/వార్డు సచివాలయాలు, వాలంటీర్లు, ఎమ్మార్వో, ఆర్డీవోల ద్వారా పారదర్శకంగా కళాకారులకు గుర్తింపు కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. స్వతహాగా కళాకారుడైన తనకు క్రియేటివ్ హెడ్ గా పదవి ఇచ్చిన ముఖ్యమంత్రికి కృతజతలు తెలిపారు.

ఈ రాష్ట్ర ప్రభుత్వంలో పునరుత్తేజం : మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం అనేది చాలా మంచి కార్యక్రమం అన్నారు. ఆర్.కె.రోజా ఈ శాఖకు మంత్రి అయిన తర్వాత మరింత వన్నె తెచ్చారన్నారు. కరోనా తర్వాత కళలు, క్రీడలు పునర్ వైభవాన్ని కోల్పోగా వాటికి ఈ రాష్ట్ర ప్రభుత్వంలో పునరుత్తేజం వచ్చిందన్నారు.

కళలు, సంస్కృతులే అత్యున్నత స్థాయిలో : సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ మన దేశాన్ని సాంప్రదాయ కళలు, సంస్కృతులే అత్యున్నత స్థాయిలో ఉంచాయన్నారు. కళలు, కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గౌరవిస్తోందని, అందుకే అన్ని అకాడమీలకు చైర్మన్లు, చైర్ పర్సన్ లను నియమించిందన్నారు.

ప్రతి కార్యక్రమంలో కళాకారులకే ప్రాధాన్యం : రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి చైర్ పర్సన్ వంగపండు ఉష మాట్లాడుతూ మనిషి పుట్టుక నుంచి చావు వరకు జరిగే ప్రతి కార్యక్రమంలో కళాకారులకే ప్రాధాన్యం లభిస్తుందన్నారు. కళ కల కోసం కాదని ప్రజల కోసమని తెలిపారు. గుర్తింపు కార్డులు అందించడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్యక్రమాల్లో కళాకారులకు ప్రాధాన్యత లభిస్తుందన్నారు.

## కోవర్టు కేశినేని నాని



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి వైసీపీలో చేరిన కేశినేని నానిపై బుద్దా వెంకన్న మరోమారు విమర్శలు గుప్పించారు. కేశినేని నాని కోవర్టు అని తాను గతంలోనే చెప్పానని గుర్తుచేశారు. ఆయన కోవర్టనే విషయం తెలియక టీడీపీ అధినేత చంద్రబాబు గౌరవించారని చెప్పారు. కోవర్టు అని తెలుసు కాబట్టే కేశినేని నానిని జగన్ గౌరవించారని విమర్శించారు. ఈమేరకు శనివారం బుద్దా వెంకన్న ఓ వీడియో ట్వీట్ చేశారు. అప్పుడు.. ఇప్పుడు అనే క్యాప్షన్ తో గతంలో కేశినేని నానిని చంద్రబాబు ఎలా మర్యాదగా చూసుకున్నారో వీడియోలో చూపించారు. సతీసమేతంగా ఆలయ దర్శనం తర్వాత చంద్రబాబు బయటకు వస్తుండగా కేశినేని నాని దూరంగా ఎక్కడో ఉండడం వీడియోలో కనిపించింది. అయితే తన పక్కన ఉన్న సెక్యూరిటీ సిబ్బందికి చెప్పి కేశినేని నానిని చంద్రబాబు దగ్గరకు పిలిపించుకోవడం కనిపిస్తోంది. దూరంగా ఉన్న వ్యక్తిని పిలిపించుకుని చంద్రబాబు తన పక్కన చోటిచ్చి గౌరవించారని బుద్దా వెంకన్న చెప్పారు. ప్రస్తుతం కేశినేని నానిని జగన్ అగౌరవించిన తీరును మరో వీడియోలో వెంకన్న చూపించారు. ముఖ్యమంత్రి జగన్ ను కలిసి కేశినేని నాని బొకే ఇచ్చి నమస్కరించడం, ఆ బొకేను ఎడమచేతితో అందుకుని వెంటనే పక్కన ఉన్న సెక్యూరిటీ సిబ్బందికి ఇవ్వడం వీడియోలో కనిపిస్తోంది. ఆ తర్వాత అక్కడే ఉన్న మరో నేతను జగన్ ఆప్యాయంగా తటడం కనిపించింది. ఇదీ కేశినేని నానికి జగన్ ఇచ్చిన మర్యాద అన్నట్లుగా బుద్దా వెంకన్న ఈ వీడియోను ట్వీట్ చేశారు.

## ఎర్రచందనం స్మగ్లర్లే ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం బాధాకరం



చిత్తూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత సీఎం జగన్ మోహన్ రెడ్డికి లేదని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ రాజకీయ ప్రయోజనం కోసం అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని వాడుకోవడం బాధాకరమన్నారు. అడవుల్లో ఉండాల్సిన వన్య ప్రాణులు పొలాల్లోకి, గ్రామాల్లోకి వస్తున్నాయంటే వైసీపీ ప్రభుత్వం ఎర్రచందనం స్మగ్లింగ్‌ను పెంచి పోషించడమే కారణమని ఆరోపించారు. వైసీపీ నాయకులకు, ప్రభుత్వానికి ఎర్రచందనం ఆదాయ వనరుగా మారిందని మండిపడ్డారు. ఎర్రచందనం స్మగ్లర్లే ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం బాధాకరమన్నారు. . జిల్లాకు చెందిన మంత్రి పెద్దిరెడ్డి రామచందర్రెడ్డి అటవీ శాఖ మంత్రిగా ఉన్న ప్రయోజనం ఏంటని ఆగ్రహించారు. ప్రకృతి సంపదలైన ఎర్రచందనం, ఇసుక, మైనింగ్ వంటి అక్రమ సంపాదన డబ్బులతో వైసీపీ ఎన్నికల్లో గెలవాలని చూస్తోందని విమర్శించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి మంచి ప్రభుత్వానికి ఓటెయ్యాలని కోరారు. ఓటరు హక్కును హరించే పని వైసీపీ ప్రభుత్వం చేసిందన్నారు. స్థానిక సంస్థల అన్ని ఎన్నికలలోనూ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. నిష్పక్షపాతంగా జరగని ఎన్నికలన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికల్లో దొంగ ఓట్ల ద్వారా గెలుపొందిన ఎంపీ గురుమూర్తి ఎన్నికను రద్దు చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో అయినా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగే విధంగా చూడాలని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి డిమాండ్ చేశారు.

## చంద్రబాబు స్థాయి, నా స్థాయి ఒకటే



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీకి రాజీనామా చేసిన తర్వాతే తాను వైసీపీలో చేరానని విజయవాడ ఎంపీ కేశినేని నాని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ పిలవడంతో వెంటనే తాను వైసీపీలో చేరానని చెప్పారు. రాజకీయాల్లో చంద్రబాబు స్థాయి, తన స్థాయి ఒకటేనని అన్నారు. నారా లోకేశ్ స్థాయి తనతో పోల్చుకుంటే చాలా తక్కువని చెప్పారు. తెలుగుదేశం పార్టీ 60 శాతం ఖాళీ అవుతుందని తాను ఇప్పటికీ చెవుతున్నానని అన్నారు. కంచికచర్ల మండలం పెండ్యాలలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ కూడా పాల్గొన్నారు. తన వెనుక ఎవరూ లేరని ఆయన సోదరుడు కేశినేని చిన్ని చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ... ఉత్తర కుమార ప్రగల్భాలు పలకొద్దని మండిపడ్డారు. గతంలో తనతో ఉన్న అనుచరులను తనతో రమ్మని పిలవలేదని చెప్పారు. ప్రజలంతా జగన్ వెనుక ఉన్నారని... వైసీపీలో నాయకుల పాత్ర తక్కువ, ప్రజల పాత్ర ఎక్కువ ఉంటుందని అన్నారు. కాల్ మనీ, అక్రమ వ్యాపారాలు చేసే వారి గురించి తాను మాట్లాడనని చెప్పారు.

## సొంత ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన వైసీపీ ఎమ్మెల్యే పార్థసారథి



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి :వైసీపీ ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి సొంత పార్టీపై గుర్రుగా ఉన్నారు. తాను సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న పెనమలూరు నియోజకవర్గం ఇన్చార్జిగా మంత్రి జోగి రమేశ్ ను తీసుకురావడం ఆయనలో అసంతృప్తిని రగిల్చింది. అప్పటినుంచి, ఎక్కడికక్కడ వైసీపీ అధిష్ఠానం తీరును ఎండగడుతున్నారు. తాజాగా పార్థసారథి మీడియాతో మాట్లాడుతూ, ఈ ప్రభుత్వానికి మార్పులు చేర్పులు అలవాటుగా మారిపోయాయని, గంటగంటకు విధానాలు మార్చుకునే చెడు అలవాటు వచ్చిందని తీవ్ర విమర్శలు చేశారు. ధాన్యం సేకరణలోనూ ఆఫ్ లైన్, ఆన్ లైన్ విధానాలతో రైతులు నష్టపోతున్నారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు రైతులకు ఇబ్బందికరంగా మారాయని అన్నారు. మంత్రులు బూతులు తిట్టడం మాని రైతుల సమస్యలపై సమీక్షలు పెట్టాలని పార్థసారథి హితవు పలికారు. కాగా, పార్థసారథి త్వరలోనే టీడీపీలో చేరతారని తెలుస్తోంది.

## దళితులను మోసం చేసిన సీఎం జగన్

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : అంబేద్కర్ విగ్రహం సాక్షిగా దళితులను సీఎం జగన్ మోసం చేస్తున్నాడని జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన మహేష్ అన్నారు. శనివారం జనసేన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏపీలో దళితులపై దాడులు పెరిగిపోయానని చెప్పారు. ఏపీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు రాజకీయ లబ్ధి కోసం చేసిందేనని అన్నారు. కోనసీమ అంబేద్కర్ జిల్లా పేరుతో కుట్రలు చేసి చిచ్చు పెట్టారని మండిపడ్డారు. అంబేద్కర్ విదేశీ విద్యా పేరును తొలగించి జగనన్న విదేశీ విద్య పేరు ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. అంబేద్కర్ కంటే జగన్ గొప్పవాడా..? అని నిలదీశారు. 2019 నుంచి నేటి వరకు దళితులపై జరిగిన దాడుల్లో ఏపీ మొదటి స్థానంలో ఉందన్నారు. దళితులపైనే ఎస్సీ, ఎస్టీ , కేసులు పెట్టిన ఘనత జగన్ మోహన్ రెడ్డిదేనని ఎద్దేవా చేశారు. అంబేద్కర్ పేరు ఎత్తి, విగ్రహాన్ని తాకే అర్హత జగన్‌కి లేదని పోతిన మహేష్ తెలిపారు.





# ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేసిన గవర్నర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః: గవర్నర్ తమిళిసై సౌందర్రాజన్ ఖైరతాబాద్లోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. అనంతరం లక్ష్మణ సమేత సీతారాములను దర్శించుకున్నారు. నవగ్రహ ప్రదక్షిణ చేశారు. ఈ నెల 22న అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం నేపథ్యంలో దేశంలో ఉన్న అన్ని ఆలయాను శుభ్రం చేయాలని ప్రధాని మోదీ పిలువునిచ్చిన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో హనుమాన్ ఆలయంలో స్వచ్ఛ అభియాన్ చేపట్టారు. అయోధ్యలో శ్రీరామమందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న ఆలయాలను శుభ్రం చేయాలని దేశ ప్రజలను ప్రధాని మోదీ అభ్యర్థించారు.

జనవరి 22 నాటికి దేశంలోని అన్ని పుణ్యక్షేత్రాలు, దేవాలయాలను శుభ్రం చేయాలని, స్వచ్ఛతా ప్రచారాన్ని నిర్వహించాలని పిలువునిచ్చారు. ఇందులో భాగంగా ఈ నెల 12న మహారాష్ట్రలోని నాసిక్లో పర్యటించిన ప్రధాని.. శ్రీ కాలారామ్ ఆలయాన్ని శుభ్రం చేసిన విషయం తెలిసిందే.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సూర్య చైర్మన్ భేటీ

- ప్రభుత్వానికి, ఉప ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన నూకారపు సూర్య ప్రకాశ రావు
- తాజా రాజకీయ, పాలనా అంశాలపై చర్చ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి అయిన మల్లు భట్టి విక్రమార్క తో సూర్య దినపత్రిక చైర్మన్ నూకారపు సూర్య ప్రకాశ రావు శనివారం భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగా కలుసుకున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ, పరిపాలన పరమైన అంశాలు ఇరువురి మధ్య చర్చకు వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం సమీప భవిష్యత్తులో నిర్వహించనున్న కార్యక్రమాలు, వివిధ పథకాల అమలు వంటి అంశాలను డిప్యూటీ సీఎం ప్రస్తావించారు. పరిపాలనను సజావుగా కొనసాగించే క్రమంలో మీడియా పాత్ర సైతం కీలకమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాం నాటి సుస్థిరమైన పరిపాలన విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందించబోతున్నామని పేర్కొన్నారు.సూర్య చైర్మన్ నూకారపు సూర్య ప్రకాశరావు కూడా భేటీ నేపథ్యంలో వివిధ అంశాలను డిప్యూటీ సీఎం దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం తిరుగులేని విధంగా ముందుకు సాగడంలో తనదైన శైలిలో అభిప్రాయాలను మల్లు భట్టి విక్రమార్కతో పంచుకున్నారు. నిర్దిష్టమైన అంశాలపై సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక డైరెక్టర్ కె.రామచందర్ రావు, హెచ్ ఆర్ యద్రా నాగభూషణం, సూర్య స్టేట్ బ్యూరో వుప్పు వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు..



# బడ్జెట్ సందడి

- రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల సమీక్ష
- పౌరసరఫరాల శాఖను గత సర్కారు నిర్వీర్యం చేసిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ధ్వజం
- అడుగడుగునా నిర్లక్ష్యమే- భట్టి విక్రమార్క
- అధికార యంత్రాంగానికి మంత్రుల దిశా నిర్దేశం
- పాల్గొన్న ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ ఫైనాన్స్ జాయింట్ సెక్రటరీ హరిత, డిప్యూటీ సీఎం సెక్రెటరీ కృష్ణ భాస్కర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు 2024–25 ఆర్థిక సంవత్సరం వార్షిక బడ్జెట్ కోసం పౌర సరఫరాల శాఖ రూపొందించిన ప్రతిపాదనల పై శనివారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష చేశారు. ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ ఫైనాన్స్ జాయింట్ సెక్రటరీ హరిత, డిప్యూటీ సీఎం సెక్రెటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. పలు అంశాలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఉత్తంకుమార్ రెడ్డి అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం చేశారు.

### గత ప్రభుత్వ నిర్లక్ష్యం

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూసివిల్ సప్లై డిపార్ట్మెంట్ ను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు.ఎరియర్స్ 380 కోట్లు ఉంటే, 14350 కోట్ల బకాయిలు పెరిగాయని, అధికారులు చెప్పిన లెక్కలు వింటుంటే అచ్చర్యం వేసిందన్నారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల సివిల్ సప్లై పై భారీగా భారం పడిందని, ప్రభుత్వం సివిల్ సప్లై కి నిధులు సరైన సమయానికి చెల్లించకపోవడం వల్ల అన్ని లోన్స్ కలిపి ఇప్పటి వరకు 58860 కోట్లు భారం పడిందన్నారు. రైతుల దగ్గర నుంచి ధాన్యం కొనుగోలు చేయడానికి గత అప్పులు చేసిందని, రైతుల దగ్గర నుంచి ధాన్యం కొను గోలు చేయాలంటే ప్రభు త్వం బ్యాంక్ గ్యారెంటీ ఇస్తే తప్ప కొనలేని పరిస్తితి ఉందని భట్టి విక్రమార్క చెప్పారు. ఇంతటి భారం ఉన్నా రేషన్ బియ్యం, విద్యార్థులకు సన్నబియ్యం, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ఆలస్యం కాకుండా ఆదేశాలు ఇచ్చామని, ఎంతటి ఇబ్బంది ఉన్నా అందరికీ న్యాయం చేస్తాం అని ఆయన వివరించారు. 2.82 కోట్ల లబ్ధిదారులకు మా ప్రభుత్వంలో తాము ఇచ్చినా భారం పడలేదన్నారు.అసలు విషయాలు ప్రజలకు తెలియాలి కాబట్టే చెప్తున్నామని, అత్యధికంగా అప్పులు ఉన్నాయని,.ప్రజలకు న్యాయం చేయాలంటే మళ్ళీ అప్పులు చేయాల్సిందేనన్నారు.

### పౌరసరఫరాల శాఖ నిర్వీర్యం –ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రి

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ సివిల్ సప్లై సంస్థను ఆర్థికంగా నిర్వీర్యం గత ప్రభుత్వం చేసిందన్నారు. 2014లో 3వేల కోట్ల అప్పు ఉంటే ఇప్పుడు 58వేల కోట్లు ఉన్నదని, సివిల్ సప్లై నష్టం 11వేల కోట్ల నష్టంలో ఉందన్నారు.కృష్ణానది పై ఉన్న ప్రాజెక్టులను కృష్ణా బోర్డుకు ఈ ప్రభుత్వం అప్పగించలేదని , ప్రాజెక్టుల పై అసెంబ్లీలో చర్చ జరగాలన్నారు.కేసీఆర్ సిఎం గా ప్రమాణస్వీకారం చేసిన తరువాతనే సీలేరు, 7 మండలాలు పోయాయి.కేసీఆర్, మోడీకి ఎలాంటి సంబంధాలు ఉన్నాయో తెలియవు, మోడీ రాష్ట్రానికి వచ్చినప్పుడు ప్రేమ తప్ప ఏమి వద్దు అన్నారు కేసీఆర్.తెలంగాణ రాష్ట్రాన్ని నాచనం, దోచుకుంది బి ఆర్ ఎస్ పార్టీ.మేడిగడ్డ డిజైన్ లోనే లోపం ఉందని ప్రాథమికంగా సమాచారం.వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 38వేల కోట్లు, 16లక్షల ఎకరాలకు వ్యాప్కో సంస్థ డిజైన్ అయింది. 94వేల కోట్లు ఖర్చు చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు ఆయకట్టు 40వెలు మాత్రమే.అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో సీఎంల కలయిక తో నీటి కేటాయింపుల పై చర్చలు జరుగుతాయి.డ్యామేజి సీరియస్ గా జరిగింది.నిర్లక్ష్యం కూడా అదే స్థాయిలో కనిపిస్తోంది.త్వరలోనే డ్యామేజ్ ఫోటోలు రిలీజ్ చేస్తాంఅని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణ కళాకారులకు కేటీఆర్ అభినందనలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: టీ షర్టుల పైన జియోగ్రాఫికల్ ఇండికేషన్ చేర్యాల్ పెయింటింగ్ ని వేసిన తెలంగాణ కళాకారులు రాకేష్, వినయ్ లకి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు తెలిపారు. ఇలాంటి వినూత్నమైన పద్ధతుల వలన సాంప్రదాయ కళలకు మరింత డిమాండ్ వస్తుందని కేటీఆర్ అన్నారు. వీటికి మరింత ఆన్లైన్ మార్కెటింగ్, బ్రాండింగ్ అవసరం ఉన్నదని ఆయన అన్నారు. జియోగ్రాఫికల్ ఇండికేషన్ పొందిన చేర్యాల పెయింటింగ్ వంటి ఉత్పత్తులకు ప్రచారం వలన కళాకారులకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. శనివారం రాకేష్ వినయ్ లు రూపొందించిన టీ షర్టులను తెలంగాణ భవన్ లో కేటీఆర్ ఆవిష్కరించారు.

## ప్రజా ప్రయోజనాలకోసం పోరాడుతాం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ ఎప్పుడూ పోరాడుతూనే ఉంటుందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఏర్పడిందే నీళ్ల కోసమని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో తామెప్పుడూ రాజీ పడలేదని తెలిపారు. నీళ్ల విషయంలో తెలంగాణకు శాశ్వత ప్రయోజనాలు కలగాలని వెల్లడించారు. తెలంగాణ భవన్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, పార్టీ నాయకుడు గెల్లు శ్రీనివాస్తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కృష్ణా జలాల కోసం కేసీఆర్ ఎప్పుడూ పోరాడలేదనేది అవాస్తవమన్నారు. కేంద్ర షరతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఒప్పుకున్నదని ప్రశ్నించారు. కేఆర్ఎంబీ పరిధిలోకి వచ్చేందుకు తెలుగు రాష్ట్రాలు ఒప్పుకున్నాయని కేంద్రం చెబుతున్నదని తెలిపారు. ఉమ్మడి ప్రాజెక్టులను కేఆర్ఎంబీ నిర్వహిస్తే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ తెచ్చుకున్న లక్ష్యాలు నెరవేరకపోగా నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. కేఆర్ఎంబీ పరిధిలోకి శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులను తీసుకెళ్లడం సరికాదని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## ప్రాధాన్యత ప్రాతిపదికన

# ఉపాధికి ఊతం

## ఏటా రెండు లక్షల ఉద్యోగాలు

- 9 జిల్లా కేంద్రాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- రాష్ట్ర సచివాలయంలో యాదాద్రి మల్టీపర్పస్ స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణంపై సమీక్ష



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్రంలో యువత భవితకు బంగారు బాట వేస్తామని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. యేడాదిలో రెండు లక్షల ఉద్యోగ నియమాకాలు చేపడతామని, ఉమ్మడి తొమ్మిది జిల్లా కేంద్రాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ను ఏర్పాటు చేసి యువతను ఎంటర్ ప్రెన్యూర్స్ గా తీర్చిదిద్దుతామని అని ఆయన తెలిపారు. యువత మానసిక శారీరక దారుఢ్యం కోసం స్పోర్ట్స్ స్టేడియాలు, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని,అందులో భాగంగానే రెవెన్యూ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఒప్పించి,యాదాద్రి జిల్లాలోని రాయగిరి వద్ద నిర్మిస్తున్న మల్టీపర్పస్ స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణం కోసం 10 ఎకరాల భూకేటాయింపుపై తొలి సంతకం చేయించానని ఆయన గుర్తు చేశారు. శనివారం సచివాలయంలో క్రీడలశాఖ ముఖ్యకార్యదర్శి శైలజ రామయ్యర్, డైరెక్టర్ శ్రీలక్ష్మి ఇతర క్రీడాశాఖ అధికారులతో రాయగిరి మల్టీపర్పస్ స్పోర్ట్స్ స్టేడియం, కాంప్లెక్స్ నిర్మాణ పురోగతిపై తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. దీనికి సంబంధించిన డిజైన్లను పరిశీలించిన మంత్రి,అత్యాధునిక వసతులతో కూడిన సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, స్విమ్మింగ్ పూల్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం ఉండేలా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కేంద్రం నుంచి తగిన నిధుల సమీకరించేందుకు రెండు మూడు రోజుల్లో డీపిఆర్ ను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. తానే స్వయంగా కేంద్ర క్రీడల శాఖ మంత్రి అనురాగ్ ఠాగూర్ తో మాట్లాడి స్టేడియం నిర్మాణానికి ఖేలో ఇండియా పథకంలో భాగంగా నిధులు తీసుకొచ్చేలా ప్రయత్నం చేస్తానని మంత్రి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో క్రీడలశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, డైరెక్టర్ శ్రీలక్ష్మి తోపాటు ఆర్ అండ్ బీ ఈఈ శంకరయ్య, స్పోర్ట్స్ అథారిటీ డీఈ అశోక్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



# మాట తప్పం- మడమ తిప్పం

- తెలంగాణలో పథకాల ప్రభంజనమే
- గడీల పాలనకు చెల్లు చీటీ
- అప్పుల కుప్పగా మార్చిన ఒకే కుటుంబం
- పదేళ్లలో అభివృద్ధి అధోగతి
- లాల్ ఖిల్లాపై జెండా ఎగరేస్తాం
- రాష్ట్రం కోసం త్యాగాలకు సిద్ధం
- లండన్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తనకు అఖండ స్వాగతం పలికిన భారతీయులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. లండన్ పర్యంటనలో రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం లభించగా, అభినందనలతో ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలుగు మిత్రుడు వేణుగోపాల్ సుధాకర్, వారి మిత్ర బృందం అందరూ కలిసి ఇంత గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం ఆనందంగా ఉందని, మిమ్మల్నందరినీ విడిగా కలుసుకోవాలంటే అయిదు సంవత్సరాలు కూడా సరిపోదన్నారు. కానీ మిత్రులందరూ కష్టపడి గ్రేట్ బ్రిటన్ లో వున్న భారతీయలందరినీ ఒక వేదిక మీదికి ఒక కుటుంబ సభ్యుల్లాగా ఇక్కడికి తీసుకువచ్చి ఇంతమంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు అన్నారు. ప్రత్యేకించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కచ్చితంగా గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు . మాట తప్పే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. మిత్రులారా... మీకందరికీ తెలుసు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో తండాలలో, గూడాలలో మారుమూల పల్లెలు, పట్టణాల, నగరాల నుంచి ఇతర దేశాలలో ఉన్న అభిమానులు, మిత్రులు, కార్యకర్తలు, వాళ్ల బంధువులు, కుటుంబ సభ్యులు, సానుభూతి పరులందరినీ సమన్వయం చేశాం. తెలంగాణ రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న ఒక కుటుంబం చెరనుంచి తెలంగాణను విముక్తం చేశాము. తెలంగాణ తల్లికి విముక్తి కల్పించేందుకు మీరందరూ కృషి చేశారు.. అందుకే ఒక దశాబ్ద కాలం పీడ కలగా మారిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పాలనను బంగాళఖాతంలో విసిరేసిన మీ అందరీ స్ఫూర్తి, మన పోరాటం కళ్లముందు వున్నది. 20 సంవత్సరాలు ప్రతిపక్షంలో, ప్రజల్లో ప్రజల సమస్యలమీద పోరాటం చేస్తూ నిత్యం ప్రజల సమస్యలు పరిష్కారం కోసం మీ మధ్యలో వున్నాను కాబట్టే మీ గుండెల్లో పెట్టుకుని, మీ భుజాలమీద మోసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాకు అవకాశం ఇచ్చారు.గ్రేట్ బ్రిటన్ లో ఇంతగొప్ప స్వాగతం పలికారు. దీని వెనకాల మీ అందరీ కృషి.. మీ అందరీ కష్టం వున్నది అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మీ రక్తాన్ని చెమటగా మార్చి తెలంగాణ రాష్ట్ర విముక్తి పోరాటంలో ముందుకు నడవటంలో కాదు, పునర్నిర్మాణంలో మనందరి భాగస్వామ్యం తప్పనిసరి అని తెలిపారు. అదే ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే పరిపాలన మీద దృష్టి పెట్టానని,సముచితమైన నిర్ణయాలు తీసుకుంటూ తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులను తీసుకురావాలన్న లక్ష్యంతో అధికారుల బృందంతో దావోస్ కు వెళ్లాను అన్నారు. 48 గంటల్లో 40 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తెచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మీద అంతర్జాతీయ సంస్థలకు, పెట్టుబడిదారులకు ఒక నమ్మకం, విశ్వాసం కలిగించి తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు ఒక మంచి కేంద్రంగా నిలబెట్టినం. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించడానికి ప్రయత్నం చేస్తున్నం. రాష్ట్రం యొక్క అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని నేను బయలుదేరిన. ఈ నాలుగు రోజుల్లో రాష్ట్రంలో జరుగుతున్న చర్చలు తండ్రీ, కొడుకు, అల్లుడు కలిసి ప్రజలెన్నుకున్న ప్రజా ప్రభుత్వం మీద చేస్తున్న దాడులను చూసిన తరువాత మీ ద్వారా ఈ లండన్ గడ్డ మీద రాజకీయ అంశాలు పరిపాలనాపరమైన విధానాలను ఇక్కడినుంచి మాట్లాడదలుచుకున్నఅని రేవంత్ రెడ్డి ఉద్వేగానికి లోనయ్యారు. మిత్రులారా.. మన అనుబంధం రాజకీయ అనుబంధం కాదు.. ఇది ఒక కుటుంబ సంబంధం లాంటిది. మీరందరు మా కుటుంబం లో చేరండి.. నేను మన తెలంగాణ ప్రభుత్వం తరఫున మిమ్మల్ని ఆహ్వానిస్తున్న. మీకు ఎప్పుడు వీలు అయినా హైదరాబాద్ నగరాన్ని సందర్శించండి...అని ఈ సందర్భంగా మిమ్మల్ని కోరుతున్న. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ నేతృత్వంలో, మీ అందరి సహకారంతో లాల్ ఖిలా పై కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నాంఅని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## తెలంగాణలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు బిజెపి గెలుపు ఖాయం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కృష్ణా నీటిలో 299 టీఎంసీలకు ఒప్పందం చేసుకుంది కేసీఆరేనని, ఒకవేళ కృష్ణాజలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగితే అఖిలపక్షాన్ని ఢిల్లీకి ఎందుకు తీసుకుపోలేదని బీజేపీ మాజీ శాసనసభ్యులు రఘునందన్ రావు బీఆర్ఎస్ ను ప్రశ్నించారు. తెలంగాణలో రానున్న ఎన్నికల్లో 17 పార్లమెంట్ స్థానాల్లో అందరికంటే ఎక్కువ స్థానాలు బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గుర్తింపు కోల్పోడం ఖాయమన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఉద్యమ కారులను, కార్యకర్తలను ఏనాడైనా గౌరవిస్తే ఇవాళ ఈ పరిస్థితి ఉండేది కాదు కదా అంటూ హితవు పలికారు.



# మల్లన్న భక్తులకు మోదీ ప్రభుత్వ కానుక

- కొమురవెల్లిలో కొత్త రైల్వే హాల్ట్ స్టేషన్ ఆదేశాలు జారీచేసిన రైల్వే శాఖ
- మల్లన్న భక్తులకు సౌకర్యం.. ఇది మోదీ సర్కారు కానుక కేంద్రమంత్రి, జి.కిషన్ రెడ్డి
- ప్రధాని మోదీ, రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్కు ధన్యవాదాలు
- కొమురవెల్లి రైల్వే హాల్ట్ స్టేషన్ కోసం లేఖ పలుమార్లు రైల్వే మంత్రికి నివేదించిన కిషన్ రెడ్డి
- మనోహరాబాద్ - కొత్తపల్లి మధ్యన నిర్మిస్తున్న కొత్త రైల్వే లైన్లో కొమురవెల్లి స్టేషన్
- త్వరలోనే శంకుస్థాపన

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కొమురవెల్లి మల్లన్న భక్తుల సుదీర్ఘ కోరిక త్వరలోనే నెరవేరబోతోంది. మనోహరాబాద్–కొత్తపల్లి మధ్యలో కేంద్రప్రభుత్వం కొత్తగా నిర్మిస్తున్న రైల్వే మార్గంలో.. ఉన్న కొమురవెల్లిలో రైల్వే స్టేషన్ నిర్మించి.. భక్తులకోసం రైలు ఆగేందుకు మార్గం సుగమమైంది. కొమురవెల్లిలో రైల్వేస్టేషన్ అవసరం, భక్తుల సౌకర్యాన్ని వివరిస్తూ కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి పలుమార్లు.. రైల్వేశాఖ మంత్రికి లేఖలు రాయడంతోపాటుగా.. ప్రత్యేకంగా కలిసి ఈ విషయంలో చొరవతీసుకోవాలని కోరారు. దీని సాధ్యాసాధ్యాలపై చర్చించిన రైల్వేశాఖ.. కొమురవెల్లి మల్లన్న జాతర సందర్భంగా.. రైల్వే హాల్ట్ స్టేషన్ నిర్మాణానికి అంగీకారం తెలిపింది. లక్డారం – దుద్దెడ స్టేషన్ల మధ్యన కొమురవెల్లిలో కొత్త హాల్ట్ స్టేషన్ నిర్మాణానికి పచ్చ జెండా ఊపుతూ రైల్వేశాఖ ఆదేశాలు జారీ చేసింది. రైల్వే అధికారుల నిర్ణయం పట్ల కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జాతర ప్రారంభానికి ముందుగా కొమురవెల్లి మల్లన్న భక్తులకు మోదీ ప్రభుత్వం అందించిన కానుక, ఈ రైల్వేస్టేషన్ అన్నారు. మల్లన్న భక్తులకు రైల్వేమార్గం త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తున్నామని రైల్వేస్టేషన్ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని ఈ సందర్భంగా కేంద్రమంత్రి తెలియజేశారు. మల్లన భక్తుల తరవున ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ, రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలో ప్రతి ఏటా. సంక్రాంతి సమయంలో ప్రారంభమై, ఉగాది వరకూ జరిగే మల్లన్న జాతర చాలా వైభవంగా జరుగుతుంది. ఈ జాతరకు లక్షలాదిమంది భక్తులు తరలివస్తారు. సుదూరప్రాంతాల నుంచి ఇక్కడికొచ్చే భక్తుల సౌకర్యార్థం రైల్వే స్టేషన్ ఉంటే బాగుంటుందనేది దీర్ఘకాలంగా చర్చ జరుగుతోంది. దీంతో భక్తుల సౌకర్యార్థం రైల్వేలైను ఏర్పాటు, రైల్వేస్టేషన్ నిర్మాణంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతీసుకోవడంతో ఈ ప్రాజెక్టు సాధ్యమైంది.

తెలంగాణ ప్రభుత్వం
నిజమ్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్
టెండరు ప్రకటన
RC నెం. 14/EE/31/2023-24, తేదీ: 20-01-2024
అన్ని సహాయక పనులతో స్పెషాలిటీ బ్లాక్లో తప్పు కెమెరాలను మార్చడం మరియు పార్కింగ్ ప్రాంతాల్లో కొత్త IP కెమెరాల సంస్థాపన, కెమెరాల ఏకీకరణ కోసం ఇంటర్నెట్ బ్యాండ్విడ్త్ వేగాన్ని అప్గ్రేడ్ చేయడం స్ప్లిట్ ఎసి మరియు వాటర్ హీటర్లు ANPR కెమెరాల యొక్క "SITC" కోసం రిజిస్టర్డ్ సంస్థలు/కాంట్రాక్టర్లు/తయారీదారుల నుండి టెండర్లు ఆహ్వానించబడతాయి, తదుపరి వివరములకు https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును
సం/- మెడికల్ సూపరింటెండెంట్, నిమ్స్
DIPR.RO.No.9612-DP/CL/Advt/1/2023-24, Dt : 20-01-2024

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
చీఫ్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్, LB నగర్ జోన్ - టెండర్ ప్రకటన
నిట్ నెం.05/CTO/LBNZ/GHMC/2023-24, తేదీ: 20-01-2024
పని పేరు: LB నగర్ జోన్, GHMCలోని అన్ని కమర్షియల్ స్ట్రెచ్ల కోసం PVC స్టిక్కర్ వాటర్ ప్రూఫ్తో కూడిన A5 సైజ్ ఫోమ్ బోర్డులు మరియు A4 సైజు ఫోమ్ బోర్డ్ను అందించడం.. **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 6.45 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్లోడ్ ప్రారంభ తేది మరియు సమయం :** 22-01-2024 మ॥ 3.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం:** 23-01-2024 మ॥ 3.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** CTO, LBNZ, GHMC జోనల్ ఆఫీసర్, గడ్డిఅన్నారం, హైదరాబాద్, dctolbnz@ghmc.com, సెల్: 9701365515. తదుపరి వివరములను https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును
సం/- చీఫ్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్, ఎల్బి నగర్ జోన్, GHMC
DIPR.RO.No.9627-PP/CL/Advt/1/2023-24 , Dt : 20-01-2024

## అదమరిచిన అంతే సంగతులు!

ఈ మధ్య కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా దొంగలు వరుస దొంగతనాలకు పాల్పడుతూ, చేతి వాటం ప్రదర్శిస్తూ హల్ చల్ చేస్తుండటం,భయభ్రాంతులకు గురి చేస్తుండటం అత్యంత ఆందోళనకరమైన విషయం. ఇలా నిత్యం ఎదో ప్రాంతంలో జరిగే దొంగతనాలకు కొద్దో గొప్పో అడ్డుకట్ట వేయడానికి సి.సి కెమెరాలు వంటి టెక్నాలజీ మెండుగా గల ఆదునాతన సౌకర్యాలు అందుబాటు లోకి వచ్చిన, పోలీసు వారు దొంగతనాలకు ఆస్కారం వున్న ప్రాంతాల్లో రాత్ర వేళల్లో గస్తీ లు మమ్మరం చేసి,నిత్యం పికెటింగ్ నిర్వహిస్తున్నప్పటికీ ముఖ్యంగా నగరాలలో రోజు రోజుకు దొంగతనాలు శృతిమించిపోతున్నాయి. అదేవిధంగా ప్రజలు ఎవరైనా ఇంటికి తాళం వేసి ఏదైనా పని మీద పక్క ఊర్లకో, వేరే ప్రాంతాలకు వెళ్ళినప్పుడు తమకు చెబితే ఆ ఇళ్ల పై నిఘా పెడతామని పోలీస్ డిపార్ట్మెంట్ వారు ఒక వైపు హెచ్చరిస్తున్నప్పటికి వారి మాటలు పెడచెవిన పెట్టడం, బుట్ట దాఖలు చేయడం మూలాన ప్రజలు అందుకు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తున్నది. అలాగే నిత్యం న్యూస్ పేపర్ లలో ఏదో ప్రాంతంలో దొంగతనాలు జరిగాయి అనే వార్తలు ప్రజలు చదువుతున్నప్పటికి వారు ఎంత మాత్రం అప్రమత్తం కాకపోవడం, తమ ఇళ్లకు తాళాలు వేసే పరిస్థితిని కల్పించకుండా తమకు తెలిసిన వ్యక్తిని ఎవరో ఒకరిని ఇంటి దగ్గర పెట్టి పోకుండా తీవ్ర అశ్రద్ధగా వ్యవహరించడం మూలాన దొంగలు తమ ప్రతాపాన్ని తీవ్ర స్థాయిలో చూపుతూ విచ్చలవిడిగా పెట్రేగిపోతున్నారు. అంటే ఆనాయసంగా అరటి పండు ఒలిచి నోట్లో పెట్టినట్లుగా డైరెక్ట్ గా దొంగల చేతికే తాళం చెవి ఇచ్చినట్లుగా ప్రజలు అత్యంత అవివేకంగా వ్యవహారిస్తుండటంతో మొదటికే మోసం వస్తున్నది అనే మాట సత్య దూరం కాదు. మరికొన్ని ప్రాంతాలలో అయితే పట్టపగలే ఇంటికి తాళం వేసిన ఇళ్లను దొంగలు టార్గెట్ చేసుకొని మరీ పెద్ద ఎత్తున నగలు, డబ్బును దోచుకుంటున్నారు అంటే పరిస్థితి ఎంతటి అధ్వాన స్థితికి నెట్టివేయబడిందో మనం ఇట్టే ఊహించవచ్చు. ఇంకా చెప్పుకుంటూ పోతే దొంగల ఆట కట్టించడానికి, వారి విచ్చలవిడి తనానికి బ్రేక్ వేసేందుకు మన పోలీస్ డిపార్ట్మెంట్ వారు ఎన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నప్పటికి ప్రజలు అప్రమత్తంగా లేకుండా అజాగ్రతగా ఉండటం మూలాన ఇళ్లలో ఉంచిన వేలాది, లక్షలాది రూపాయలను, ఎంతో విలువైన బంగారు నగలను వున్న ఫలంగా దొంగల చేతి వాటానికి అనవసరంగా బలై బాధితులు లబోదిబోమంటున్నారు. ఒక వేళ వారి అదృష్టం బాగుంటే పోలీస్ డిపార్ట్మెంట్ దర్యాప్తు మూలంగా సకాలంలో దొంగలు పట్టుబడితే దొంగతనం అయిన సొమ్మును రికవరీ పేరిట సొమ్మును కోల్పోయిన యజమానులకు దక్కుతుంది. లేదంటే వారి దురదృష్టం మూలాన ఎంతో అమూల్యమైన బంగారును, డబ్బును కోల్పోయి వాటిని తిరిగి పొందే దారి లేక ఎంతో మానసిక వేదనకు, ఘర్షణ లకు గురికావల్సిన దయనీయ పరిస్థితి వారికి సంప్రాప్తిస్తుంది.

ఏదిఏమైన ప్రజలు ఇప్పటికయినా కళ్ళు తెరచి అంతో ఇంతో ఆర్థిక స్తోమత వున్న వారు తమ తమ ఇళ్లకు సిసి కెమెరా లను ఏర్పాటు చేసుకోవడమో లేక తాము ఏదైనా పని మీద వేరే ఊర్లకు వెళ్ళినప్పుడు మాత్రం తమకు బాగా తెలిసిన వ్యక్తిని ఎవరో ఒకరిని ఇంటి పట్టున ఉంచి వెళ్లడమో లేదా పోలీస్ డిపార్ట్మెంట్ వారికి సమాచారం తెలియజేయడమో వంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం సర్వదా శ్రేయస్కారం. అలా చేయకుండా కళ్ళు వున్న కబోదిలా, మన ఇంట్లో ఏమి దొంగతనం జరుగుతుందిలే అనే అలసత్వంతో ఇంటికి తాళం వేస్తే మాత్రం అంతే సంగతులు. ఇక దొంగల చేతికి తాళం చెయ్యి ఇచ్చి మరీ వారికి దొంగతనానికి రాచబాట పరిచినట్లే, వారి రాకకు ఎర్ర తివాచి పరచి మరీ ఆహ్వానించినట్లే, సుస్వాగతం చెప్పినట్లే. ఒక విధంగా నీవంతకు నీవు అందినకాడికి దోచుకో అని వారికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లే. ఏమైనా దొంగతనాలకు అరికట్టే బాధ్యత ఒక్క పోలీస్ డిపార్ట్మెంట్ వారికే కాదు,ఈ సమాజంలో బాధ్యతాయుతమైన వ్యక్తులుగా మసలుకోవాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్క ప్రజానీకంపై కూడా ఎంతో వుంది. ఎందుకంటే చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకునే కన్నా ముందే ప్రజలంతా అప్రమత్తమై తమ జాగ్రత్త లో తాము వుంటే దొంగల ఆటలు సాగవు గాక సాగవు. దొంగల విషయంలో తస్మాత్ జాగ్రత్త!

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# షర్మిల కాంగ్రెస్‌లో చేరిక ఎవరికీ లాభం ?

● వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయ పార్టీ స్థాపన,విలీనం ● అమరుల సాధించిన తెలంగాణలో చెల్లని షర్మిల
● కేసీఆర్ పై చేసిన పోరాటం వ్యవహారశైలి మనుగడ లేకుండా పోయాయి
● కుటుంబాల మధ్య రాజకీయ అగాధం ఇప్పుడు జనం మధ్య పెంచే వ్యూహం
షర్మిల కాంగ్రెస్‌లో చేరికపై ఎన్నో అనుమానాలు



డాక్టర్ సంగని మల్లేశ్వర్,
9866255355

ప్రజాస్వామ్య దేశంలో పార్టీలు పెట్టడానికి, ఫిరాయించడానికి ఎలాంటి కొలమానాలు లేవు.ఎవరైనా రాజకీయ పార్టీ పెట్టుకోవచ్చు,విలీనం చేయొచ్చ రత్రి ,రాత్రి మూసివేయవచ్చు.అందులో భాగంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయ పార్టీ స్థాపించడం,విలీనం రెండు చేసింది. తెలంగాణలో పార్టీ పెట్టినప్పుడు ఈ గడ్డ ప్రజల మేలు కోసం పోరాడుతా ,రాజన్న బిడ్డగా జెండా ఎగర వేస్తా, కదం తొక్కుతా , కర్ర సాము చేస్తా, రైతులు, విద్యార్థులు, సంతోష ఎడేలా పోరాడుతా అంటే అధికారం లేదుకదా అని, రెండు ఏండ్ల పాటు ఆదరించారు. దానికి కారణం లేకపోలేదు.పార్టీ పెట్టిన మొదట్లో జగనన్న విడిచినా, కమలం వదిలిన బాణం షర్మిల,కేసీఆర్ కు మేలు చేసేందుకు కాంగ్రెస్ ను ఖతం చేసేందుకు వచ్చిందనే ప్రచారం జరిగింది. షర్మిల కేసీఆర్ పై చేసిన పోరాటం వ్యవహార్శైలి రోజు, రోజుకు బిన్నంగా కన్పించే సరికి, అందుకే ఆంధ్రబిడ్డ పెట్టిన పార్టీగా నిలదొక్కుకోలేదు. వైఎస్సార్ కాలంలో ఏది చెప్పితే అదివిని,అడమన్న ఆటలు ఆడే నాటి అమాయక తెలంగాణ ప్రజలు ఇప్పుడు లేరు, ఆటుపోట్లు, ఆత్మ బలిదానాలతో అమరులు ఆశించిన రాష్ట్రాన్ని సాధించు కున్న అరవీర భయంకర వీరులు ఉన్న తెలంగాణ ఇది.కొంత ఆలస్యం అవుతుందేమో కానీ, తిరుగుబాటు చేయడంలో ఇక్కడి ప్రజలు చైతన్యం ఎక్కువే.చీలిపోయిన రాష్ట్రంలో వైఎస్సార్ మార్క్ తో రాజన్న బిడ్డలు రాజ్యం ఏలాలని వుట్టినిల్లు, మెట్టినిల్లు పేరుతో ఇద్దరు కల్సి నాటకం ఆడినారనే ప్రచారం ఉంది.

నాడు అవినీతి,అక్రమాల కేసులో జగన్ జైలు జీవితం గడిపినప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో షర్మిల చేసిన ఓదార్పు యాత్ర, ఎన్నికల ప్రచారం అందరిని కదిలించింది. తనకు తానుగా నేను జగనన్న వదిలిన బాణం అని ప్రాధేయపడ్డది.ఆంధ్ర ప్రదేశ్ లో ఆనాడు షర్మిల తల్లితో కల్సి పాదయాత్ర చేయకపోతే జగన్ పార్టీ బతికిబట్టకట్టేదికాదనేది జగమెరిగిన సత్యం.సీఎం గా జగన్ ప్రమాణస్వీకారం చేసాక కాస్తంత గడ్డు పరిస్థితులను చవిచూసిందనే చెప్పాలి.బాబాయి వివేకానంద హత్య తర్వాత కొంత కాలంగా అన్నతో విభేదించి బతికుంటే బలుసాకుకూర తినిబతుకొచ్చు ఆంధ్రప్రదేశ్ లో రాజకీయాలు అంత మంచివి కావు ఫ్యాక్షన్ నమ్ముకొని రాజకీయాలు చేసే అన్న చేతిలో ఆగం కావొద్దని, మెట్టినిల్లు పేరుతొ 2021 ఫిబ్రవరిలో షర్మిల తెలంగాణలో వైయస్సార్టీపీ పార్టీ పెట్టినప్పుడు ఆమెను,బీజేపీ, టిఆర్ఎస్, వైయస్ జగన్మోహన్ రెడ్డి వదలిన బాణమంటూ రాజకీయ పార్టీలు పరస్పర ఆరోపణలు చేసుకున్న విషయం విధితమే.బీజేపీకి మేలు చేసేందుకే నాడు తెలంగాణలో పార్టీ పెట్టిందని, ఆమెకు తెలంగాణలో ఏమి పని అంటూ తెలంగాణ అంతటా సర్వత్రా చర్చ జరిగింది. ఇన్నాళ్లు గొడవలేదని మీదికి చెప్పినప్పటికీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత వైఎస్ తనయుడు జగన్,తనయ షర్మిల కుటుంబాల మధ్య రాజకీయ అగాదం పెరిగింది.ప్రజలంతా నా కుటుంబం అనే చెప్పుకునే ఏపి,జగన్ సొంత చెల్లెలు షర్మిలకు అన్యాయం చేయడం వల్లనే మెట్టినిల్లు పేరుతో తెలంగాణలో రాజకీయాలకు తెరలేపిందనే విమర్శ లేకపోలేదు.

రాజన్న బిడ్డగా రెండు సంవత్సరాల పాటు ఆమె పడ్డ ప్రయాసం, తెలంగాణ గడ్డ మీద చెల్లలేదు.పైగా జాయినింగ్స్ లేవు.వచ్చినోళ్ళు, వచ్చినట్టే పోతున్నారు. పార్టీ నడపడం అంత సులువైన పనికాదని గ్రహించి కాంగ్రెస్ పంచన చేరి,విలీనం చేయకుండా పొత్తులో భాగంగా సోనియమ్మ ఆశీస్సులతో తెలంగాణ గడ్డమీద నుండే పోటీ చేస్తుందని అందరు భావించారు.పాలేరు నుంచి పోటీ చేస్తున్న పొంగులేటి శ్రీనన్న కోసం ఆయనపై పోటీ చేయనని ఖరాఖండిగా చెప్పారు.ఇంకేముంది రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. తెలంగాణలో రేవంత్ రెడ్డి ఉన్నంతకాలం షర్మిల రాజకీయ భవితవ్యం ప్రశ్నర్థకమేనని భావించి,తమ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయక తప్పలేదు.కాంగ్రెస్ షరతులకు ఒప్పుకోక తప్పలేదు. మెల్లగా స్వరం,వ్యూహం మార్చింది.వైఎస్సార్ ఆస్తుల విషయంలో అన్నా,చెల్లెల వివాదం ముదిరి తెలంగాణలో రాజకీయాలు చేస్తే ప్రజలు నమ్మలేదు.నేను బతికున్నంత కాలం సమస్యకు పరిష్కారం దొరకదని,అన్నకు అండదండగా బీజేపీ నిలబడిందని బావించి, నాయన వుట్టి పెరిగిన కాంగ్రెస్ పార్టీ అండదండలతో అన్నను గెలవాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యింది. వేతకపోయే తీగ కాలుకి తాకినట్టు దశాబ్దంగా చతికలపడ్డ కాంగ్రెస్ కు జవసత్వాలు నింపడానికి వైఎస్సార్ తనయ అక్కున చేరి షర్మిల ఉపిరిపోసింది.శత్రువు,శత్రువు మిత్రుడన్న నానుడి ఉన్నట్లే జగన్ వ్యతిరేక మీడియా పతాక శీర్షికలో షర్మిలకు ప్రయార్టీ ఇవ్వడం మొదలు పెట్టాయనే అభిప్రాయం ఉంది.

షర్మిల కాంగ్రెస్ తీర్థం వుచ్చుకోవడంతో కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది ఎవరికీ? చంద్రబాబుకా? జగనన్నాకా? అంటే ఇద్దరికీ అనిపిస్తుంది. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా పని చేసిన కాలంలో ఆయన పరిపాలనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆసరా పెన్షన్, ఆరోగ్యశ్రీ పథకం, ఫీజు రియంబర్స్మెంట్, రేషన్ కార్డుల జారీ, 108 అంబులెన్స్ సేవలు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, జలయజ్ఞం, ప్రభుత్వ పథకాలతో ఇది పేదల సంక్షేమ ప్రభుత్వంగా, రైతు సంక్షేమ ప్రభుత్వం గా ప్రజల మన్ననలు పొంది.పేద ప్రజలకు, విద్య, వైద్యం అందించిన వైఎస్సార్ ను ఉమ్మడి రాష్ట్ర ప్రజలు ఇప్పటికి గుండెల్లో పెట్టుకొని అభిమానించే వారు ఉన్నారు, ఎపి,పిసిసి అధ్యక్షులుగా నియామకం అయినా షర్మిలను అక్కున చెర్చుకుంటారా? ఇదేమైనా రాజకీయ వునరావాస కేంద్రమా? అంటూ చీదరించుకుంటారా? వేచిచూడాలి. ఆంధ్రప్రదేశ్ సీఎం,సోదరి షర్మిల ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తుందా? ప్రజల కోసం పనిచేస్తాను అంటే నమ్ముతారా? అన్నను ఎదిరించి రాజన్న రాజ్యం తెస్తాను అంటే షర్మిలకు సవ్వా లక్ష ప్రశ్నలు ఉత్పన్న మవుతున్నాయి.ఎలాగైనా సరే రాజన్న బిడ్డను అడ్డం పెట్టుకొని ఎన్నాళ్లు అరాచకాలు చేసిన జగన్ పై కక్ష సాధించాలని తపన పడుతున్నారు.నోట్లో చక్కెర పోసి కడుపులో కత్తులు గుచ్చినట్టు బీజేపీ ఇన్నాళ్లు ఒకే పడవలో అన్నకు ,చెల్లెకు మద్దతు దొంగ చాటుగా వ్యవహరించినందుకే గమనించి,ప్రతీకారంగా రాజన్న బిడ్డ వైఎస్ షర్మిల కాంగ్రెస్ తీర్థం వుచ్చుకుందనే ప్రచారం ఉంది.

తెలుగు రాష్ట్రాలలో కాలం చెల్లిన కాంగ్రెస్ జెండా రెపరెపలాడించిన ట్రిబుల్ షూటర్ రేవంత్ రెడ్డి మాదిరిగా అధికారంలోకి తెస్తుందా ? జగనన్నను 'ఢీ' కొట్టి సత్తా చాటుతుందా? లేదా తెరచాటుగా అన్నకు పట్టం కట్టేవిధంగా చంద్రబాబుకు గండికొడుతుందా? అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వెంటిలేటర్ పై ఉన్న కాంగ్రెస్ కు షర్మిల ఆక్సిజన్ లాంటిది.కాంగ్రెస్ అందలం ఎక్కిస్తుందా? అంటే నిజమనే అనిపిస్తుంది.ఇప్పటికే చంద్రబాబు, జగన్ పై సన్నగిల్లిన రాజకీయ నాయకులు ఆత్మగౌరవం కోసం తిరిగి కాంగ్రెస్ వైపు చూస్తున్నారనే ప్రచారం జరుగుతుంది.కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాల్లో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ ఎందరో ఉద్దండులున్న ఎపి కాంగ్రెస్ కు పిసిసి అధ్యక్షులుగా షర్మిలను నియమించడం వెనుక చాల తతంగం జరిగిందని,కాంగ్రెస్ నమ్మినందుకు ఎస్సి, ఎస్టీ, మైనార్టీలను ఏకం చేసి రాజన్న మార్క్ చూపెడుతుందా? జగన్ ఉచ్చులో పడి రాజకీయ సన్యాసం తీసుకుంటుందా? అనేది భవిష్యత్ ఫలితాలే సమాధానం. మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఉన్న చర్మిష్మా, ఆయన కూతురుగా వైఎస్ షర్మిలకు ఎంతమేరకు కల్సి వస్తుందోకానీ,వైఎస్ షర్మిల చేరికతో పాత కావులు, వైరుధ్యం ఉన్న కుటుంబాలు దగ్గరవుతున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలడం వల్ల జగన్ కే లాభం జరుగుతుందనే అభిప్రాయం విశ్లేషకులు చెప్పుతున్నారు.

# చట్టసభల్లో అవకాశం రాని బి.సి కులాలకు నామినేటెడ్ పదవులు

● ఏళ్లు గడుస్తున్నా అనేక కులాలకు చట్టసభల్లో పోటీ కి నోచాన్స్ ● అవకాశాలు కల్పిస్తామని ఇస్తున్న హామీలతో ఉబ్బి తబ్బిబ్బవుతున్న జనం ● ఎన్నికల గొడవల్లో అనేక కులాల యువకులపై పోలీసు కేసులు
● ఇప్పటికే ఆగిన బి.సి కులాలకు ఉచిత వృత్తి సామాగ్రి పంపిణీ
● కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం దక్కని వైనం



డాక్టర్. ఎస్. విజయ భాస్కర్.,
9290826988

తెలంగాణ రాష్ట్రంలోని వెనుక బడిన తరగతుల్లో (బి.సి ల్లో) అనేక కులాలు చట్టసభల గడప తొక్కలేవు.మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 76 సంవత్సరాలు పూర్తి చేసుకొని 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రంలోని ఇంతవరకు పరిపాలించిన అధికార పార్టీలు గానీ ప్రతిపక్ష పార్టీలు గానీ వెనుక బడిన తరగతుల్లో ( బి.సి ల్లో) అనేక కులాలకు చట్టసభల్లో పోటీ చేయడానికి అవకాశం కల్పించలేదు.ప్రతి ఎన్నికల్లో వెనుక బడిన తరగతుల్లో ( బి.సి ల్లో) ఉన్న అనేక కులాలకు చెందిన రాజకీయ నాయకులను, ప్రజలను ఓట్లు వేసే వ్యక్తులుగా పరిగణిస్తున్నారు.ప్రతి ఎన్నికల్లో సర్పంచ్ నుండి పార్లమెంటు ఎన్నికల్లో వెనుక బడిన తరగతుల్లో ( బి.సి ల్లో ) కులాలను జెండాలను కట్టడానికి, కరపత్రాలు పెంచడానికి, ర్యాలీలు నిర్వహించడానికి, బహిరంగ సభలలో జనాలను పోగు చేయడానికి, ప్రచారం నిర్వహించడానికి, ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అడగడానికి ఉపయోగించుకుంటున్నారు. వెనుకబడిన తరగతుల్లో ( బి.సి ల్లో ) రాజకీయ నాయకుల భుజాలపై చేతులు వేయడం, కుటుంబ సభ్యుల క్షేమ సమాచారం తెలుసుకోవడం, కుల వృత్తుల గురించి తెలుసుకొని మీకు భవిష్యత్తులో మంచి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇవ్వడంతో ఉబ్బి తబ్బిబ్బవుతు రేయింబవళ్ళు కడువుకు తిండి లేకున్నా, కంటికి నిద్ర లేకున్నా తాము పనిచేస్తున్న పార్టీల కోసం కృషి చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఏమైనా గొడవలు జరిగితే వెనుక బడిన తరగతుల్లో ( బి.సి.ల్లో ) అనేక కులాల యువకులను ఇరికించి పోలీసులు రికార్డులలో నమోదు చేస్తున్నారు.

వెనుక బడిన తరగతుల్లో ( బి.సి ల్లో) అనేక కులాలు ముఖ్యంగా ఆరె కటిక, నాయి బ్రాహ్మణ, సగర ( ఉప్పరి), జంగం,పాముల,బాలసంతు,బహురుపి, బుడబుక్కల,దొమ్మర, గంగిరెద్దుల వాళ్ళు,పంబల,మండేపట్ట,పటం వారు,బుడబుంజల,బొందిలి, కాచి,వరాల,లక్కం వారి కావు మొదలైన అనేక కులాల వారికి ఇప్పటి వరకు చట్టసభల్లో గాని నామినేటెడ్ పదవులలో గాని అవకాశం రాకపోవడంతో రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో వెనుక బడుతూనే ఉన్నారు.

మన దేశంలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారంగా తయారయ్యాయి.వెనుక బడిన తరగతుల్లో ( బి.సి.ల్లో ) పేద, మధ్యతరగతి ప్రజలే ఎక్కువగా ఉండడం వలన లక్షలకు లక్షలు,కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఎన్నికల్లో పోటీ చేయడానికి భయపడుతున్నారు.వెనుకబడిన తరగతుల్లో ( బి.సి.ల్లో ) కొన్ని కులాలకు వేళ్ళమీద లెక్క బెట్టినన్ని కులాలకే రాజకీయాల్లో పోటీ చేసే అవకాశం వచ్చింది.వెనుక బడిన తరగతుల్లో (బి.సి.ల్లో ) అవకాశం వచ్చిన కొన్ని కులాల వారు పోటీ చేస్తున్న స్థానాల్లో అభ్యర్థులను ఓడించడానికి అగ్రవర్ణాల వారు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వెనుక బడిన తరగతుల్లో ( బి.సి లకు ) రాజకీయాలు ఎందుకు కుల వృత్తులను చేసుకోవాలని చులకన భావంతో మాట్లాడుతున్నారు. జనాభా లో ఎక్కువ శాతం ఉన్న వెనుక బడిన తరగతుల్లో ( బి.సి లు ) ఆర్థికంగా వెనుకబడి ఉండడం వల్ల ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయలేకపోతున్నారు.పోటీ చేసిన గెలవలేక పోతున్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కార్పోరేషన్ మిగతా వాటికి నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించడంతో వెనుకబడిన తరగతుల ( బి.సి ల) లో అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు.వెనుకబడిన తరగతుల్లో ( బి.సి ల్లో ) కొన్ని కులాల వారు బిక్షం ఎత్తుకొని జీవిస్తున్నారు.వెనుక బడిన తరగతుల్లో ( బి.సిల్లో ) అనేక కులాల వారు ప్రపంచీకరణ నేపథ్యంలో కుల వృత్తులు పోయి దారిద్ర్యం లో కొట్టుమిట్టాడుతున్నారు.

వెనుక బడిన తరగతుల్లో ( బి.సి ల్లో ) ఆరె కటికలు ' డి ' గ్రూప్ లో ఉన్నారు. ఉత్తరాధి రాష్ట్రాలలో ఎస్సీ జాబితాలో ఉన్నారు.పొరుగు రాష్ట్ర మైన కర్నాటక రాష్ట్రంలో బి.సి.' ఏ 'గ్రూవులో ఉన్నారు.ఒకే దేశం ఒకే కులం ఒకే రిజర్వేషన్ సౌకర్యం ఉండాలని గతంలో ఎంతో మంది ముఖ్యమంత్రులకు విజ్ఞాపన పత్రాలను సమర్పించిన ప్రయోజనం కలగడం లేదు.ఎన్నకల సమయంలో ఆరె కటికలను బి.సి.డి నుండి ఎస్సీ జాబితాలో చేర్చుతామని హామీ ఇస్తున్నారని ఎన్నికల తర్వాత ఆ విషయంను మర్చిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఆరె కటికలకు ప్రత్యేక హాస్టళ్లు ఉండేవి.ఆరె కటికల విద్యార్థులకు చదవడానికి అవకాశం ఉండేది.

ఆరె కటికల హాస్టళ్ళను మూసివేశారు.ఆరె కటికలు ఎక్కువగా నివసించే జియగూడ, బేగంబజార్, సికింద్రాబాద్,గౌలివురా, కరీంనగర్, సిద్దిపేట, గజ్వేల్,నిజామా బాద్, మెదక్, మహబూబ్ నగర్ తెలంగాణ రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఆరె కటికలు 12 నుండి 15 లక్షల వరకు ఉన్నారు.ఆరె కటికల ప్రధాన మైన వృత్తి మాంసం అమ్మడం, సారాయి విక్రయించడం

ఇప్పుడు ఈ రెండు వృత్తులు అనేక కులాల వారు హరిజన, గిరిజనులు కూడా చేస్తున్నారు.ఆరె కటికలను కటిక,ఆరెకటిక,ఆరె సూర్య వంశీ,సారొళ్ళు అని వేరే వేరే పేర్లతో పిలుస్తున్నారు.దీని వలన జనాభా లెక్కల ప్రకారం తక్కువ కన్పిస్తుంది.మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు తెలంగాణ రాష్ట్రంలోని ఆరె కటికలు 70 వేలమంది మాత్రమే అని మాట్లాడటం జరిగింది.జియగూడ, బేగంబజార్, నిజామాబాద్, కరీంనగర్ కసాబ్ గల్లీ,కటిక వాడ, మహబూబ్ నగర్ ఇలా ఒక్కో ప్రాంతంలో లక్ష జనాభా సులభంగా ఉంది.

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో గత ముఖ్యమంత్రులను ప్రతినిధి బృందం వెళ్లి కలిస్తే ఆరె కటికల వృత్తి ఏమిటని ప్రశ్నించడం జరిగింది.ఆరె కటికల వృత్తి మాంసం అమ్మడం అంటే మా దగ్గర సాహెబ్ లు చేస్తారని చెప్పారు.తెలంగాణ రాష్ట్రం లోనే ఎక్కువ మంది ఆరె కటికలు ఉన్నారు.తెలంగాణ అధికార, ప్రతిపక్ష,గత ముఖ్యమంత్రి,ఇతర మంత్రులకు,ప్రస్తుత ముఖ్యమంత్రి, ప్రస్తుత మంత్రులకు ఇతర రాజకీయ నాయకులకు ఆరె కటికల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉంది.గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో ఏ ఒక్క ఆరె కటికలకు చట్టసభల్లో పోటీ చేయడానికి అవకాశం ఇవ్వలేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో, పోరాటాలలో ఆరె కటికలు పాల్గొని ప్రాణాలను సైతం పోగొట్టుకున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో, పోరాటాలలో ఆరె కటికలు వృత్తులను పక్కన పెట్టి ప్రత్యేకంగా పాల్గొని లాఠీ దెబ్బలు తినడం, పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు కావడం, ప్రాణాలు కోల్పోవడం జరిగింది.ప్రత్యక రాష్ట్రం ఏర్పడగానే ఆరె కటికలు ఎంతో ఆశలు పెట్టుకున్నారు.ఆరె కటికలకు చట్టసభల్లో అవకాశం వస్తుందని, నామినేటెడ్ పదవులు దక్కుతాయనుకుంటే పది సంవత్సరాలలో ఏ ఒక్కరికీ అవకాశం రాలేదు.

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఆరె కటికలు ఎంతో కృషి చేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి,ఇతర మంత్రులు త్వరలో తెలంగాణ రాష్ట్రంలోని నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని చేవ్వుండడంతో ఈ సారి ఆరె కటికలకు నామినేటెడ్ పదవులలో అవకాశం వస్తుందని కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారు.

నాయి బ్రాహ్మణ ( మంగలి) వారికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు చట్టసభల్లో అవకాశం రాలేదు.మంగలి వృత్తే ప్రధానమైన వృత్తిగా గడిపారు.ఇప్పుడు వేరే వేరే ప్రాంతాలకు చెందిన వారు,వేరే వేరే రాష్ట్రాల వారు హెయిర్ కటింగ్ షాప్ లు, బ్యూటీ పార్లర్ లు పెట్టడం వలన గిరాకీ పూర్తిగా దెబ్బతిన్నది.తెలంగాణ రాష్ట్రం లోని నాయి బ్రాహ్మణ ( మంగలి ) వారికి నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలి.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కీ.శే.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చట్టసభల్లో అవకాశం రాని వెనుక బడిన వర్గాల్లో ( బి.సి.ల్లో ) కులాలకు నామినేటెడ్ పదవులను కేటాయించడానికి ప్రతిపాదనలు చేశారు.తర్వాత దానిని అమలు చేసే నాథుడు లేకుండా పోయారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల ( బి.సి ) కులాల వృత్తి సామాగ్రిని ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని చెప్పి కొంత మందికే ఇచ్చి చేతులు దులువుకుంటున్నారని ఎన్నిసార్లు కలెక్టర్ కార్యాలయం వద్దకు, తహశీల్దార్ కార్యాలయం వద్దకు, బ్యాంకు లో చుట్టూ తిరిగిన ప్రయోజనం లేకుండా పోతుందని అంటున్నారు.

కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి ప్రత్యేక్ష ఎన్నికల్లో పోటీ చేయలేని వెనుక బడిన తరగతుల ( బి.సి.) కులాలకు త్వరలో భర్తీ చేయనున్న నామినేటెడ్ పదవులను కేటాయించాలి.

## వీళ్ల ఐఏఎస్‌లు కాదు..అయ్యా ఎస్‌లు

చదువులో ఉన్నతమైన చదువు ఐఏఎస్ గా జనం భావిస్తారు.ఇదిచదివినవారు ఉన్నతమైన పదవులు అలంకరిస్తారు.ఉన్నతమైన విలువలూ , అందరికీ ఆదర్శంగా ఉండవలసిన ఈ ఐఏఎస్ లు ఈరొజు అయ్యా ఎస్ లాగాతయారయ్యారు.సిగ్గుపడాలి.ఈమద్య మనరాష్ట్రంలోని ఐఏఎస్ లను హైకోర్టు చీవాట్లు పెట్టింది . జరిమానావేసింది . గోడకుర్చీలు వేశారు. వీరిపరిస్థితి చూసి ఇం త ఉన్నతమైన చదువులు చదివినవారికి ఏగతి పట్టింది అని జనం అనుకుంటున్నారు . రేవు మనపిల్లలని ఐఏఎస్ చదివించినా ఇలాతయారౌతారా ....మాపిల్లలకు వద్దు ఈ ఐఏఎస్ లు అని భావించినవారుకూడా ఉన్నారు .

అంతేకాదు చట్టంప్రకారం నడుచుకోవాల్సిన ఈ ఐఏఎస్ రాజకీయనాయకుల వత్తిడికి , ప్రలోభాలకు లొంగి , దొంగఓట్లు తయారుచెయ్యటంలో ప్రముఖపాత్ర వహించిన కారణంగా అన్నమయ్య జిల్లా కలెక్టరు నిన్న సస్పెండ్ కావటం ఐఏఎస్ లు అందరికీ గుణపాఠం కావాలి.ఇప్పటికయినా రాష్ట్రంలో ఎన్ని దొంగ ఓట్లను సృష్టించారో విచారించి , వాటిని తొలగించి ఎన్నికలు నిభందనలప్రకారం సరిగ్గా జరిగే విధంగా ఎన్నికల సంఘం చర్యలను తీసుకొవాలి.

నార్నెవెంకటసుబ్బయ్య .
9290617819

## పవన్ ప్రచారానికి జనసేన సన్నాహాలు- కమిటీలు ఏర్పాట్లు!



ఆంధ్రప్రదేశ్‌లో జనసేన పార్టీ చీఫ్ పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారానికి రంగంలోకి దిగనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ పర్యటన ఏర్పాట్ల కోసం ప్రాంతాల వారీగా కమిటీని నియమించారు. ఉత్తరాంధ్ర, గోదావరి, సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ 1, రాయలసీమ 2 జోన్లుగా విభజించి కమిటీలు ఏర్పాటు చేశారు . ప్రతీ జోన్ లోనూ కన్వీనర్లు, కో కన్వీనర్లు, కమిటీ సభ్యులు, లీగల్ టీం, డాక్టర్స్ టీం ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల ప్రచారాన్ని పూర్తి సమన్వయంతో నిర్వహించేలా పక్కా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.

పవన్ కల్యాణ్ ప్రచారానికి ప్రభుత్వం ఆటంకాలు కల్పించే అవకాశం ఉంది. అందుకే ప్రతీ ఏరియాకు ముందస్తుగానే అనుమతులు ఇతర న్యాయపరమైన ప్రక్రియ కోసం ప్రత్యేకంగా లాయర్ల టీంను కూడా ఏర్పాటు చేసుకుంటున్నారు. అలాగే ఎలాంటి ప్రమాదాలు జరిగినా తక్షణ వైద్య సాయం కోసం వైద్య బృందాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. పవన్ కల్యాణ్ ఇంతకు ముందే వారాహి యాత్రను ప్రారంభించారు. ఉభయగోదావరి జిల్లాలతోపాటు విశాఖ, కృష్ణా జిల్లాలో పూర్తి చేశారు. తర్వాత రాజకీయ పరిణామాలతో గ్యాప్ ఇచ్చారు. ఎన్నికల సన్నాహాలు, అభ్యర్థుల ఎంపికపై దృష్టి పెట్టారు. ప్రస్తుతం ఆ సన్నాహాలు తుది దశకు రావడంతో ఎన్నికల ప్రచార బరిలోకి దిగాలనుకుంటున్నారు. టీడీపీతో పొత్తు కూడా ఖరారైంది. ఎన్ని సీట్లు ఇస్తారన్నదానిపై అంతర్గతంగా చర్చలు జరువుతున్నట్లుగా తెలుస్తోంది. అభ్యర్థులపైనా పవన్ ఒక్క సారే అంచనాకు వస్తున్నారని చెబుతున్నారు. టీడీపీతో కలిసి కొన్ని ఉమ్మడి బహిరంగసభలను కూడా నిర్వహించబోతున్నారు. ఎన్ని స్థానాల్లో పోటీ చేసినా రెండు పార్టీల అభ్యర్థుల కోసం పవన్ రాష్ట్రం మొత్తం ప్రచారం చేయాల్సి ఉంటుంది. ఎన్నికల షెడ్యూల్ ఒకటి రెండు నెలల్లో వచ్చే అవకాశాలు ఉన్నాయి. గత సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ మార్చి పదో తేదీన వచ్చింది. ఈ సారి కూడా అంత కన్నా ముందే వస్తుంది కానీ ఆలస్యమయ్యే అవకాశం లేదని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ఎంత త్వరగా ప్రచార బరిలోకి దిగితే అంత మంచిదని అనుకుంటున్నారు.

## కొత్త ఉద్యోగాలే 88% మంది నిపుణుల లక్ష్యం

ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో వృత్తిపరమైన కదలికల గురించి నిపుణులు ఇకపై జాగ్రత్తగా ఉండరు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రొఫెషనల్ నెట్వర్క్ అయిన లింక్డ్ఇన్ నుండి వచ్చిన నూతన అధ్యయనం వెల్లడించే దాని ప్రకారం భారతదేశం లోని 10 మందిలో దాదావు 9 మంది (88%) నిపుణులు 2024లో కొత్త ఉద్యోగాన్ని పరిశీలి స్తున్నట్లు వెల్లడించారు, ఇది 2023తో పోలిస్తే ఇయర్ ఆన్ ఇయర్ 4% పెరిగింది. లింక్డ్ఇన్ ఇండియా కోసం కెరీర్ ఎక్స్పర్ట్ మరియు సీనియర్ మేనేజింగ్ ఎడిటర్ నిరజితా బెనర్జీ మాట్లాడుతూ 2024లో భారతీయ నిపుణులు తమ కెరీర్ల బాధ్యతను స్వీకరించినందున, ఉద్యోగ విపణిలోకి ప్రవేశించే మరింత మంది నిపుణులతో ఇది మరింత పోటీని పొందబోతోంది. తమ ఉద్యోగ వేటలో విజయవంతం కావడానికి, నిపుణులు తమ ప్రొఫైల్లను మెరుగుపరచుకోవడానికి సమయాన్ని వెచ్చించడం, నిలబడటం చాలా అవసరం.




మహారాష్ట్ర ప్రభుత్వంతో హ్యుందాయ్ మోటార్

## అవగాహన ఒప్పందం



గురుగ్రామ్ - హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ మహారాష్ట్రలోని జనరల్ మోటార్స్ ఇండియా యొక్క తాలెగావ్ ప్లాంట్లో గుర్తించబడిన ఆస్తుల సేకరణ మరియు కేటాయింపును పూర్తి చేసింది. కొన్ని షరతులు మరియు సంబంధిత ప్రభుత్వ అధికారులు మరియు సంబంధిత వాటాదారుల నుండి రెగ్యులేటరీ అనుమతులు పొందిన తర్వాత కొనుగోలు పూర్తయింది. హ్యుందాయ్ మోటార్ ఇండియా మరియు మహారాష్ట్ర ప్రభుత్వం మధ్య మహారాష్ట్ర ప్రభుత్వం గౌరవనీయులైన పరిశ్రమల మంత్రి ఉదయ్ సమంత్ మరియు హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఎండి సిఈఓ ఉన్ సూ కిమ్ సమక్షంలో దావోస్లో ఒప్పందం కుదిరింది. కంపెనీ మహారాష్ట్ర రాష్ట్రంలో రూ 6 000 కోట్ల పెట్టుబడి పెట్టడానికి కట్టుబడి ఉంది.

రోల్స్ రాయిస్ వింగ్స్ ఇండియా 2024లో

## ట్రెంట్ ఎక్స్డిబ్ల్యూబి- పవర్ ఆఫ్ ట్రెంట్



జనవరి 18 నుంచి హైద రాబాద్లో జరగనున్న వింగ్స్ ఇండియా 2024 షోలో పాల్గొనేందుకు రోల్స్ రాయిస్ సిద్ధంగా ఉంది. ఫోకస్లో వైడ్బాడీ ఎయిర్క్రాఫ్ట్ కోసం ట్రెంట్ ఫ్యామిలీ ఇంజన్లు ఉంటాయి, ప్రపంచంలోనే అత్యంత సమర్థవంతమైన లార్జ్ ఏరో ఇంజన్ ట్రెంట్ ఎక్స్డబ్ల్యూబి- . భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న ఈ టర్బోఫాన్ ఇంజిన్ల శ్రేణి అత్యుత్తమ పనితీరును అందిస్తుంది మరియు క్లీనర్, నిశ్శబ్ద కార్యకలాపాలను అనుమతిస్తుంది. అన్ని ట్రెంట్ ఇంజన్లు పరీక్షించబడ్డాయి మరియు 100% సస్టైనబుల్ ఏవియేషన్ ఫ్యూయల్ ()తో అనుకూలంగా ఉన్నాయని నిరూపించబడ్డాయి, ఇది క్లీనర్ పవర్గా మారడానికి కంపెనీ యొక్క నిబద్ధతకు అనుగుణంగా ఉంది. ట్రెంట్ ఎక్స్డబ్ల్యూబి ప్రస్తుతం ప్రపంచంలోని అతి పొడవైన వాణిజ్య మార్గంలో ఎగురుతుంది, ఇది సాటిలేని బహుముఖ ప్రజ్ఞ మరియు విశ్వసనీయతను ప్రదర్శిస్తుంది. వైడ్బాడీ ఎయిర్క్రాఫ్ట్ కోసం ఇది ప్రపంచంలోనే అత్యంత వేగంగా అమ్ముడవుతున్న ఇంజిన్, ఇప్పటి వరకు 2000 ఇంజిన్లు విక్రయించబడ్డాయి. ట్రెంట్ ఎక్స్డబ్ల్యూబి మొదటి తరం ట్రెంట్ ఇంజిన్ల కంటే 15 శాతం ఇంధన వినియోగ ప్రయోజనాలతో పాటు ప్రముఖ పనితీరు మరియు శబ్ద స్థాయిలను అందిస్తుంది. ఇది ప్రస్తుతం 50% (సాఫ్) మిశ్రమంతో పనిచేస్తుందని ధృవీకరించబడింది మరియు భవిష్యత్తు కోసం 100% సాఫ్తో అనుకూలంగా ఉన్నట్లు నిరూపించబడింది.

## బోయింగ్తో టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ భాగస్వామ్యం



హైదరాబాద్ - టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ లిమిటెడ్ బోయింగ్ 737 మాక్స్, 777 ఎక్స్, మరియు 787 డ్రీమ్లైనర్ కోసం అధునాతన కాంపోజిట్ అసెంబ్లీలను తయారు చేయడానికి మరియు సరఫరా చేయడానికి బోయింగ్ కమర్షియల్ ఎయిర్ప్లేన్స్ తో ఒప్పందం కుదుర్చుకుంది. టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ఈ భాగాలను బెంగళూరు మరియు నాగ్పూర్లో ఉన్న దాని అత్యాధునిక మిశ్రమ తయారీ కేంద్రాల నుండి తయారు చేస్తుంది. ఈ ఒప్పందం ప్రపంచ ఏరోస్పేస్ మార్కెట్లలో అగ్రగామి కాంపోజిట్ టెక్నాలజీ సరఫరాదారుగా అవతరించేందుకు టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ప్రయత్నాన్ని మరింత బలపరుస్తుంది. బోయింగ్ కంపెనీతో ఒక ముఖ్యమైన దశ. ఈ ఒప్పందంతో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏరోస్పేస్ తయారీ పర్యావరణ వ్యవస్థను సహ-అభివృద్ధి చేయడంలో బోయింగ్ మరియు టాటాల మధ్య దీర్ఘకాలిక సహకారాన్ని విస్తరించడానికి మార్గం సుగమం చేస్తుంది, అని టాటా అడ్వాన్స్డ్ ఇంజన్ల సీనియర్ వైస్ ప్రెసిడెంట్ హెడ్ మసూద్ హుస్సేనీ అన్నారు.

## ఎకోలో కింగ్పిన్, మాయా రెచ్చిపోయారు



డిస్నీ+ హాట్స్టార్ మార్వెల్ స్టూడి యోస్ ఒరిజినల్ లైవ్-యాక్షన్ సిరీస్ ఎకోతో గ్రిప్పింగ్ యాక్షన్ వీక్షించేందుకు సిద్ధంగా ఉండండి. మార్వెల్ స్టూడియోస్ 2021 హిట్, హాక్ఐలో ఆమె నాటకీయంగా పరిచ యం అయిన తర్వాత ఓక్లహోమాలోని చోక్టావ్ నేషన్ మూలాలకు మాయా లోపెజ్ తప్పించుకున్నట్లు ఈ సిరీస్ గుర్తిస్తుంది. ఇది ఆమె కుటుంబం, వారసత్వాన్ని కూడా అన్వేషిస్తుంది. విల్సన్ ఫిస్క్ నేర సామ్రాజ్యంలో ప్రమాదకరమైన ప్రపంచాన్ని ఎదుర్కొన్నప్పుడు ఆమె శక్తి, ప్రతీకారానికి సంబంధించిన కఠినమైన, స్వీయ-నియంత్రణకు సంబంధించి కథ కొనసాగుతుంది. సిడ్నీ ఫ్రీలాండ్, కాట్రియోనా మెకెంజీ సంయుక్తంగా దర్శకత్వం వహించిన ఈ ధారావాహికలో అలక్వా కాక్స్, విన్సెంట్ డిఒనోఫ్రియో వరుసగా మాయా లోపెజ్ మరియు కింగ్పిన్గా వారి పాత్రలను తిరిగి పోషించారు.

## 23న జాతీయ బాదం దినోత్సవం




బాదంపప్పుతో తమ రోజును ప్రారంభించే దీర్ఘకాల సంప్రదాయం భారతదేశంలో ఉంది. మన తల్లులు మరియు అమ్మమ్మలు మన రోజువారీ ఆహారంలో బాదంను చేర్చడం యొక్క ప్రాముఖ్యతపై నొక్కిచెప్పారు. బాదములో విటమిన్ ఈ, మెగ్నీషియం, జింక్, ఐరన్ , కాల్షియం మరియు ప్రోటీన్ వంటి 15 ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి, ఇవి సంపూర్ణ ఆరోగ్యం నిర్వహించడానికి కీలకమైనవి. బాదంపప్పు తీసుకోవడం యొక్క ప్రాము ఖ్యతను నొక్కి చెప్పడానికి, ప్రతి సంవత్సరం జనవరి 23న జాతీయ బాదం దినోత్సవంగా జరుపుకుంటారు. బాదంపప్పును తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి అవగాహన పెంచడం మరియు ఒకరి రోజువారీ ఆహారంలో కొన్ని బాదంలను చేర్చుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం దీని లక్ష్యం.

## ఆహాలో భామాకలాపం 2 ఫస్ట్ గ్లింప్స్




వన్ అండ్ ఓన్లీ 100 % తెలుగు ఓటీటీ మాధ్యమంగా ప్రేక్షకులను మెప్పిస్తోన్న ఆహా ఎప్పటికప్పుడు సరికొత్త కార్యక్రమాలతో వినోదాన్ని పంచుతోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ నెంబర్ వన్ లోకల్ ఓటీటీ మాధ్యమంలో ఒరిజినల్ భామాకలాపం ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన స్నీక్ పీక్ను మేకర్స్ అందించారు. ప్రియమణి, శరణ్య సస్పెన్స్ డైలాగ్స్ ప్రేక్షకుల్లో భామాకలాపం 2పై ఆసక్తిని పెంచింది. అనుపమ పాత్రలో ప్రియమణి అమాయక ఇల్లాలుగా మెప్పించనుంది. శరణ్య పాత్రధారితో కలిసి సాహసంగా దోపిడీని ఎలా చేసిందనేది దాన్ని భామాకలాపం2లో ఆసక్తికరంగా చూపించబోతున్నారనేది అర్థమవుతుంది. అసలు ప్రియమణి పాత్రకు దోపిడీకి సంబంధమేంటనే ఆసక్తిని ప్రేక్షకుల్లో మరింతగా పెంచారు. విజనరీ డైరెక్టర్ అభిమన్యు తాడిమేటి తెరకెక్కించిన భామాకలాపం ఫిబ్రవరి 11న 2022లో విడుదలై అందరినీ ఆకట్టుకుంటూ. నాలుగు మిలియన్స్కు పైగా వ్యూయింగ్స్ను సాధించి రికార్డ్ క్రియేట్ చేసి బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడు దాన్ని మించిన థ్రిల్లింగ్ కంటెంట్ను భామాకలాపం 2తో ఎవరూ ఊహించనంత రీతిలో అందించబోతున్నట్లు స్నీక్ పీక్ ద్వారా తెలియజేశారు. స్నీక్ పీక్ ద్వారా ఒరిజినల్ ఎంత ఆసక్తికరంగా ఉంటుందోనని ఆసక్తిని పెంచుతోంది. ఈ ప్రొడక్షన్ స్కేల్ ఓటీటీ ప్రొడక్షన్స్ ప్రామాణికతను పునర్నిర్వచేలా కనిపిస్తోంది. డ్రీమ్ ఫార్మర్స్, బాపినీడు.బి, సుదీర్ ఈదర కలయికలో ప్రియమణి ప్రధాన పాత్రలో నటించిన భామాకలాపం ఇప్పుడు ప్రేక్షకులకు మరోసారి గొప్ప సినిమాటిక్ ఎక్స్పీరియెన్స్ను అందించటానికి భామాకలాపం 2తో అందించబోతున్నారు.

## వివిఎల్సిసి మొదటి సీరమ్ ఫేస్ వాష్ రేంజ్ ప్రారంభం




బ్యూటీ అండ్ వెల్నెస్ పరిశ్రమలో అగ్రగామి వివిఎల్సిసి ముఖ నివుణుడు, సాలిసిలిక్ యాసిడ్ సీరమ్, విటమిన్ సి సీరమ్ హైలురోనిక్ యాసిడ్ సీరమ్తో ఆధారితమైన 8 ప్రత్యేకమైన వేరియంట్లతో భారతదేశపు మొదటి సీరమ్ ఫేస్వాష్ శ్రేణిని పరిచయం చేసింది. కొత్త శ్రేణిని ప్రారంభించడంపై వివిఎల్సిసి - సిఈఓ వికాస్ గుప్తా గ్రూప్ మాట్లాడుతూ, మేము ప్రారంభించిన సంచలనాత్మక శ్రేణిలో ఆవిష్కరణ పట్ల మా నిబద్ధత స్పష్టంగా కనిపిస్తుంది, ఇది చర్మ సంరక్షణ దినచర్యలను సులభతరం చేయడం మరియు వ్యక్తులు చర్మ సంరక్షణను గ్రహించే మరియు సాధన చేసే విధానాన్ని పునర్నిర్వచించడం లక్ష్యంగా పెట్టుకుంది. సాంప్రదాయ ఫేస్వాష్ల మాదిరిగా కాకుండా, ఈ సీరమ్ ఫేస్వాష్ కేవలం శుభ్రపరచడం కంటే ఎక్కువగా ఉంటుంది - ఇది క్లెన్సర్ మరియు శక్తివంతమైన సీరం యొక్క ప్రయోజనాలను సజావుగా కలపడం ద్వారా మీ చర్మం యొక్క ఆరోగ్యాన్ని మరియు ప్రకాశాన్ని మెరుగుపరచడంలో బహుముఖ పాత్ర పోషిస్తుంది. ఈ లాంచ్తో, సమర్థవంతమైన చర్మ సంరక్షణను ఉల్లాసమైన మరియు సంపూర్ణమైన అనుభవంగా మార్చడానికి మేము కట్టుబడి ఉన్నాము, వ్యక్తులు వారి ఉత్తమంగా కనిపించడానికి మరియు అనుభూతి చెందడానికి అధికారం కల్పిస్తామన్నారు.

## వింగ్స్ ఇండియా 2024లో ఎయిర్పోర్ట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్



హైదరాబాద్ : వింగ్స్ ఇండియా 2024లో భారతదేశంలోని ప్రముఖ విమానాశ్రయ సేవల నిర్వహణ సంస్థ ఎయిర్ ఇండియా సాట్స్ ఎయిర్పోర్ట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ 'బెస్ట్ ఇన్నోవేషన్ ఛాంపియన్ సర్వీస్ ప్రొవైడర్ అవార్డు'తో సత్కరించారు. ఈ అవార్డు ఎయిర్పోర్ట్

### 'బెస్ట్ ఇన్నోవేషన్ ఛాంపియన్ సర్వీస్ ప్రొవైడర్ అవార్డు'

సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ పాత్రను బలోపేతం చేసింది. భారతదేశం అంతటా ఉన్న విమానాశ్రయాలలో ఏవియేషన్ సొల్యూషన్స్ను అభివృద్ధి చేయడంలో ట్రైల్బ్లేజర్. పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, ఈ గుర్తింపు వినూత్న విమానయాన సేవలలో అగ్రగామిగా కంపెనీ స్థానాన్ని పటిష్టం చేస్తూ, గ్రౌండ్ బ్రేకింగ్ సొల్యూషన్స్ ద్వారా పరిశ్రమ ప్రమాణాలను మార్చడానికి ఎయిర్పోర్ట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ స్థిరమైన అంకితభావాన్ని నొక్కి చెబుతుంది. ఎయిర్పోర్ట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సిఈఓ సంజయ్ గుప్తా మాట్లాడుతూ, వింగ్స్ ఇండియా 2024లో 'బెస్ట్ ఇన్నోవేషన్ ఛాంపియన్ సర్వీస్ ప్రొవైడర్ అవార్డు' పొందడం ఎయిర్పోర్ట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్కి ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. సాంకేతికతతో, మేము వినూత్న పరిష్కారాలను అందించడానికి మా సేవలను నిరంతరం మారుస్తున్నామన్నారు.

## వేగంగా అభివృద్ధి చెందుతున్న వాణిజ్య విమానయాన మార్కెట్

హైదరాబాద్ దక్షిణాసియా ప్రాంతం రాబోయే 20 ఏళ్లలో 8% కంటే ఎక్కువ వార్షిక ట్రాఫిక్ వృద్ధితో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నబోయింగ్ వాణిజ్య విమానయాన మార్కెట్గా అవతరించనుందని అంచనా వేసింది. బలమైన ఆర్థిక వ్యవస్థ మద్దతుతో, వేగంగా విస్తరిస్తున్న మధ్యతరగతి ప్రాంతీయ విమాన ప్రయాణంలో వృద్ధిని పెంచుతుంది. పెరుగుతున్న ప్రయాణీకుల మరియు కార్గో డిమాండ్ను తీర్చడానికి, దక్షిణాసియా క్యారియర్లు రాబోయే రెండు దశాబ్దాల్లో తమ విమానాల పరిమాణాన్ని నాలుగు రెట్లు పెంచుతాయని అంచనా వేయబడింది. బోయింగ్ యొక్క కమర్షియల్ మార్కెట్ ఔట్లుక్ ప్రకారం, వాణిజ్య విమానాలు మరియు సంబంధిత సేవలకు 20-సంవత్సరాల డిమాండ్ యొక్క వార్షిక సూచన ప్రకారం, క్యారియర్లకు వృద్ధి మరియు విమానాల భర్తీకి 2,700 కంటే ఎక్కువ కొత్త విమానాలు అవసరమవుతాయి. భారతీయ తక్కువ-ధర క్యారియర్లు డిమాండ్ను ఉత్తేజపరిచేందుకు మరియు అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలను తక్కువ ఛార్జీలతో కలుపుతూనే ఉన్నాయి, ఈ ప్రాంతంలోని అన్ని దేశీయ సీట్లలో దాదాపు 90% వాటాను కలిగి ఉన్నాయి. ఇది ఈ ప్రాంతం యొక్క పునరుద్ధరణ మరియు ఆర్థిక కార్యకలాపాల వేగవంతమైన వేగాన్ని ప్రతిబింబిస్తుంది, ఎందుకంటే ట్రాఫిక్ మరియు సామర్థ్యం ఇప్పుడు మహమ్మారి పూర్వ స్థాయిలను మించిపోయింది, అని బోయింగ్ కమర్షియల్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ డారెన్ హల్బ అన్నారు.

## వేస్ట్ ఇంటర్స్కూల్ రీసైకిలింగ్ ఛాంపియన్షిప్ అవార్డ్ ప్రెజెంటేషన్




హైదరాబాద్ : వేస్ట్ మేనేజ్మెంట్ మరియు రీసైక్లింగ్ పద్ధతులను ప్రోత్సహించే ప్రయత్నంలో, ఐటిసి లిమిటెడ్ హైదరాబాద్లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో వెల్బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ ఇంటర్స్కూల్ రీసైక్లింగ్ ఛాంపియన్షిప్ అవార్డుల ప్రజెంటేషన్ ఈవెంట్ను నిర్వహించింది. ఛాంపియన్షిప్ సమయంలో సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణ ద్వారా స్వచ్ఛ భారత్ను ముందుకు తీసుకెళ్లడంలో విద్యార్థులు మరియు పాఠశాలలు చేసిన విశేషమైన సహకారాన్ని గుర్తించి, జరుపుకోవడానికి ఈ కార్యక్రమం జరిగింది. అవార్డు ప్రదానోత్సవం శ్రీమతి. పర్యావరణం మరియు అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎ. వాణీ ప్రసాద్ ఐఏఎస్ మరియు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రోనాల్డ్ రాస్ ఐఎఎస్ మరియు తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సీనియర్ సోషల్ సైంటిస్ట్ డాక్టర్ డబ్ల్యూజి ప్రసన్న కుమార్, ఇతర ప్రముఖులు ఉన్నారు. . ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, పాఠశాలలకు అవార్డులు, పతకాలు అందజేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక మరియు న్యూఢిల్లీ అంతటా జరిగిన ఐటిసి వావ్ ఇంటర్స్కూల్ రీసైక్లింగ్ ఛాంపియన్షిప్, 10,000 పాఠశాలలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 10 లక్షల మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ విస్తృతమైన నిశ్చితార్థం ఫలితంగా కాగితం వ్యర్థాలతో సహా 6000 మెట్రిక్ టన్నుల పొడి వ్యర్థాలు సేకరించబడ్డాయి. ఈ చొరవ యొక్క స్థాయి మరియు ప్రభావం ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణపై భారతదేశం యొక్క అతిపెద్ద అవగాహన కార్యక్రమాలలో ఒకటిగా నిలిచింది.

## తెలంగాణలో విద్యుత్ బిల్లుల చెల్లింపుకు గూగుల్ పే ఓకే

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ బిల్లు చెల్లింపు సేవలకు అవకాశం కల్పిస్తున్నామని గూగుల్ పే నేడు ప్రకటించింది. వినియోగదారులు ఈ యాప్ని ఉపయోగించి తమ విద్యుత్తు బిల్లులను సౌకర్యవంతంగా చెల్లించేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్రయత్నంలో భాగంగా, గూగుల్ పే రాష్ట్ర యాజమాన్యంలోని రెండు విద్యుత్ బిల్లర్లు- నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ మరియు తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ల తో భాగస్వామ్యం కుదర్చుకుంది.

ఈ ఒప్పందం రాష్ట్రంలోని గూగుల్ పే వినియోగదారుల చెల్లింపు ఎంపికలను విస్తరిస్తూ, యాప్ ద్వారా వారి విద్యుత్ బిల్లులను సరళంగా చెల్లించేందుకు వారికి సాధికారత కల్పిస్తుంది. ఇటీవలి ఏడాదుల్లో, డిటిహెచ్, ఇంటర్నెట్, గ్యాస్, ఫాస్టాగ్, ప్లే రీఛార్జ్ మరియు విద్యుత్తో సహా వివిధ విభాగాలలో బిల్లులు చెల్లించేందుకు ఎక్కువ మంది వినియోగదారులు చెల్లింపు ప్లాట్ఫారమ్లను ఎంచుకోవడంతో డిజిటల్ చెల్లింపుల స్వీకరణలో రాష్ట్రం స్థిరమైన వృద్ధిని చూసింది. ఈ కొత్త ఫీచర్ రాష్ట్రంలో యూపీఐ చెల్లింపుల ఆమోదాన్ని మరింతగా పెంచడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. డిజిటల్ చెల్లింపులకు పెద్ద సంఖ్యలో కొత్త వినియోగదారులను ఇది ఆకర్షిస్తుందని అంచనా.

గ్లోబల్ 500 బ్రాండ్ సర్వే 2024లో

## 2వ ర్యాంక్ నిలుపుకున్న టిసిఎస్

దావోస్: టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ బ్రాండ్ ఫైనాన్స్ ద్వారా 2024 గ్లోబల్ 500 ఐటి సేవల ర్యాంకింగ్లో ప్రపంచంలోనే రెండవ అత్యంత విలువైన ఐటి సేవల బ్రాండ్గా రేట్ చేయబడింది. ఏఐ-సంసిద్ధతలో స్థిరమైన పెట్టుబడులు మరియు సుస్థిరత పట్ల నిబద్ధతతో, టిసిఎస్ బ్రాండ్ విలువ 2023లో 17.2 బిలియన్ డాలర్ల నుండి 19.2 బిలియన్ డాలర్లకు పెరిగింది, ఇది 11.5% సంవత్సరానికి బలమైన వృద్ధి. పెరుగుతున్న 2 బిలియన్ల డాలరలు వృద్ధి ప్రపంచంలోని టాప్ 25 ప్రముఖ ఐటి సంస్థలలో అత్యధిక సంపూర్ణ వృద్ధి. బ్రాండ్ ఫైనాన్స్ సిఈఓ మరియు ఛైర్మన్ డేవిడ్ హైగ్ మాట్లాడుతూ టిసిఎస్ అత్యుత్తమ వృద్ధిని కనబరిచింది, దాని బ్రాండ్ విలువను తన పరిశ్రమలో అందరికంటే ఎక్కువగా పెంచుకుంది. ఈ విజయం ఆవిష్కరణ మరియు మార్కెట్ నాయకత్వం పట్ల వారి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. వారి ఏఏఏ- బ్రాండ్ రేటింగ్ను నిలుపుకుంటూ, వారి బ్రాండ్ స్ట్రెంత్ ఇండెక్స్ 82 నుండి 84కి మెరుగుపడింది. , టిసిఎస్ యొక్క వ్యూహాత్మక నైపుణ్యాన్ని హైలైట్ చేస్తుంది. ప్రపంచంలోని అత్యంత విలువైన ఐటి సేవల బ్రాండ్లలో ఒకటిగా, టిసిఎస్ పరిశ్రమలో స్పష్టమైన బ్రాండ్ లీడర్గా ఉంది, స్థిరమైన బ్రాండ్ పెట్టుబడి మరియు బలాన్ని ప్రదర్శిస్తుంది, అని అన్నారు.

## కొత్త జావా 350ని విడుదల చేసిన జావా



పూణే : 'జావా వే'ని ప్రతిబింబిస్తూ, జావా యెజ్డీ మోటర్సైకిల్స్ సగర్వంగా పునర్నిర్మించిన జావా 350ని విడుదల చేసింది. కాలాతీత అందం మరియు పటిష్టమైన ఇంజినీరింగ్కు నివాళిగా రూ. 2,14,950 (ఎక్స్-షోరూమ్ ఢిల్లీ) ధర లో అందిస్తున్నారు. కొత్త జావా 350 భారతదేశంలో నేడు అందుబాటులో ఉన్న అత్యంత వేగవంతమైన, ఉత్తమ నిర్వహణ, ఉత్తమ బ్రేకింగ్, సురక్షితమైన క్లాసిక్ మోటర్సైకిల్ గా నిలుస్తుంది.

## బేయర్ - సన్ ఫార్మా నడుమ ఒప్పందం




హైదరాబాద్ అహ్మదాబాద్, : సన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మరియు భారతదేశంలో రెండవ బ్రాండ్ ఫినెరెనోన్ను మార్కెట్ చేయడానికి మరియు పంపిణీ చేయడానికి రెండు కంపెనీలు ఒప్పందంపై సంతకం చేశాయని నేడు ప్రకటించింది. టైప్ 2 డయాబెటిస్ మెల్లిటస్తో సంబంధం ఉన్న దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి ఉన్న వయోజన రోగులలో స్థిరమైన ఈ జిఎఫ్ ఆర్ క్షీణత, చివరి దశ మూత్రపిండ వ్యాధి, గుండె రక్తనాళాల మరణం, ప్రాణాంతకం కాని మయోకార్డియల్ ఇన్ఫార న్ మరియు గుండె వైఫల్యం కోసం ఆసుపత్రిలో చేరే ప్రమాదాన్ని తగ్గించడానికి ఫైనెరెనోన్, పేటెంట్ పొందిన ఔషధం సూచించబడింది. దక్షిణాసియాలోని బేయర్స్ ఫార్మాస్యూటికల్స్ బిజినెస్ కంట్రీ డివిజన్ హెడ్ శ్వేతా రాయ్ మాట్లాడుతూ, దేశంలో రెండవ బ్రాండ్ ఫినెరెనోన్ను పరిచయం చేయడంతో, సన్ ఫార్మాతో మా భాగస్వామ్యం ద్వారా, మేము అనేక మందికి ఆరోగ్య సంరక్షణను అందుబాటులోకి తీసుకురావాలనే బేయర్ యొక్క నిబద్ధతను ముందుకు తీసుకువెళుతున్నాము. వీలైనంత రోగులు. దేశంలో మధుమేహం , సంబంధిత మూత్రపిండ, గుండె సంబంధిత పరిస్థితులు ఎక్కువగా ఉన్నాయి. ఫినెరెనోన్ వంటి ఆవిష్కరణల తో, అర్హులైన రోగులందరికీ చేరిన తర్వాత మాత్రమే పూర్తిగా గ్రహించబడుతుందన్నారు.

## న్యూ హాలండ్కు 25 ఏళ్లు



న్యూఢిల్లీ . దేశంలో వ్యవసాయ మరియు నిర్మాణ పరిష్కారాలలో గ్లోబల్ లీడర్ సి తన బ్రాండ్ న్యూ హాలండ్ 25వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటుంది. ఈ బ్రాండ్ దేశ వ్యవసాయ రంగానికి అత్యాధునిక సాంకేతిక పురోగతిని పరిచయం చేయడంలో ముందంజలో ఉంది. ఇది పంట అవశేషాల కోసం బేలింగ్ టెక్నిక్ను ప్రారంభించింది మరియు ఈ విభాగంలో మార్కెట్ లీడర్గా ఉంది. వేడుకల్లో భాగంగా, కంపెనీ తన గ్రేటర్ నోయిడా తయారీ కర్మాగారంలో ట్రాక్టర్లు, కంబైన్ హార్వెస్టర్లు మరియు బేలర్లతో సహా తన విస్తృత శ్రేణి వ్యవసాయ పరికరాలను ప్రదర్శించింది. సంస్థ పార్క్ కంట్రీ మేనేజర్ మేనేజింగ్ డైరెక్టర్ నరేందర్ మిట్టల్ మాట్లాడుతూ, దేశంలో న్యూ హాలండ్ యొక్క 25 సంవత్సరాల ప్రయాణాన్ని మేము స్మరించుకుంటున్నందున, అత్యాధునిక సాంకేతికత మరియు ఉన్నతమైన ఉత్పత్తులను మాత్రమే కాకుండా, మా తిరుగులేని వాటిని అందించడంలో మా నిబద్ధతకు మేము గర్విస్తున్నాము. కష్టపడి పనిచేసే రైతులకు మద్దతు ఇవ్వడానికి అంకితభావం - మన దేశానికి వెన్నెముక. మా రైతులను శక్తివంతం చేయడమే కాకుండా భారత ఆర్థిక వ్యవస్థ మరియు సమాజాల వృద్ధికి దోహదపడే ఆవిష్కరణలు, నాణ్యత మరియు సేవలను ముందుకు తీసుకువస్తామని పునరుద్ధరించిన వాగ్దానంతో మేము తదుపరి అధ్యాయం కోసం ఎదురుచూస్తున్నామన్నారు.

## పాంపర్స్ సరికొత్త డైపర్ ప్యాంట్




దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న డైపర్ బ్రాండ్, పి అండ్ జి కు చెందిన పాంపర్స్, ఈ రోజు, తమ సరికొత్త మరియు మెరుగైన ప్రీమియం కేర్ శ్రేణి డైపర్ ప్యాంట్లను విడుదల చేసింది. ఇది దేశంలోని తల్లులచే మృదువైన ఆల్ ఇన్ వన్ డైపర్గా పేరొందింది. ఈ మెరుగుపరచబడిన పాంపర్స్ ప్రీమియమ్ కేర్ డైపర్ చాలా మృదువైనది. పిల్లలు ఏమీ ధరించనట్లుగా భావించేలా చేస్తుంది. ఈ సరికొత్త ఆవిష్కరణ గురించి బేబీకేర్, ప్రాక్టర్ గ్యాంబుల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కేటగిరీ లీడర్ చేతన సోని మాట్లాడుతూ, పాంపర్స్ వద్ద మేము పిల్లలు మరియు తల్లిదండ్రులు ఇద్దరూ హ్యాపీ డైపరింగ్ అనుభవాన్ని కలిగి ఉండేలా ఉత్పత్తులను రూపొందించాలని మేము గట్టిగా నమ్ముతున్నాము. మేము తల్లిదండ్రులతో మాట్లాడినప్పుడు, వారు తమ బిడ్డ పగటిపూట ఆడుకోవడానికి మరియు కదలడానికి సహాయపడుతూనే రాత్రపూట ప్రశాంతంగా నిద్రపోయేలా, అసౌకర్యం కలిగించని డైపర్ని కోరుకుంటున్నట్లు తెలిసింది. ఇది కొత్త మరియు మెరుగైన పాంపర్స్ ప్రీమియమ్ కేర్ డైపర్ ప్యాంట్లను విడుదల చేయడానికి దారితీసింది అని అన్నారు.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

Tender Notice No:90/2023-24/SE(W-IV)/EE-VIII/DB/GVMC, Dt:20.01.2024
Number of works -01, : Value of works Rs. 61.36 Lakhs
Tender Opening Dt. 22.01.2024 : Closing Date 31.01.2024
Note: Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE-VIII Cell No. 8187897572
For Commissioner

## ఝార్ఖండ్ సీఎం ఇంటికి ఈడీ అధికారులు

### మనీలాండరింగ్ కేసులో సోరెన్‌పై ప్రశ్నల వర్షం

రాంచీ: ఝార్ఖండ్ ముఖ్యమంత్రి, జేఎంఎం నేత హేమంత్ సోరెన్ మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు ముమ్మరం చేసింది. భూ కుంభకోణం కేసులో సీఎంను ప్రశ్నించేందుకు ఈడీ అధికారులు శనివారం ఆయన నివాసానికి వెళ్లారు. కాగా.. ఇటీవల పశ్చిమబెంగాల్లో ఈడీ అధికారులపై దాడి నేపథ్యంలో వీరు కట్టుదిట్టమైన భద్రతతో సోరెన్ నివాసానికి వెళ్లడం గమనార్హం. వీరికి సీఐఎస్ఎఫ్ బలగాలు భద్రత కల్పించాయి. పరిస్థితిని ఎప్పటికప్పుడు ట్రాక్ చేసేందుకు బాడీ కెమెరాలను కూడా ధరించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కుంభకోణంలో సోరెన్కు సంబంధం ఉందంటూ ఈడీ తమ అభియోగాల్లో పేర్కొంది. ఆయనను ప్రశ్నించేందుకు గతంలో ఏడుసార్లు సమన్లు జారీ చేయగా.. విచారణకు సీఎం గైర్హాజరయ్యారు. చివరి అవకాశంగా పేర్కొంటూ ఇటీవల ఈడీ మరోసారి సమన్లు జారీ చేసింది. వీటికి సమ్మతించిన సోరెన్.. తన కార్యాలయంలోనే వాంగ్మూలం నమోదు చేయాల్సిందిగా దర్యాప్తు సంస్థను కోరారు. ఈ క్రమంలోనే అధికారులు ఆయన ఇంటికి వెళ్లారు. రాష్ట్రంలో అక్రమ మైనింగ్ వ్యవహారంతో సంబంధం ఉందన్న ఆరోపణలపై సోరెన్ను గతేడాది నవంబరులో ఈడీ 9 గంటల పాటు విచారించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత భూకుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులోనూ ఆయనపై ఆరోపణలు వచ్చాయి. ఇప్పటివరకు ఈ కేసులో 14 మంది అరెస్టవగా, వారిలో ఐఏఎస్ అధికారి ఛవీ రంజన్ కూడా ఉన్నారు.





### ప్రధాని అకుంఠిత దీక్షకు నిదర్శనం

## రామాలయ నిర్మాణం

● బహిరంగ సభకు హాజరుకానున్న ప్రముఖులు ● అయోధ్యకి సంబంధించి కీలక ప్రకటనలకు చాన్స్ ● అన్ని చానళ్లలోనూ ప్రాణ ప్రతిష్ఠ వేడుకల ప్రత్యక్ష ప్రసారం ● ప్రత్యక్ష ప్రసారం చూసేందుకు పీవీఆర్, ఐనాక్స్ ఏర్పాట్లు

జనవరి 22న ప్రధాని నరేంద్ర మోదీ అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ఠ చేయనున్నారు. ఈ మేరకు ఆ రోజు ప్రధాని షెడ్యూల్ని అధికారికంగా వెల్లడించారు. మధ్యాహ్నం 12.05 గంటలకు ఆయన పూజకు హాజరవుతారు. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం పూర్తైన తరవాత ఆలయంలో పూజలు నిర్వహిస్తారు. ఆ తరవాత మధ్యాహ్నం 1 గంటకు ఓ పబ్లిక్ మీటింగ్కి హాజరవుతారు. 2.15 నిముషాలకు కుబేర్ తిలలోని శివాలయాన్ని సందర్శిస్తారు. ఉదయం 10.25 నిముషాలకు ప్రధాని మోదీ అయోధ్య ఎయిర్పోర్టుకి చేరుకుంటారు. రామజన్మభూమి ఆలయానికి 10.55 నిముషాలకు చేరుకుంటారు. 11 నుంచి 12 గంటల వరకూ అక్కడే ఉంటారు. 12.05 నిముషాలకు ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం మొదలవుతుంది. 12.55 నిముషాల వరకూ ఇది కొనసాగుతుంది. ఈ కార్యక్రమం పూర్తయ్యాక మోదీ అక్కడి నుంచి వెళ్లిపోతారు. బహిరంగ సభకు హాజరవుతారు. మధ్యాహ్నం 2 గంటల వరకూ సభలోనే ఉంటారు. ఈ సమయంలో ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ ప్రసంగంలోనే ఆయన అయోధ్యకి సంబంధించి మరి కొన్ని కీలక ప్రకటనలు చేసే అవకాశముందని తెలుస్తోంది.

పూర్తి షెడ్యూల్ ఇదే..

10.25 నిముషాలకు అయోధ్య ఎయిర్పోర్టుకి చేరుకుంటారు
10.55 నిముషాలకు అయోధ్య ఆలయానికి వస్తారు.
11-12 గంటల వరకూ ఆలయంలోనే ఉంటారు.
12.05 గంటలకు ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొంటారు.
12.55 గంటల వరకూ ప్రాణ ప్రతిష్ఠ క్రతువు కొనసాగుతుంది.
ఆ తరవాత పూజా కార్యక్రమం నిర్వహించి అక్కడి నుంచి వెళ్లిపోతారు
1-2 గంటల మధ్యలో బహిరంగ సభలో హాజరు
2 గంటలకు కుబేర్ తిలలో శివాలయ సందర్శన

గతంలో పీవీఆర్, ఐనాక్సు వన్డే ప్రపంచ కప్ మ్యాచులను ప్రత్యక్ష ప్రసారం చేశాయి. అదే తరహాలో ఇప్పుడు అయోధ్య రామమందిరం ప్రాణ ప్రతిష్ట వేడులకను ప్రత్యక్ష ప్రసారం చేయనున్నాయి. దేశవ్యాప్తంగా 70 ప్రధాన నగరాల్లోని 170 కంటే ఎక్కువ కేంద్రాల్లో అయోధ్య ప్రాణ ప్రతిష్టను ప్రత్యక్ష ప్రసారం చేసేలా పీవీఆర్, ఐనాక్స్ ఏర్పాట్లు చేశాయి. జనవరి 22వ తేదీ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ మహాక్రతువును బిగ్ స్క్రీన్పై చూడొచ్చు. అయితే ఇందుకు రూ.100 చెల్లించాల్సి ఉంటుంది. అంతే కాదు ఇందులో కూల్ డ్రింక్స్, పాప్కార్న్ ఉచితంగా అందిస్తున్నారు. ఆయా మల్టీప్లెక్స్ల అధికారిక వెబ్ సైట్, బుక్ మై షోలోనూ అయోధ్య రాముడి పండగ టికెట్లను బుక్ చేసుకోవచ్చు. పీవీఆర్ ఐనాక్స్ కో-సీఈవో గౌతం దత్తా మాట్లాడుతూ.. ఇదొక చారిత్రక ఘట్టం. అందుకే పెద్ద తెరపై చూసేందుకు అయోధ్య రాముడి ప్రారంభోత్సవాన్ని వీక్షించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం అని తెలిపారు.అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి 8 వేల మంది అతిథులు హాజరవుతారని అంచనా. వీరిలో కొద్ది మందిని మాత్రమే గర్భాలయంలోకి అనుమతిస్తామని ఆలయ కమిటీ పేర్కొంది. గణేశ్వర్ శాస్త్రి ద్రవిడ్ ఆధ్వర్యంలో 121 మంది ఆచార్యులు ప్రాణప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తారని కమిటీ వెల్లడించింది. ప్రాణప్రతిష్ట మహాక్రతువును ప్రత్యక్షంగా చూసేందుకు లక్షలాది మంది అయోధ్యకు చేరుకుంటున్నారు. మరికొందరు టీవీల్లో చూసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా ఉన్న టీవీ ఛానెళ్లు లైవ్ ఈ మహత్తర కార్యక్రమాన్ని చూపించేందుకు సిద్ధమవుతున్నాయి.

### మహిళా సాధికారతకు

## మరో ముందడుగు

● నగరం నడిబొడ్డున అతివలకోసం అధునాతన నైపుణ్య శిక్షణ కేంద్రం
● ఆదివారం ఉదయం ప్రారంభించనున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
● సాలార్జంగ్ మ్యూజియంలో ఆధునిక వసతులతో కొత్త బ్లాక్‌ల నిర్మాణం
● నేటి సాయంత్రం ప్రారంభించనున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మహిళలను నారీశక్తిగా గుర్తించి దేశాభివృద్ధిలో వారిని భాగస్వామ్యం చేసేందుకు.. వారికి మహిళలకు సంపూర్ణమైన చేయూతను అందిస్తూ వారి సాధికారతకోసం కృషిచేస్తున్న ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం.. నగర యువతులకు నైపుణ్యాభివృద్ధి అందించే దిశగా మరో అడుగు ముందుకేసింది.ఇందులో భాగంగా, నగరం నడిబొడ్డున నల్లకుంట శివం రోడ్డులో ఉన్న అడ్వాన్స్ ట్రయినింగ్ ఇనిస్టిట్యూట్ లో మహిళలకు నైపుణ్య శిక్షణనిచ్చి.. మహిళాభివృద్ధి నుంచి మహిళల నేతృత్వంలో అభివృద్ధి జరిగేందుకు బాటలు వేసేలా అత్యాధునిక నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటుచేసింది. ఈ కేంద్రానికి సంబంధించిన భవన నిర్మాణం కూడా పూర్తయింది. కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడిచే ఈ నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం (21-1-24) ఉదయం 11గంటలకు ప్రారంభం కానుంది. ఈ కేంద్రం ద్వారా ఐటీఐ పాస్ అయిన వారికి ఇన్స్ట్రక్టర్ ట్రైనింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, ఫ్యాషన్ టెక్నాలజీ, కాస్మెటాలజీ, ఆర్కిటెక్చురల్ డ్రాట్స్మన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ( టీ-స్మార్ట్ అగ్రికల్చర్) వంటి కోర్సులతోపాటుగా మార్కెట్లో డిమాండ్ ఉన్న ప్రొఫెషనల్ బ్యూటీ థెరపీ, కట్టింగ్‌టైలరింగ్, స్టిచింగ్, ఆటోక్యాడ్, 3డీ వంటి కోర్సుల్లో శిక్షణ అందించనున్నారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మహిళలను సశక్తీకరణ చేసే లక్ష్యంతో ద్వారా ప్రపంచ మార్కెట్ ప్రమాణాలకు అనుగుణంగా మన మహిళలను సిద్ధం చేసే ఉద్దేశంతో ఈ కోర్సులను డిజైన్ చేశారు.


**ఆధునిక గ్యాలరీలతో.. సాలార్జంగ్ మ్యూజియం**

చారిత్రక సాలార్జంగ్ మ్యూజియాన్ని మరింత ఆధునీకరించే లక్ష్యంతో.. ఈ మ్యూజియంలో కేంద్రప్రభుత్వ నిధులతో కొత్తగా నిర్మించిన రెండు అధునాతన బ్లాక్లను కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఆదివారం (21-1-24) సాయంత్రం 4 గంటలకు ప్రారంభించనున్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన రెండు బ్లాకుల్లో మొదటిది వెస్టర్న్ బ్లాక్ కాగా.. రెండోది సెంట్రల్ బ్లాక్. రెండో అంతస్తులో ఏర్పాటుచేసిన వెస్టర్న్ బ్లాక్లో.. ల్యాంప్స్, శాండిలియర్స్, యురోపియన్ బ్రాంజ్, యురోపియన్ మార్బుల్ సంబంధిత పెయింటింగ్స్, కళాకృతుల వస్తువుల ప్రదర్శన ఉంటుంది. సెంట్రల్ బ్లాక్లో బిద్రివేర్, ఇండియన్ స్టోన్ స్కల్ప్చర్ (భారతీయ రాతి కళాకృతులు) ప్రదర్శన ఉంటుంది.

## మయన్మార్ సరిహద్దు వద్ద కంచె వేస్తాం

● భారత్‌లోకి ఆ దేశీయుల రాకను నియంత్రించేందుకు నిర్ణయం ● కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడి

దిల్లీ: మయన్మార్ లో కల్లోల పరిస్థితులు నెలకొనడంతో ఆ దేశ సైనికులు పలువురు మిజోరం సరిహద్దుల ద్వారా భారత్లోకి ప్రవేశించడం కలవరం సృష్టిస్తుంది. దీనిపై కేంద్రం స్పందించింది. దీన్ని అరికట్టేందుకు సరిహద్దు వద్ద కంచె వేస్తామని కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఇప్పటివరకు ఇరుదేశాల సరిహద్దుల్లోని ప్రజలు ఎలాంటి భద్రతా తనిఖీలు లేకుండా వెళ్లే అవకాశం ఉంది. అయితే ఈ ముసుగులో వేలాదిమంది మయన్మార్ వాసులు భారత్లోకి అక్రమంగా ప్రవేశిస్తున్నారు. దీనికి ముగింపు పలుకుతామని ఆయన వెల్లడించారు. మయన్మార్లో పాలన కొనసాగిస్తోన్న మిలిటరీ జుంటాకు కొంతకాలంగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. జుంటాకు, మూడు సాయుధ బృందాలకు మధ్య పోరు జరుగుతోంది. ఈ ఘర్షణల వల్ల ఇప్పటివరకు 600 మంది మయన్మార్ సైనికులు సరిహద్దులు దాటి మనదేశంలోకి ప్రవేశించారు. రెబల్ బృందాలు పైచేయి సాధిస్తుండటంతో పాటు తమ శిబిరాలను స్వాధీనం చేసుకోవడంతో సైనికులు మిజోరంలోని లాంగ్ట్లాయ్ జిల్లాలో ఆశ్రయం పొందుతున్నారని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. సరిహద్దుల్లో స్వేచ్ఛా సంచారంపై మిజోరం ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. వారిని తిరిగివెంటనే వెనక్కి పంపించేలా చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ క్రమంలోనే ఈ ప్రకటన వచ్చింది.



## టీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రమాద బీమా పెంపు

● రూ.1.12 కోట్ల వరకు బీమా వర్తింపు
● యూబీఐతో టీఎస్ ఆర్టీసీ ఒప్పందం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తమ ఉద్యోగులకు ప్రమాద బీమా పెంపుపై యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(యూబీఐ)తో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ఒక ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం.. రూ.40 లక్షల నుంచి రూ. ఒక కోటికి ప్రమాద బీమా పెరిగింది. హైదరాబాద్ లోని బస్ భవన్ లో శనివారం ప్రమాద బీమా పెంపుపై టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్, యూబీఐ సీజీఎం అండ్ జోనల్ హెడ్ భాస్కర్ రావులు ఈ మేరకు ఒప్పందం చేసుకున్నారు. రోడ్డు ప్రమాదాల్లో అకాల మరణం చెందిన, శాశ్వతంగా దివ్యాంగులైన సిబ్బందికి ఈ ప్రమాద బీమా వర్తించనుంది. యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్(యూఎస్ఎస్ఏ) కింద రూ.కోటి ప్రమాద బీమాను అందించనున్నారు. రూపే కార్డు ద్వారా మరో రూ.12 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. ఎలాంటి ప్రీమియం చెల్లించకుండానే మొత్తంగా రూ.1.12 కోట్ల వరకు ప్రమాద బీమాను యూబీఐ సహకారంతో బాధిత కుటుంబాలకు సంస్థ అందించనుంది. ఫిబ్రవరి 1 వ తేది నుంచి ఈ ప్రమాద బీమా అమల్లోకి వస్తుంది. ఈ సందర్భంగా సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ ఎలాంటి ప్రీమియం చెల్లింపు లేకుండా రూ.1.12 కోట్ల వరకు ప్రమాద బీమాను పెంచడం శుభపరిణామన్నారు. రోడ్డు ప్రమాదాల్లో అకాల మరణం చెందిన, శాశ్వతంగా దివ్యాంగులైన సిబ్బంది కుటుంబాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రమాద బీమాను పెంచాలని కోరగానే అంగీకరించిన యూబీఐ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రమాద బీమా పెంపు అంశాన్ని రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు స్వాగతించారని, ఇది సిబ్బందికి ఎంతో మేలు చేకూరుస్తుందని అభిప్రాయపడ్డారని చెప్పారు.యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్ కింద రోడ్డు ప్రమాదాల్లో మరణించిన 12 మంది సిబ్బంది కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.40 లక్షల చొప్పున అందజేశామని తెలిపారు. గతంలో శాలరీ శ్లాబులతో ప్రమాద బీమా ఇచ్చేవారని, ఈ కొత్త ఒప్పందంలో శాలరీ శ్లాబులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క సిబ్బందికి రూ.ఒక కోటి ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. రూపే కార్డు ఉంటే మరో రూ.12 లక్షల బీమా అందుతుందని వివరించారు. సిబ్బంది, ఉద్యోగుల శాలరీ అకౌంట్లను రెండేళ్ల క్రితం యూబీఐకి టీఎస్ఆర్టీసీ యాజమాన్యం మార్చిందని, ఈ ఖాతా ద్వారా ఉచిత ప్రమాద బీమా సౌకర్యం ఉందని చెప్పారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయే కుటుంబ సభ్యులకు సంస్థ అండగా నిలుస్తోందని, వారు ఆత్మ స్థైర్యం, ధైర్యం కోల్పోకుండా ఉండేందుకు బాధిత కుటుంబానికి ఈ ఉచిత ప్రమాద బీమా ఆసరాగా నిలుస్తుందన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి సంస్థ అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు గుర్తు చేశారు. యూబీఐ ఉచిత ప్రమాద బీమాపై సిబ్బందికి అవగాహన కల్పించాలని, యూఎస్ఎస్ఏ ఖాతాలో ఉందో.. లేదో చెక్ చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రూపే సెలక్ట్ కార్డును తీసుకుని, దానితో లావాదేవీలు చేసుకోవాలని, అప్పుడే రూ.12 లక్షల ప్రమాద బీమాను పొందగలుగుతారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ వి.రవిందర్, ఈడీలు ఎస్.కృష్ణకాంత్, పీవీ మునిశేఖర్, వినోద్ కుమార్, వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ అడ్వైజర్ విజయ పుష్ప, సీపీఎం ఉషాదేవి, యూబీఐ జనరల్ మేనేజర్ కృష్ణన్, డిప్యూటీ జోనల్ హెడ్ లు రవి కుమార్, అర్వింద్ కుమార్, సికింద్రాబాద్ రీజినల్ హెడ్ అరుణ్ కుమార్ తో పాటు టీఎస్ఆర్టీసీ హెచ్ వోడీలు, తదితర అధికారులు పాల్గొన్నారు.



## రోడ్లు,భవనాల శాఖకు పెద్దపీట

### సరిపడ నిధులు కేటాయిస్తాం

● డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ● రీజినల్ రింగ్ రోడ్డు ఆలైన్‌మెంట్ కీలకం ● భవిష్యత్తు తరాల అవసరాలకు అనుగుణంగా ఉండాలి ● మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ● నంది అవార్డుల ప్రదానంపై క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకుంటాం ● ఎఫ్‌డీసీ పరిధిలో ఉన్న భూములను సంరక్షణ చేయండి ● రాష్ట్ర సచివాలయంలో రోడ్లు, భవనాలు, సినమాటోగ్రఫీ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న రోడ్లు, భవనాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రోడ్ల భవనాల శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లు 2024-25 వార్షిక బడ్జెట్ సన్నాహక సమావేశంలో వివిధ రోడ్లు, భవనాలు, రైల్వే బ్రిడ్జిలు, సినిమా పరిశ్రమకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపుల ప్రతిపాదనలపై ఆ శాఖల ఉన్నత అధికారులతో శనివారం చర్చించారు. గత ప్రభుత్వం కేటాయింపులు పేపర్ల లో చూపించి, చెల్లింపులు చేయని కారణంగా చిన్న కాంట్రాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారని,పదిసార్లు టెండర్లు పిలిచినా పనులు చేయడానికి ముందుకు రాని పరిస్థితి ఉందని రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి ఆర్థికమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. తాను స్వయంగా డిప్యూటీ సీఎంతో మాట్లాడి చిన్నకాంట్రాక్టర్లకు ఆదుకున్న సంగతిని గుర్తుచేశారు. అనంతరం రాష్ట్రంలో ఉన్న పెండింగ్ రోడ్డు నిర్మాణాల గురించి మంత్రులు అడిగిన ప్రశ్నలకు అధికారులు పీపీటీ రూపంలో వివరించారు. ముఖ్యంగా రీజినల్ రింగ్ రోడ్డు కు సంబంధించి ఆలైన్మెంట్పై చర్చించారు. రీజినల్ రింగ్ రోడ్డు అనేది భవిష్యత్తు తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పారదర్శకంగా ప్రజలకు జవాబుదారీగా ఉండేలా ఆలైన్మెంట్ ఉండాల్సిన అవసరం ఉందని మంత్రులిద్దరు అధికారులకు సూచించారు. ఇష్టం వచ్చినట్టుగా కాకుండా క్రమ పద్ధతిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆమోదయోగ్యంగా ఉండాలని సూచించారు. భూసేకరణకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలని, నల్గొండ, హైదరాబాద్ లలో కలెక్టరేట్ల నిర్మాణాలు చేపట్టడం, రాష్ట్రంలో ఆర్వోబీలు, ఆర్ యూబీలు, వీయూబీ బ్రిడ్జ్ ల నిర్మాణానికి రాష్ట్రం నుంచి ఇవ్వాల్సిన నిధులు కేటాయించడం, తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో రోడ్ నెట్ వర్క్ పెంచేందుకు అవసరమున్న నిధులు విడుదల చేయాలని అధికారులు చేసిన ప్రతిపాదనలను డిప్యూటీ సీఎం పరిశీలిస్తామని చెప్పారు. రాష్ట్రంలో సిఐఆర్ఎఫ్ నిధులతో చేపట్టే నిర్మాణాలకు భూసేకరణ నిధుల కొరత లేకుండా బడ్జెట్ లో నిధులు కేటాయించాలని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన విజ్ఞప్తికి ఆర్థిక మంత్రి అంగీకారం తెలిపారు.

ఇవే కాకుండా చేప ప్రసాదం పంపిణీ, బోనాల జాతర, వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు, సమావేశాల ఏర్పాటుకు తాత్కాలిక అవసరాల కోసం కొంత బడ్జెట్ అవసరముంటుందని, అందుకు సరిపడా నిధులు కేటాయించాలని కోమటిరెడ్డి కోరారు. అనంతరం సినిమాటోగ్రఫీ అంశంపై జరిగిన చర్చలో సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసం కేటాయించిన భూములను కాపాడలని ఉపముఖ్యమంత్రి సినిమాటోగ్రఫీ అధికారులను ఆదేశించారు. సామాజిక బాధ్యతలో భాగంగా డ్రగ్స్ వంటి మహమ్మారి వ్యసనాల వ్యతిరేఖ ప్రచారంలో సినిమా సెలెబ్రిటీలు పాల్గొనే విధంగా వారిని ఒప్పించే ప్రయత్నం చేయాలని అధికారులకు సూచించారు. చలన చిత్ర పరిశ్రమ నటీ నటులకు అందజేసేట్టు వంటి నంది అవార్డ్స్ పై క్యాబినెట్ లో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. చిన్న నిర్మాతల సినిమాలను విడుదల చేయడానికి ఎదురవుతున్న ప్రతిబంధకాలను తొలగించాలన్నారు. ఫిలిం డెవలప్మెంట్ పరిధిలో హైదరాబాద్ ఫిలింనగర్లో ఉన్న భూములు అన్యాక్రాంతం కాకుండ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సినిమా టికెట్ల కంటే థియేటర్ లో అమ్మే చిరుతిళ్లకు వందరేట్ల వసూళ్లకు పాల్పడుతున్నారని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అన్ని మెట్రో నగరాల్లో అమలవుతన్న రేట్లకంటే హైదరాబాద్ సినిమాహాల్లలో అమ్ముతున్న రేట్లు వందల శాతం ఎక్కువగా ఉన్నాయని దీనిపై తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇక ఆన్ లైన్ టికెటింగ్ కోసం వేసిన కమిటీ నివేదిక వచ్చాక నిర్ణయం తీసుకుందామని ఆయన తెలిపారు. చిత్రపురి కాలనీలో ప్లాట్ల కేటాయింపులో అవకతవకలు జరిగినట్టు ఆరోపణలున్నాయని వాటిపై తగిన సమయంలో నిర్ణయం తీసుకుందామని కోమటిరెడ్డి అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ స్పెషల్ ఛీఫ్ సెక్రెటరీ రామకృష్ణారావు, రోడ్లు భవనాల శాఖా ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, ఫైనాన్స్ జాయింట్ సెక్రటరి హరిత, డిప్యూటి సీఎం సెక్రటరి కృష్ణ భాస్కర్, ఈఎన్సీలు రవీందర్ రావు, గణపతిరెడ్డితో పాటు సీఈలు మధుసూధన్ రెడ్డి, సతీష్, మోహన్ నాయక్ తో పాటు ఐఅండ్ పీఆర్ కమీషనర్ అశోక్ రెడ్డితో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌ను బొందబెట్టుడు తర్వాత

## ముందు మీ హామీల సంగతేంటి

● తెలంగాణ తెచ్చినందుకా.. అభివృద్ధి చేసినందుకా
● లేక మిమ్మల్ని, మీ దొంగ హామీలను ప్రశ్నిస్తున్నందుకా
● సీఎం రేవంత్ రెడ్డిపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీఆర్ఎస్‌ను 100 మీటర్ల లోపల బొంద పెడ్తానన్న సీఎం రేవంత్ రెడ్డిపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విరుచుకుపడ్డారు. తెలంగాణ తెచ్చినందుకా.. తెలంగాణను అభివృద్ధి చేసినందుకా లేక మిమ్మల్ని, మీ దొంగ హామీలను ప్రశ్నిస్తున్నందుకా అని నిలదీశారు. 100 మీటర్ల లోపల బీఆర్ఎస్‌ను బొంద పెట్టే సంగతి తర్వాత చూసుకుందాం కానీ, వంద రోజుల్లో నెరవేరుస్తామన్న హామీల సంగతేంటి రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల సన్నాహక సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. రేవంత్ రెడ్డి లాంటి అహంకార నాయకులను టీఆర్ఎస్ పార్టీ తన ప్రస్థానంలో చాలామందిని చూసిందని వెల్లడించారు. మఖలో పుట్టి పుబ్బలో పోయే పార్టీ అని మీలాంటోళ్లు చాలామంది నీలిగిన్రు. అయినా రెండున్నర దశాబ్దాల పాటు నిలబడి, నీలాంటి వాళ్లను మట్టికరిపించిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీజేపీలు కలిసిపోతాయి. రేవంత్.. కాంగ్రెస్ పార్టీలో ఏక్ నాథ్ షిండేగా మారుతాడు. రేవంత్ రక్తం అంత బీజేపీదే. ఇక్కడ చోటా మోదీగా రేవంత్ రెడ్డి మారిండు. గతంలో అదానీ గురించి అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్ రెడ్డి.. ఈరోజు అదానీ కోసం వెంటపడుతున్నాడు. స్విట్జర్లాండ్‌లో రేవంత్ రెడ్డి అదానీతో అలైబలై చేసుకున్నాడు. అదానీ-రేవంత్ రెడ్డి ఒప్పందాల అసలు లొగుట్టు బయటపెట్టాలి. రాహుల్ గాంధీ ఏమో అదానీ గురించి వ్యతిరేకంగా మాట్లాడితే.. ఈ రోజు రేవంత్ రెడ్డి అదానీ కోసం అర్రులు చేస్తున్నాడు. డబుల్ ఇంజన్ అంటే అదానీ, ప్రధాని అని వ్యాఖ్యానించిన రేవంత్.. ఇప్పుడు ట్రిపుల్ ఇంజన్‌గా మారిండు.ఈ జనవరి నెల కరెంటు బిల్లులు ప్రజలు ఎవరూ కట్టవద్దు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఉచిత విద్యుత్ పథకం గృహజ్యోతి హామీని నెరవేర్చే దాకా బిల్లులు కట్టొద్దు. స్వయంగా ముఖ్యమంత్రి.. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పినట్లుగానే ఉచిత విద్యుత్ కోసం డిమాండ్ చేయాలి. కరెంటు బిల్లులు అడిగితే అధికారులకు ముఖ్యమంత్రి మాటలను చూపించాలి. సోనియా గాంధీ బిల్లు కడుతుందని ముఖ్యమంత్రి ఎన్నికల అప్పుడు చెప్పిండు. కరెంటు బిల్లు ప్రతులను సోనియా గాంధీ ఇంటికి, , 10 జన్పథ్కు పంపించాలి. హైదరాబాద్ నగరంలో ఉన్న ప్రతి ఒక్క మీటర్కి గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ అందించాలి. గృహ జ్యోతి కార్యక్రమాన్ని వెంటనే అమలు చేయాలి.. ఇందులో కిరాయి ఇండ్లలో ఉండే వాళ్లకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలి. మహాలక్ష్మి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క మహిళకు రూ.2500 వెంటనే ఇవ్వాలి. ఇచ్చిన హామీలను తప్పించుకోవడానికి కాంగ్రెస్ చూస్తే వదిలిపెట్టే పరిస్థితి లేదు. బీజేపీతో బీఆర్ఎస్కు ఏరోజు పొత్తు లేదు.. భవిష్యత్తులోనూ ఉండదు.

**సికింద్రాబాద్‌కు కిషన్ రెడ్డి ఏం చేసిండో చెప్పాలి**

కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి సికింద్రాబాద్కు గత ఐదేండ్లలో ఏం చేసిండో చెప్పాలి. కేసీఆర్ ప్రపంచంలోనే అతిపెద్ది లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కడితే, కిషన్ రెడ్డి సీతాఫల్ మండి రైల్వే స్టేషన్లో లిఫ్టను జాతికి అకింతం చేశారు. ఇదే అయన చేసిన అతిపెద్ద పని. బీఆర్ఎస్ కేసీఆర్ ఆధ్వర్యంలో 36 ఫ్లైఓర్లు కడితే.. ఉప్పల్, అంబర్పేట ఫ్లైఓవర్లు సంవత్సరాలైనా కట్టలేక చేతులెత్తేశారు. రాష్ట్రంలో బీజేపీని అడ్డుకున్నది ముమ్మాటికి బీఆర్ఎస్ పార్టీనే.అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కేవలం ఒక స్పీడ్ బ్రేకర్ మాత్రమే అని గుర్తుంచుకోవాలి. ఓడినా గెలి చినా బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ప్రజాపక్షమే.

కేవలం 50 రోజుల కాంగ్రెస్ పాలనలో ఆటో డ్రైవర్ల నుంచి మొదలుకొని అనేకమంది ఆత్మహ త్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది. రైతన్నలకు రైతుబంధు అందడం లేదు. మహిళలకు వాగ్దానం చేసిన రూ.2500 రావడం లేదు. ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చకుండా కాంగ్రెస్ పార్టీ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నది. కాంగ్రెస్ ఇచ్చింది ఆరు గ్యారెంటీలు కాదు 420 హామీలు అని ప్రజలు గుర్తుంచుకోవాలి. వివిధ డిక్లరేషన్ల పేరుతో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కాంగ్రెస్ పార్టీ అమలు చేసేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ అన్నారు.



## కళింగ కల్చరల్ హాలులో చేనేత, పట్టు వస్త్రాల ప్రదర్శన



బంజారా హిల్స్ మేజర్ న్యూస్ : గ్రామీణ హస్తకళా వికాస్ సమితి నేతృత్వంలో బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 లో ని కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన జాతీయ పట్టు వస్త్ర ప్రదర్శన టాలీవుడ్ వర్ధమాన నటి భవ్యశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతి లో సిల్క్, హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందనీ, నేటికి వాటిపై వన్నె తగ్గలేదన్నారు. నేటి తరం యువతలో కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారని అన్నారు. చేనేత కారులు ఎంతో శ్రమతో రూపొందించే హ్యాండ్ లూమ్ వస్త్ర ఉత్పత్తులను ప్రతి ఆదరిస్తూ..వినియోగించాలని, అప్పుడే వారి కష్టానికి తగ్గా ఫలితం తమ వంతుగా ఇవ్వగలమన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు తిరుపతి సతీష్ మాట్లాడుతూ, ఈ నెల 28 వ తేదీ వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 నగరాల నుండి చేనేత కారులు , చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 50 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులొ ఉన్నాయి అని అన్నారు.



# రాజకీయాలకు అతీతమైన వ్యక్తి ఎన్టీఆర్

### ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి

రాజకీయాలకు అతీతమైన వ్యక్తి ఎన్టీఆర్ : ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అనంతవురం, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఉరవకొండలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ సందర్భంగా ఉరవకొండలో బీజేపీ శ్రేణులు, ఎన్టీఆర్ అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చిందే ఎన్టీఆర్ అని అన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ నిలబెట్టారని తెలిపారు. రాజకీయాలకు అతీతమైన వ్యక్తి ఎన్టీఆర్ అని చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ ఆ రోజుల్లో తీసుకొచ్చిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలనే ఇవాళ్టికీ అన్ని రాజకీయ పార్టీలు కొనసాగిస్తున్నాయన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా ఇవాళ ఎన్టీఆర్ పేరు ఎత్తకుండా రాజకీయాలు మాట్లడలేని పరిస్థితి ఏర్పడిందని ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి పేర్కొన్నారు.

కాగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ టీడీపీ నేతలు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ చేపట్టారు. విగ్రహావిష్కరణలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సంధిరెడ్డి శ్రీనివాసులు, బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రను మింగేస్తున్న వైసీపీ మాఫియా

**● ఏజన్సీలో లేటరైట్ తవ్వకాల ముసుగులో బాక్సైట్ తవ్వకాలు ● నిత్యావసర సరుకుల ధరల పెంపుతో పేదల నడ్డి విరిచిన ప్రభుత్వమిది ● గిరిజనులకు 16 సంక్షేమ పథకాలు రద్దుచేసి మళ్ళీ జగన్ నా ఎస్టీలు అంటాడు టీడీపీ వచ్చాక గిరిజనుల సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళిక మా ప్రభుత్వం రాగానే జీవో నం.3 పునరుద్ధరణ ● చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరిన పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు ● గిరిజనుల సహజ సంపదను దోచుకునే వ్యక్తి జగన్ ● అల్లూరి జిల్లా అరకులో నిర్వహించిన రా.. కదలి రా బహిరంగ సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు**



అరకు, నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : ఎంతో ప్రత్యేకత కలిగిన అరకు కాఫీని ప్రపంచానికి పరిచయం చేయాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దావోస్కు ఇప్పటికే అరకు కాఫీ రుచి చూపించామన్నారు. అల్లూరి జిల్లా అరకులో నిర్వహించిన రా.. కదలి రా బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. టీడీపీ అరకు కాఫీని ప్రమోట్ చేస్తే వైసీపీ గంజాయిని చేస్తోందని విమర్శించారు. గిరిజనుల పొట్టకొట్టే ప్రభుత్వం వైసీపీ . నమ్మించి గొంతు కోసిన వ్యక్తి జగన్. గిరిజన ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని సంకల్పించా. నేను గతంలో ఇచ్చిన జీవో నెంబర్ 3ని ఎందుకు రద్దు చేశారో వైకాపా చెప్పాలి. సామాజిక న్యాయం చేస్తానని సీఎం గొప్పలు చెబుతున్నారు. జీవో నెంబర్ 3 రద్దు చేయడం సామాజిక న్యాయమా? మళ్లీ తెదేపా అధికారంలోకి రాగానే దానిని వునరుద్ధరిస్తాం. గిరిజనుల కోసం మేం 16 పథకాలు ప్రత్యేకంగా తీసుకొచ్చాం. వాటిని ఎందుకు రద్దు చేశారో జగన్ చెప్పాలి. గిరిజనుల పిల్లలు చదువుకోవడం ఆయనకు ఇష్టం లేదు. అందుకే ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం రద్దు చేశారు. ప్రపంచంలో ఎక్కడ చదివినా గిరిజనులకు స్కాలర్షిప్పులు ఇస్తే.. దాన్నీ తీసేశారు. నైవుణ్యం కోసం శిక్షణ కేంద్రాలు పెడితే వాటినీ ఊడగొట్టారు. గిరిపుత్రిక కల్యాణ పథకాన్నీ రద్దు చేశారు. గిరిజనులకు 50 ఏళ్లకే పింఛన్ ఇచ్చిన ఘనత టీడీపీది. గిరిజనుల సహజ సంపదను దోచుకునే వ్యక్తి జగన్ అని చంద్రబాబు మండిపడ్డారు. గిరిజన ప్రాంతంలో ఎక్కడైనా రహదారి వేశారా? సకాలంలో వైద్యం అందక పోవడంతో చిట్టంపాడుకు చెందిన గర్భిణి చనిపోయారు. మృతదేహాన్ని ఇంటికి తీసుకుపోవాలంటే అంబులెన్స్ పంపలేదు. స్కూటర్పై ఎక్కించుకొని ఇంటికి తీసుకుపోవాల్సిన పరిస్థితి. ఆయన నొక్కే బటన్ ఒకటి..బొక్కే బటన్ ఒకటి.

జగన్ దోచేది ఎక్కువ. జనాలకు ఇచ్చేది తక్కువ. విద్యుత్ ఛార్జీలు ఐదు రెట్లు పెంచేశారని చంద్రబాబు విమర్శించారు. లేటరైట్ ముసుగులో బాక్సైట్ తవ్వకాలు : ఏజన్సీ ప్రాంతంలో లేటరైట్ తవ్వకాల పేరుతో సీఎం జగన్ బాక్సైట్ తవ్వకాలు జరువుతున్నారని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. ఉత్తరాంధ్రను వైసీపీ మాఫియా మింగేసిందని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరల పెంవుతో పేదల నడ్డి విరిచిన జగన్ టీడీపీ హయాంలో గిరిజనులకు అమలు చేసిన 16 సంక్షేమ పథకాలను రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గిరిజనుల సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని హామీ ఇచ్చారు. జీవో నం.3 రద్దుపై జగన్ నోరుమెదపలేదని, తమ ప్రభుత్వం రాగానే జీవో నం.3ను వునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు. అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లాలోని అరుకులో శనివారం రా…కదలిరా బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ…. ఐదేళ్లలో గిరిజనులకు జగన్ రెడ్డి చేసిందేంటి.? అరకు ప్రకృతి రమణీయతకు, ప్రశాంతతకు నిలయం. ఎక్కడ చూసినా కాఫీ తోటలతో పచ్చని పంటలతో అందంగా ఉంటుంది.

బంగారం పండించే భూములున్నాయి.. కానీ పంటలకు గిట్టుబాటు ధరలు రాకుండా చేస్తున్నారు. అరకు కాఫీని ప్రపంచానికి పరిచయం చేయాలి..ఎన్నో కాఫీలు ఉన్నా.. అరకు కాఫీకి ప్రత్యేకత ఉంది. నేను సీఎంగా ఉన్న సమయంలో దావోస్లో కూడా అరకు కాఫీని పరిచయం చేశా. భవిష్యత్తులో అరకు కాఫీని ప్రపంచం మొత్తానికి తీసుకెళ్తాం. మనం అరకు కాఫీని ప్రమోట్ చేస్తే.. వైసీపీ గంజాయిని చేస్తోంది. అరకు కాఫీలో మంచి రుచి, గుణాలే ఇక్కడ ప్రజల్లోనూ. ఉంది. దావోస్ లో కూడా అరకు ను మనం ప్రమోట్ చేశాం. ముంబైలో అరకు కాఫీ సెంటర్ ఏర్పాటు చేస్తా. రైతులకు గిట్టుబాటు ధర ఇస్తే ఏ రైతులైనా చెప్పిన పంట వేస్తారు. గిట్టుబాటు ధర లేకుండా రైతులు పెడదారి పట్టే పరిస్థితి వచ్చింది.

యువత నిర్వీర్యం అయిపోతోంది. యువతను ప్రోత్సహిస్తే ప్రపంచాన్ని జయిస్తారు. సాంకేతికను సక్రమంగా వినియోగించుకుంటే ఏదైనా చేయవచ్చు. ఈ ప్రభుత్వం గిరిజన వ్యతిరేక, పొట్టగొట్టే ప్రభుత్వం. మీరు జగన్ ని నమ్మితే నమ్మించి గొంతు కోసి మోసం చేశారు. ఈ ప్రభుత్వం లో గిరిజనులకు ఎలాంటి న్యాయం జరగలేదు. ఒకప్పుడు గిరిజనులలో ఒక చైతన్యం తీసుకురావలని చైతన్యం అనే పేరు పెట్టి గిరిజనుల సంక్షేమనికి నాంది పలికిన పార్టీ టీడీపీ. గిరిజనుల కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి గిరిజనుల్లోనే ఉపాధ్యాయ నియామకాలను ఎన్టీఆర్ చేశారు. గిరిజనులనే నియమించాలన్న ఉద్దేశ్యంతో 2003లో జీవో నెం.3 తీసుకువచ్చా..కానీ జగన్ రెడ్డి దాన్ని రద్దు చేశారు. ఇది గిరిజనులకు అన్యాయం కాదా? గిరిజనుల పొట్టకొట్టడం కాదా? ఐదేళ్లవుతున్నా జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు. సామాజిక న్యాయమని అంబేద్కర్ విగ్రహం పెట్టి..సామాజిక న్యాయం చేస్తున్నానని జగన్ గొప్పలు చెప్పుకుంటున్నాడు. సామాజిక న్యాయం చేస్తున్నప్పుడు జీవో నెం.3 ఎందుకు రద్దు చేశావో చెప్పు? 16 సంక్షేమ పథకాలు గిరిజనులకు రద్దు : జగన్ అధికారంలోకి వచ్చాక గిరిజనులకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదు.

ప్రత్యేకంగా గిరిజనుల కోసం ప్రవేశపెట్టిన 16 పథకాలు రద్దు చేశారు. గిరిజన విద్యార్థులు చదువుకోవడం జగన్ కు ఇష్టం లేదు..అందుకే ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం రద్దు చేశారు. ఐఎఎస్, ఐపీఎస్, ఐటీలో కోచింగ్ లు ఇప్పించి గిరిజనులను ముందుకు నడిపించాం. విదేశాలలో



ఎక్కడ చదువుకోవాలన్నా స్కాలర్ షిప్ ఇచ్చాం. నైవుణ్యం కోసం శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తే జగన్ తొలగించారు. గిరిపుత్రిక కళ్యాణ పథకం, ఫుడ్ బాస్కెట్, బెస్ట్ అవెలబుల్ స్కూళ్లు రద్దు చేశారు. ట్రైకార్ ద్వారా కేంద్రం నుంచి వచ్చే రుణాలు సద్వినియోగం చేసుకోలేదు. గిరిజనులు విష జ్వరాల బారినపడకుండా ఇచ్చే దోమతెరలు కూడా రద్దు చేశాడు. పేదల ఆదాయం పెంచి ఖర్చు తగ్గించాల్సిందిపోయి రక్తం తాగుతున్నారు. గిరిజనల ఇళ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను జగన్ పట్టణ ప్రాంతాల్లో తీసేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నిబంధనలు పెట్టి కోతలు విధిస్తున్నారు. లేటరైట్ పేరుతో జగన్ బాక్సైట్ తవ్వకాలు : ఏజెన్సీలో బాక్సైజ్ ఉంది..తవ్వడానికి వీలు లేదని నేను ఆనాడో చెప్పా. ఇప్పుడు జగన్ లేటరైట్ ముసుగులో బాక్సైట్ తవ్వుతున్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు పోరాడితే వారిపై కేసులు బనాయించారు. బాక్సైట్ తవ్వకాలు చేసి దాన్ని జగన్ కంపెనీ అయిన భారతీ సిమెంట్స్ కు పంవుతున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న సహజ వనరులను జగన్, ఆయన మాఫియా దోచేస్తున్నారు. గిరిజన ప్రాంతంలో ఒక్క కి.మీ రోడ్డు వేసిన పాపాన పోలేదు. డోలీలపై గర్భిణులను తీసుకువస్తే స్థితికి తీసుకువచ్చారు.


కులం, మతం, ప్రాంతం తిండి పెట్టదు..మంచి పరిపాలన అందిస్తే పేదరికం పోతుంది. కులాలు, మతాల పేరిట మోసపోయే గిరిజనులు దీన్ని బలంగా నమ్మాలి. మిమ్మల్ని మోసం చేసేందుకు సీఎం మళ్లీ కొత్త వేశంలో వస్తాడు. నేను పెత్తందారుడుని అంటూ జగన్ కొత్తపదం పలుకుతున్నారు. 40 ఏళ్లుగా ఎన్టీఆర్, నేను మంచి పాలన అందించాలనే చూశాం. కానీ జగన్ రాజకీయాన్ని వ్యాపారంగా చేసుకొని పెద్ద ఎత్తున దోచేశారు. ప్రతి ఇంటికీ సురక్షిత నీరు : టీడీపీ అధికారంలోకి వస్తే ప్రత్యేక గ్రిడ్ ద్వారా ఇంటింటికీ సురక్షిత నీటిని అందిస్తాం. అరకు కేంద్రంగా టూరిజాన్ని ప్రమోట్ చేసి ఉపాధికి కల్పిస్తాం. పోలవరం ముంవు బాధితులను ఆదుకుంటాం. ఈ ఏజెన్సీలో ప్రతి గిరిజనున్ని పైకి తీసుకురావడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తాం. అంగన్వాడీలు 40 రోజుల ధర్నాలు చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోలేదు. అంగన్వాడీల న్యాయమైన సమస్యలు అధికారంలోకి వచ్చాక పరిష్కరిస్తాం. అరకులో వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయదుంధిబి మోగించాలన్నారు.

### ప్రపంచంలో అతి పెద్ద తాళం
# రామ మందిరానికి కానుక



అయోధ్య అయోధ్య శ్రీరాముని ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా హనుమ, రామ భక్తు లు ప్రపంచానికి తెలిసేలా తమ భక్తిని చాటుతున్నారు. ఎంత భక్తో అని కీర్తించేలా రాములోరికి భారీ కానుకలు చెల్లిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఉత్తర్ ప్రదేశ్లోని అలీఘర్ జ్వాలావురికి చెం దిన సత్యప్రకాష్ శర్మ కుటుంబ సభ్యులు ఆలయానికి 4 వందల కిలోలున్న తాళాన్ని కానుకగా ఇచ్చారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద తాళంగా గుర్తింవు పొందింది. దీని తాళం చెవి మూడు అడుగుల నాలుగు అంగుళాలు పొడవు ఉంది. ఈ తాళం చెవి బరువు 30 కిలోలు . సత్య ప్రకాష్ శర్మతోపాటు ఆయన భార్య రుక్మణి, కుమారుడు మహేష్ చంద్ కలిసి ఈ తాళాన్ని తయారు చేశారు. తాళం తయారీకి రూ.5 లక్షలు రూపాయలు ఖర్చు అయిందని రుక్మణి తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్ 17న ప్రధాని నరేంద్ర మోదీ వుట్టినరోజు సందర్భంగా సత్యప్రకాష్, అతని భార్య రుక్మణి ప్రధానిని కలిశారు. తాము స్వయంగా తయారుచేసిన ఆరు కిలోల తాళాన్ని మోదీకి బహుమతిగా అందజేశారు. అలాగే అయోధ్య రామ మందిరానికి 400 కిలోల బరువు కలిగిన భారీ తాళం తయారు చేశామని తెలిపారు. ఆలయ ప్రారంభోత్సవ సమయానికి అందజేస్తామని ఆ దంపతులు మోదీకి చెప్పారు. సత్యప్రకాష్ గత ఏడాది డిసెంబర్12 న గుండెపోటుతో మృతి చెందారు. ఆయన కోరిక తీర్చేందుకు ఈ భారీ తాళాన్ని అయోధ్యలో సమర్పించేందుకు మహామండలేశ్వర్ డాక్టర్ అన్నపూర్ణ భారతీ పూరీ మహారాజ్కు సత్యప్రకాశ్ భార్య రుక్మణి, కుమారుడు మహేష్ చంద్ అందజేశారు.

### వైద్య ఆరోగ్య రంగానికి గొడ్డలి పెట్టులాంటి
# జీవో 142 వెంటనే రద్దు చేయాలి
### వైద్య ఆరోగ్యశాఖ యూనియన్లు,అసోసియేషన్స్ డిమాండ్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వైద్య ఆరోగ్య రంగానికి గొడ్డలి పెట్టు లాంటి జీవో 142 వెంటనే రద్దు చేయాలని, వైద్య ఆరోగ్యశాఖ లోని అన్ని యూనియన్లు,క్యాడర్ ,అసోసియేషన్స్ ఏకతాటి పైకి వచ్చి గత ప్రభుత్వం పైకి ఒత్తిడి తీసుకువచ్చి తాత్కాలికంగా ఆపివేయడం జరిగిందని తెలిపింది. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లోని కోఠి లో ఉన్న, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సమక్షంలో.. ఆ కార్యాలయంలోని అన్ని ట్రేడ్ యూనియన్లు, అసోసియేషన్లు, ముక్తకంఠంతో 142 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనికి డైరెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ,యూనియన్లు అసోసియేషన్లు తెలిపిన నిర్ణయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఒకవేళ 142 జీవో రద్దు చేయని యెడల వైద్య ఆరోగ్యశాఖ లోని మొత్తం ఉద్యోగుల అభిప్రాయం మేరకు యూనియన్లు,అసోసియేషన్లు కలిసి ఫిబ్రవరి 4 వరకు చూసి, 5వ తేదీ నుండి ఆందోళన కార్యక్రమం చేపడతాం అన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య రంగాన్ని పటిష్టపరిచేందుగాను మానవ వనరులను హేతుబద్ధీకరించేందుకు గత ప్రభుత్వం విడుదల చేసిన, జీవో ఎం.ఎస్ నెంబర్ 142 లోప భూ ఇష్టంగా ఉందని 142 జీవో రద్దు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి ఈ జీవోను రద్దు చేయాలని కోరారు.

ఈ మధ్యలో కొంతమంది అధికారులు మళ్లీ ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చి ఈ జీవోను ఇంప్లిమెంటేషన్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని, నూతనంగా డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్ ఈ జీవోను అన్ని సంఘాలతో..ఈనెల 20వ తేదీన చర్చించిన తర్వాత తదుపరి గవర్నమెంట్ కు విన్నవిస్తామని వ్రాతపూర్వకముగా ఇవ్వడం జరిగిందన్నారు. మానవ వనరుల హేతుబద్ధీకరణ అనేది జనాభా ప్రాతిపదికన ప్రజలకు మెరుగైన వైద్య, ఆరోగ్య సేవలు అందించడం కోసంచేయాల్సి ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో అపార మైన అనుభవం ఉన్న, క్షేత్రస్థాయి లో పనిచేసిన వైద్య ఆరోగ్య రాష్ట్ర ఉన్నతాధికారుల నుండి ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులనుండి క్షేత్రస్థాయి సమాచారాన్ని, సలహాలు సూచనలు తీసుకోకుండ తమ ఇష్టానుసారంగా ఈ జీవోను విడుదల చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4318 పోస్టులను రద్దు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ.. దీన్ని వెంటనే రద్దు చేయాలని 142 జీవో రద్దు పోరాట కమిటీ పేర్కొంది. హేతుబద్ధీకరణ అంటే వైద్య ఆరోగ్య శాఖ కనీసం 50 సంవత్సరాల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేస్తారని అనుకుంటున్నాం. కానీ రాబోవు తరాలకు భవిష్యత్తు లేకుండా చేస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖలో 142 జీవో ద్వారా సివిల్ సర్జన్ స్పెషలిస్టులు ,రాష్ట్ర ఉన్నతాధికారి తనకు సంబంధించిన స్పెషాలిటీ డాక్టర్లను సీనియార్టీతో సంబంధం లేకుండా, జిల్లాలకు డిఎంహెచ్ఓ లుగా, ఏడిపియె హెచ్ఓ గా నియమించడం సర్వీస్ రూల్స్ కు వ్యతిరేకమని,డిప్యూటీ డిఎం, డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీసులను, టిబి సానిటోరియం ,రాష్ట్ర స్థాయి శిక్షణా కేంద్రాలు తదితర శాఖలను ఎత్తివేయడాన్ని ఖండించారు.

కొన్ని పోస్టులను అవసరం లేదని రద్దు చేయడం అప్రజాస్వామిక అన్నారు. అందరూ పని చేస్తేనే నేడు దేశంలో తెలంగాణ రాష్ట్రం వైద్య రంగంలో మూడో స్థానం లో ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ జీఓ ద్వారా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయం పటిష్ట పరిచేందుకు కొత్తగా జాయింట్ డెరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్,పరిపాలన అధికారులు, కార్యాలయ పర్యవేక్షకులు, సీనియర్ అసిస్టెంట్, తదితర పోస్టులు సృష్టించిన పాత డైరెక్టర్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ పోస్టు ను క్రియేట్ చేయలేక పోవడము లోని చిదంబర రహస్యం ఏమిటో తెలియడం లేదని వాపోతున్నారు. అంతేకాకుండా నూతన జిల్లాలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో మాత్రం నూతన పోస్టులు క్రియేట్ చేయక పోవడంతో పాటు ఉన్న పారా మెడికల్ సిబ్బంది పోస్టులను ఎత్తివేయడం, సిహెచ్ వోలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లమా ఇన్ హెల్త్ ఎడ్యుకేషన్ చేసిన హెల్త్ ఎడ్యుకేటర్లను పరిగణ లోకి తీసుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.

142 జీవో లో పేర్కొన్న అనెక్సర్స్ 4,8 ఆదారంగా పనిలో లేని ఇన్స్టిట్యూట్స్ పేరు తో రద్దు చేస్తున్నవి 123 ( పిపి యూనిట్స్)ఇది ఎంత హాస్యాస్పదమైనదంటే... టీవీవీపీ హాస్పిటల్స్ కు అనుబంధంగా ఉంటూ వుట్టిన పిల్లలకు ప్రతి రోజు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతుంది. హెల్త్ అసిస్టెంట్స్, సూపర్వైజర్ సిబ్బంది, మిగతా సిబ్బంది కనీసం 10 మంది పనిచేసే పిపి యూనిట్ ఏవిధంగా నాన్ ఫంక్షనింగ్ యూనిట్ అనేది తయారు చేసిన మహానుభావునికి తెలియాలి. 123 ఇన్స్టిట్యూట్ ను రద్దు చేయడంతో,ఈ డిపార్ట్మెంట్ కోల్పోతున్న ఉద్యోగాలు 4318 వీటిలో ముఖ్యమైనవి. ఆఫీస్ సబార్డినేట్స్ 702 ,ఎమ్మెన్వోలు -227, ఎస్ఎన్ఓ లు -56 హెల్త్ అసిస్టెంట్ మెల్స్ -447 ,తోటి, కామాటి, క్లీనర్ , వాచ్మెన్ మొదలైన నాల్గవ తరగతి పోస్ట్ లు దాదావుగా మరో 300 పైచిలుకు పోతున్నాయి.

ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, శ్యాంసుందర్, సీఐటీయూ నుండి యాద నాయక్, టిఆర్ఎస్ కెవి నుండి రాబట్టు బూస్, హెచ్ వన్ యూనియన్ నుండి సాయి రెడ్డి, మాస్ మీడియా ఆఫీసర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్, కిరణ్ వెంకటేశ్వర్లు, సిహెచ్ ఓ అసోసి నుండి నెహ్రూ చందు,తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్లను సంఘం నుండి కలిముద్దీన్, శ్రీనివాస్, డాక్టర్ల అసోసియేషన్ నుండి వినోద్, లక్ష్మణ్, జయశ్రీ ఫార్మసీ అసోసియేషన్ నుండి సుదర్శన్ గౌడ్, ప్రసాద్, డీపీఎం అసోసియేషన్ నుండి దేవ్ సింగ్, ఏఎన్ఎం హెచ్.పీ అసోసియేషన్ నుండి రామలక్ష్మి, అనసూయ, రామేశ్వరి మహాల, వేణుగోపాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ద్వారా
# బేతంచెర్లకు తాగునీరు

**● డోన్లో ఐటీఐ హాస్టల్ భవనాన్ని ప్రారంభించిన ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ● రూ.11 కోట్లతో పఫ్ రూఫ్ విధానంలో అద్భుతంగా తీర్చిదిద్దిన వసతి గృహం ● నిమిషాల్లో గమ్యం చేరేలా డోన్లో నలుమూలలా రహదారులు ● 28వ తేదీన 100 పడకల ఆస్పత్రి భవన నిర్మాణం ప్రారంభోత్సవం**



నంద్యాల జిల్లా డోన్, సూర్య బ్యూరో ప్రతినిధి : డోన్ పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణలో రూ.11కోట్లతో నిర్మించిన హాస్టల్ భవనాన్ని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రారంభించారు. పఫ్ రూఫ్ విధానంలో ఖర్చు ఎక్కువైనా భవిష్యత్ లో చెక్కు చెదరకుండా నిర్మాణం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.మామూలు శ్లాబు కన్నా 30 శాతం ఎక్కువ ఖరీదైనా ఈ విధానానికి ప్రాధాన్యతనివ్వడానికి కారణం చిన్నారులకు మంచి భవితనివ్వడమేనన్నారు. ఎండలకాలంలో ఈ రూఫ్ వల్ల మామూలు కన్నా 4-5 డిగ్రీలు తక్కువగా ఉంటుందన్నారు. మిగతా కాలాల్లో ఫ్యాన్ లతో కూడా పని ఉండదన్నారు. వురాతన ఐ.టీ.ఐ కాలేజీగా పేరున్న డోన్ ప్రభుత్వ ఐటీఐ కాలేజీని అత్యాధునిక సదుపాయాలతో ఆధునికీకరించనున్నట్లు మంత్రి ప్రకటించారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులో భాగంగా గోరుకల్లు రిజర్వాయర్ నుంచి పైప్ లైన్ ద్వారా నీటిని రప్పించి బుగ్గానిపల్లెలోని ప్లాంట్ లో శుభ్రపరచి ఈ జనవరి 29న బేతంచెర్లకు తాగునీరు అందించనున్నట్లు మంత్రి బుగ్గన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వెనుకబడిన డోన్ నియోజకవర్గాన్ని, గెలిపించిన ప్రజల్ని ముందుకు తీసుకెళ్లాలన్నదే నా సంకల్పమని మంత్రి వివరించారు.

ఒక్క ఎకరా కూడా నీటిపారుదల లేని ప్రాంతం నుంచి 10వేల ఎకరాలకు సాగునీరిచ్చేలా : నాలుగేళ్ల క్రితం వరకూ కెనాళ్లు, జలవనరుల ప్రాజెక్టులు, సాగునీరు లేని ప్రాంతం ఉమ్మడి కర్నూలు జిల్లాలో డోన్ ఒక్కటేనని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. కానీ.. ఇప్పుడు రూ.224 కోట్ల ఖర్చుతో హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టును పూర్తి చేసి తద్వారా డోన్ నియోజకవర్గంలో 36 చెరువులు నింపి 10వేల ఎకరాలకు సాగునీరందించగలిగామని మంత్రి బుగ్గన వునరుద్ఘాటించారు. బేతంచెర్ల,డోన్, ప్యాపిలిలో చిన్నారులు విద్యలో రాణించాలని నియోజకవర్గ వ్యాప్తంగా రూ.100 కోట్లపైన ఖర్చుపెట్టి స్కూళ్లు, కాలేజీలు నిర్మించినట్లు మంత్రి స్పష్టం చేశారు. విద్యకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు. అమ్మఒడి, విదేశీ విద్యాదీవెన, గోరుముద్ద, ఫీజు రీయింబర్స్ మెంట్, విద్యాకానుక పథకాలే అందుకు నిదర్శనమన్నారు.

చదువంటే ఇంజనీరింగ్ మాత్రమే కాదు..అత్యున్నత ఉపాధి అవకాశాలు కల్పించే కోర్సులు ఎన్నో ఉన్నాయని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. ప్రాథమిక అంశాలను నేర్చుకుని, అలవర్చుకుని చదవడమే అసలైన చదువుగా ఆయన అభివర్ణించారు. భవిష్యత్ లో యువత, చిన్నారులకు వాటి ప్రాముఖ్యత తెలియాలనే ప్రభుత్వ భవన నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామన్నారు. మరో 3 నెలల్లో డోన్ ప్రభుత్వ ఐటీఐ కాలేజీలో విశ్వవిద్యాలయం స్థాయి వనరులను ఏర్పాటు చేస్తామన్నారు. ఐటీఐ విద్యార్థులకు కియా సహకారంతో నైవుణ్యం కూడా అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. కొత్త భవన నిర్మాణం చేపట్టేదాకా రాబోయే రెండు మూడేళ్లు ఏళ్ల వరకూ ఐటీఐ కళాశాల ప్రాంగణంలోనే కేంద్రీయ విశ్వవిద్యాలయం తరగతులను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 11 ఎకరాల విస్తీర్ణంలో వెంకటావురం రోడ్డులోని పేరంటాలమ్మ గుడి దగ్గర కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి బుగ్గన తెలిపారు. తాత్కాలిక భవనం, తరగతుల నిర్వహణకు అవసరమైన వసతులన్నీ చూసి కేంద్ర అధికారి కేంద్రీయ విద్యాలయానికి కావలసిన అన్ని వనరులన్నీ డోన్ లో ఉన్నాయంటూ గట్టిగా ప్రతిపాదన రాసి పంపించిన లేఖను ఆర్థిక మంత్రి చదివి



వినిపించారు. రూ.351 కోట్లతో వాటర్ గ్రిడ్ ద్వారా ఈ నెల 29న బేతంచెర్లకు తాగునీరు : అనుకున్నవి అనుకున్నట్లు జరిగితే రూ.351 కోట్లతో వాటర్ గ్రిడ్ ద్వారా ఈ నెల 29న బేతంచెర్లకు శుద్ధమైన తాగునీరు అందించనున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రకటించారు. మోడల్ నియోజకవర్గంగా డోన్ ను తీర్చిదిద్దుతానన్న ముఖ్యమంత్రి హామీ వల్లే ఈ అభివృద్ధి అంతా సాధ్యమైందని ఆయన మరోసారి చెప్పారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, డోన్ ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, వైసీపీ డోన్ మండల అధ్యక్షులు మల్లెంపల్లి రామచందదు, డోన్ మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విద్యాశాఖలో మారని తీరు

**● సర్కారు మారినా తీరు మారని అధికార యంత్రాంగం ● ఒకే పోస్టుకు ముగ్గురికి ప్రమోషన్లు ● ఇప్పటికే సాంకేతిక శాఖపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు ● భగ్గుమన్న తెలంగాణ టీచింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ● తరీఖ మారాలంటూ ప్రభుత్వ దృష్టికి తెచ్చిన అధ్యక్షుడు ఆయనాల కృష్ణారావు ● తగిన చర్యలకు సానుకూలంగా స్పందించిన సాంకేతిక విద్యాశాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్: కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలోని సాంకేతిక విద్యా శాఖలో అవకతవకలకు అంతులేకుండా పోతున్నది. అధికార యంత్రాంగానికి చట్టం అంటే నిర్లక్ష్య ధోరణి ఏర్పడింది. గత ప్రభుత్వ హయాంలో సాంకేతిక విద్యాశాఖలో లెక్కకు మిక్కిలి ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ పరిణామాల నేపథ్యంలో పలువురిపై వేటు పడింది. మరికొందరు ఇంకా సాంకేతిక విద్య శాఖలోనే ఆయా స్థానాలలో పాతుకుపోయి ఉన్నారు. ఉన్నత స్థానాలలో ఉన్న అధికారులు కూడా అక్రమాలకు తెర లేవుతున్నారు. ఇప్పటికే అనేక ఆరోపణలు ఉన్న సాంకేతిక విద్యాశాఖలో మరొక లీల వెలుగులోకి వచ్చింది. సాంకేతిక విద్యాశాఖలో ఒకే ఒక్క ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ పోస్టు ఖాళీగా ఉంది. అయినప్పటికీ ఆ పోస్టులో ముగ్గురికి ప్రమోషన్ ఇచ్చి కొనసాగిస్తుండటం అనేక అనుమానాలకు తావిస్తున్నది. ఈ విధానము నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటున్నారు.

ఇదే విషయమై ఉద్యోగ వర్గాలు కూడా భగ్గుమంటున్నాయి. ఒక్క పోస్టు ఖాళీగా ఉన్న సందర్భంలో ముగ్గురికి ప్రమోషన్ ఇచ్చి కొనసాగించాల్సిన పరిస్థితులు ఏమి ఉన్నాయని వారు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా మరో మాయాజాలం ఏమిటంటే, ప్రభుత్వ అనుమతి లేకుండా సాంకేతిక విద్యా మండలి లో సీనియారిటీ పాటించకుండా డిప్యూటేషన్లు ఇవ్వడం కూడా వివాదాస్పదమవుతుంది. ఇది నిబంధనలకు విరుద్ధమనే వాదన కూడా లేకపోలేదు. అనుమతి లేకుండా ఇస్తున్న డిప్యూటేషన్లను సాధించి సీనియార్టీ ప్రకారం న అందరికీ అవకాశం కల్పించాలని ప్రధానమైన డిమాండ్ గా మారింది. ఈ ఆరోపణలే కాకుండా గత ప్రభుత్వ హయాంలో కూడా జరిగిన అనేక అవకతవకలపై ప్రాధాన్యత ప్రాతిపదికన విచారణ జరిపించాలని ఉద్యోగ వర్గాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

**ప్రిన్సిపల్ సెక్రెటరీ సానుకూల స్పందన**

ఇదిలా ఉండగా సాంకేతిక విద్యాశాఖలో ఒక పోస్టుకు గాను ముగ్గురికి పదోన్నతి కల్పించిన విషయం సాంకేతిక విద్యాశాఖ కు చెందిన ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం దృష్టికి తెలంగాణ టీచింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆయనాల కృష్ణారావు తీసుకువచ్చారు. లిఖితపూర్వకంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ కి తగిన చర్యల నిమిత్తం వినతి పత్రాన్ని సమర్పించారు.





# తరతరాల సయోధ్య

# అయోధ్య

## దివ్య భవ్య రామ పథం

## రేపు భక్తి పూర్వక ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం

## ప్రధాని మోడీ చేతుల మీదుగా రామాలయ ప్రారంభం

**22 జనవరి 2024 ఉషోదయ భానుడి కిరణాలు తొంగి చూస్తున్న శుభ వేళ సూర్యవంశ అయోధ్య శ్రీ రాముడిని దివ్యమైన, భవ్యమైన గర్భగుడిలో భక్తిపూర్వక ప్రాణ ప్రతిష్ట, ప్రారంభోత్సవం చేయడానికి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రానున్న విషయం భారతీయులకు అందరికీ పరమానందాల్ని తోడ్కొని వస్తున్నది. దేశ స్వాతంత్ర్యానంతరం నిర్మించిన అత్యద్భుతమైన అతి పెద్ద మందిరంగా శ్రీరాముడి జన్మ స్థలం అయోధ్యలో భరతవంశాకురం రామయ్య కొలువు తీరనున్నారనే వార్త హిందూ బంధువులతో పాటు అందరినీ పులకరింపులకు గురిచేస్తున్నది. మరిన్ని వివరాలలోకి వెళితే....**


ప్రతి ప్రదేశం... దేవాలయం సనాతన సాంప్రదాయ ఆచార వ్యవహారాలను తరతరాలుగా జీవ నదిలా ప్రవహింప జేస్తున్నాయి. ఆధ్యాత్మిక పరిమళాలనద్దుతున్నాయి. భారతదేశమంటే దేవతలు 'మనుషులు'గా నడయాడి అనేక జీవన సూత్రాలను, జీవిత సంప్రదాయాలను వేల సంవత్సరాలుగా జాతికందిస్తున్నాయి... సుసంపన్న చేస్తున్నాయి. ప్రపంచ దేశాలలో లేని ఓ ఆధ్యాత్మిక పరంపర భారతీయ ఆత్మకు మాత్రమే సొంతం. అనుసృతమైన వేద ఉపనిషత్తు సారాంశాల జనజీవన స్రవంతిలో మిళితమై ఉన్నాయి. వాటిని కాపాడుకొనే క్రమంలో 'కుంభమేళాలు' ప్రసిద్ధి దేవాలయాల నిర్మాణాలు... పునర్నిర్మానాలు వంటివి జరుగుతున్నాయి. వీటి వెనుక ఓ రాజకీయ కోణంను విశ్లేషించే వర్గం వారున్నారు. ప్రజాస్వామ్యయుత దేశంలో ఇది తప్పదు. కానీ... ఎన్నెన్నో సమస్యలు, సంఘటనలను ప్రభుత్వాలతో సమ్మేళనమైన వర్తమానములో ప్రతి చిన్న 'అంశాన్ని' తమ రాజకీయ స్వప్రయోజనాల కోసం ఓ పనిముట్టుగా వాడుకునే పార్టీలు ఉన్నాయి. ఆధ్యాత్మిక సాంప్రదాయాలు, దేవాలయాలు.. వాటి చుట్టూ ఉన్న అనేకానేక ప్రాంతాలు కొన్ని వేల సంవత్సరాలుగా జాతి పునర్జీవనానికి ర్జీవన నీకి నిరంతరం ప్రేరణత్మకమైన కథనాలను అందిస్తున్నాయి చరిత్ర వేద సాహిత్యం వంటివి వీటిని వివరిస్తున్నాయి. కాశీ అయోధ్య ద్వారక, చతుర్ధామాలు వంటివి ఈ కోవలోకనే ఈ కోవలోకే వస్తాయి.

ఈనెల 22వ తేదీ చరిత్రలో నిలిచిపోయే రోజు. ఆ రోజున అయోధ్యలోని రామాలయ ప్రతిష్ట జరుగుతున్న పవిత్రమైన పుణ్య రోజు ప్రపంచమంతా ఆ రోజు కోసం వేయి కన్నులతో ఎదురుచూస్తోంది దేశమంతా పండగ వాతావరణం నెలకొంది. రాముడు దేవుడు కాదు .తనలో ఒక్కటనేది నేటికీ ప్రజలు విశ్వసిస్తారు. ఆయన పడుకున్న వ్యక్తి సూత్రాలు కుటుంబిక విలువలు ఇతిహాసిక కథనాలు నిత్య సత్యాలు నిరంతర జీవన చలన సూత్రాలు వీటిని కాదన్న వారు సైతం వాటిని అనుసరిస్తారు అనుసరిస్తున్నారు ధర్మానికి నిలువెత్తు విగ్రహంగా నిలిచిన రాముడు భావం నుంచి సందేశాత్మక ప్రబోధాత్మకమైన జీవితాన్ని గడిపిన శ్రీ రామునికి కొన్ని వందల సంవత్సరాల తరువాత శరన్ వంటి న్యాయమూర్తి న్యాయమూర్తి వాదులు భక్తి ప్రభతమైన న్యాయపోరాటం వలన ఓ సమాజ సందేశం ఆవిష్కృతమైంది కొన్ని కోట్ల భారతీయుల హృదయం ఆనంద పరంగా మారుతున్న ఇది మాటలకందని సంతోషకర సమయం మనసు పరిమళించిన శుభ సందర్భం.

### 1528 నుంచి 2024 వరకు అయోధ్య ప్రస్థానం.. వివాదం నుంచి ఆలయ ప్రాణప్రతిష్ఠ!

500 ఏళ్ల హిందువుల కల నెరవేరేందుకు కొన్ని గంటలు మాత్రమే ఉంది. ఈ అద్భుత ఘట్టం కోసం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది హిందువులు ఎదురుచూస్తున్నారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం వందల ఏళ్ల నుంచి ఎన్నో పోరాటాలు జరిగాయి. అయితే అయోధ్యలో బాబ్రీ మసీదు నిర్మాణం నుంచి కూల్చివేత.. ఆ తర్వాత రామ మందిర నిర్మాణం పూర్తయ్యేవరకు అసలు ఏం జరిగింది అనేది తెలుసుకుందాం.

కోట్లాది మంది భారతీయుల కల అయిన అయోధ్య రామ మందిర నిర్మాణం పూర్తి చేసుకుంది. త్వరలోనే అయోధ్యలో రామ్ లల్లా ప్రాణప్రతిష్ఠ జరగనుంది. ఈ నేపథ్యంలోనే అయోధ్య ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. అయితే 1528 లో ప్రారంభమైన అయోధ్య రామ మందిర వివాదం.. 2019 లో సుప్రీం కోర్టు తీర్పుతో ముగిసింది. ఈ క్రమంలోనే అసలు 1528 లో వివాదం ఎలా



మొదలైంది. అప్పటి నుంచి ఎలా ముందుకు సాగింది. అసలు అప్పటి నుంచి ఎలా వివాదం సాగింది. దేశంలోని అన్ని రామ మందిరాలతో పోలిస్తే.. అయోధ్య రామాలయం చాలా ప్రత్యేకం. ఎందుకంటే రాముడి జన్మభూమిగా భావించే చోట.. రామ మందిరాన్ని నిర్మించడం కోసం ఎన్నో పోరాటాలు జరిగాయి. మరెన్నో వివాదాలు అయోధ్యను చుట్టుముట్టాయి. మొఘలుల పరిపాలన కాలంలో 1528 లో అయోధ్యలో బాబ్రీ మసీదు నిర్మాణానికి.. అప్పటి చక్రవర్తి బాబర్ పాలనలో కమాండర్‌గా ఉన్న మీర్ బఖీ ఆదేశాలు జారీ చేశారు. అయితే బాబ్రీ మసీదు నిర్మించిన చోటే.. శ్రీరాముడి జన్మస్థలం అని చెబుతూ ఉంటారు. అయితే 1843 నుంచి 1949 వరకు మసీదు చుట్టూ అనేక వివాదాలు నెలకొన్నాయి. మతపరంగా కూడా ఎన్నో ఘర్షణలు కూడా చోటు చేసుకున్నాయి. 1853, 1859 లో ఘర్షణలు తార స్థాయికి చేరాయి. దీంతో అప్పుడు ఉన్న బ్రిటీష్ ప్రభుత్వం.. అయోధ్యలో ఉన్న వివాదాస్పద భూమి చుట్టూ కంచె లు ఏర్పాటు చేసింది. మసీదు లోపలి భాగంలో ముస్లింలు, బయటి భాగంలో హిందువులు ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతులు ఇచ్చింది. ఇక భారత దేశానికి స్వాతంత్ర్యం తర్వాత 1949 సెప్టెంబర్ 23 వ తేదీన అయోధ్య వివాదం మరోసారి తారస్థాయికి చేరింది. మసీదు లోపల శ్రీరాముడి విగ్రహాలను గుర్తించినట్లు హిందువులు చెప్పడం.. అప్పట్లో సంచలనంగా మారింది. శ్రీరాముడే సాక్షాత్కరించాడని హిందువులు ప్రచారం చేశారు. అప్పుడు మత ఘర్షణలు జరుగుతాయేమో అన్న భావనతో.. మసీదు లోపలి నుంచి విగ్రహాలను తొలగించాలని అప్పటి ఉత్తర్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మతపరమైన మనోభావాలు దెబ్బతింటే ఏర్పడే హింసను నియంత్రించడం కష్టమంటూ.. రాముడి విగ్రహాలను మసీదు లోపల నుంచి తీయలేమని అప్పటి జిల్లా మెజిస్ట్రేట్ కే.కే. నాయర్ చెప్పారు. ఇక 1950 లో ఫరీదాబాద్ సివిల్ కోర్టులో 2 పిటిషన్లు దాఖలయ్యాయి. వివాదాస్పద భూమిలో రాముడికి పూజలు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఆయా వ్యాజ్యాల్లో పిటిషనర్లు పేర్కొన్నారు. 1961 లో మసీదులోని విగ్రహాలు తొలగించి.. వివాదాస్పద భూమిని తమకు అప్పగించాలని కోరుతూ.. ఉత్తర్రప్రదేశ్ సున్నీ వక్ఫ్ బోర్డు కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. 1986 లో ఉమేశ్ చంద్ర పాండే వేసిన పిటిషన్ ఆధారంగా.. వివాదాస్పద భూమికి ఉన్న తాళాలను తీసేసి.. హిందువులు ప్రార్థనలు చేసుకోవచ్చని తెలిపారు. ఫిబ్రవరి 1 వ తేదీన ఫరీదాబాద్ జిల్లా జడ్జి కే.ఎం. పాండే అనుమతులు ఇచ్చారు.

ఇక అయోధ్య రామ జన్మభూమి స్థలం, బాబ్రీ మసీదు వివాదంలో అతిపెద్ద ఘటన 1992 డిసెంబర్ 6 వ తేదీన చోటు చేసుకుంది. విశ్వ హిందు పరిషద్, శివసేన కార్యకర్తలు.. వివాదాస్పద భూమిలోకి చొచ్చుకెళ్లి.. వివాదాస్పద ప్రాంగణంలోని బాబ్రీ మసీదు కట్టడాన్ని ధ్వంసం చేశారు. ఆ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఆ తర్వాత దేశవ్యాప్తంగా అనేక చోట్ల మత ఘర్షణలు చోటు చేసుకోగా వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక ఆ ఘటన తర్వాత 2002 లో హిందూ కార్యకర్తలే లక్ష్యంగా గుజరాత్లో గోద్రా అల్లర్లు జరిగాయి. అనంతరం నెలకొన్న హింసాత్మక ఘటనల్లో 2 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత 2010 లో వివాదాస్పద భూమిని 3 భాగాలుగా విభజిస్తూ అలహాబాద్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. సున్నీ వక్ఫ్ బోర్డు, రామ్ లల్లా విరాజ్మాన్, నిర్మోహి అఖారాలకు పంచుతూ నిర్ణయం తీసుకుంది. దీన్ని సుప్రీం కోర్టులో సవాల్ చేయగా.. అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై 2011 లో సుప్రీంకోర్టు స్టే విధించింది. ఇక 2011 నుంచి 2016 వరకు అయోధ్య వివాదం చుట్టూ సుప్రీం కోర్టులో అనేకమార్లు విచారణ జరిగింది. చివరగా 2017 లో ఔట్ ఆఫ్ కోర్ట్ సెటిల్మెంట్ కోసం సుప్రీంకోర్టు పిలుపునిచ్చింది. అదే సమయంలో అనేక మంది రాజకీయ నేతలపై క్రిమినల్ అభియోగాలు మోపింది. మధ్యవర్తిత్వంతో అయోధ్య వివాదాస్పద భూమికి పరిష్కారం కోసం 8 వారాల గడువు ఇస్తున్నట్టు 2019 మార్చి 8 వ తేదీన సుప్రీంకోర్టు ప్రకటించింది. అయితే ఈ మధ్యవర్తిత్వం ద్వారా ఎలాంటి పరిష్కారం లభించలేదని.. 2019 ఆగస్ట్ 2 వ తేదీన.. సుప్రీంకోర్టుకు మీడియేషన్ ప్యానెల్ నివేదికను అందించింది. దీంతో అప్పటి నుంచి అయోధ్య బాబ్రీ మసీదు వివాదంపై సుప్రీంకోర్టు రోజువారీ విచారణ చేపట్టింది. 2019 ఆగస్టు 16 వ తేదీన అయోధ్య వివాదంపై తీర్పును రిజర్వ్లో ఉంచింది. 2019 నవంబర్ 9 వ తేదీన ఐదుగురు సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. అయోధ్య వివాదాస్పద భూమిపై చారిత్రక తీర్పును వెలువరించింది. 2.77 ఎకరాల వివాదాస్పద భూమిని రామ మందిర నిర్మాణానికి అప్పగిస్తూ సంచలన తీర్పును ఇచ్చింది. మరో 5 ఎకరాలను మసీదు నిర్మాణానికి కేటాయించింది. ఆ తీర్పుతో దేశవ్యాప్తంగా హిందువులు సంబరాలు చేసుకున్నారు. 2020 మార్చి 25 వ తేదీన.. 28 ఏళ్ల పాటు టెంట్లో ఉన్న రామ్ లల్లా విగ్రహాన్ని ఫైబర్ టెంపుల్లోకి తరలించారు. 2020 ఆగస్ట్ 5 వ తేదీన.. అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. 2024 జనవరి నాటికి రామ మందిర ప్రారంభోత్సవానికి శరవేగంగా పనులు జరిగాయి. వేలాది మందికి ఆహ్వాన పత్రికలు అందాయి. ఈ క్రమంలోనే జనవరి 22 వ తేదీన అయోధ్యలో అంగరంగ వైభవంగా.. శ్రీ రామ మందిర ప్రారంభోత్సవం జరగనుంది.

**– బి. గౌరీ శంకర్, 9492858395**

## ప్రపంచంలోనే 3వ అతి పెద్ద హిందూ దేవాలయం:



ప్రపంచంలోనే 3వ అతి పెద్ద (భారత్‌లో అత్యంత పెద్ద) హిందూ దేవాలయంగా నిలుస్తున్న అయోధ్య మందిరాన్ని 'శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్' ఆధ్వర్యంలో 'ఎల్ అండ్ టీ'తో పాటు 'టాటా కన్సల్టెన్సీ' సంస్థలు చేపట్టిన అయోధ్య రాముడి ఆలయం 54,700 చదరపు అడుగుల విస్తీర్ణంలో 2.7 ఎకరాల్లో నిర్మించడం, 70 ఎకరాల ప్రాంగణం కోట్లాది హిందు భక్తులకు ఆహ్వానం పలకనుంది. భవ్య ఆలయ నిర్మాణానికి 4 లక్షల ఘనపు అడుగుల అరుదైన రాజస్థానీ పింక్ మార్బుల్ బన్సీ పహార్‌పూర్ శిలలను వినియోగించారు. అయోధ్య రాముడు కొలువుండే మందిరం 360 అడుగుల పొడవు, 235 అడుగుల వెడల్పు, 161 అడుగుల ఎత్తు ఉండేట్లు నిర్మించారు. చీఫ్ ఆర్కిటెక్ట్ చంద్రకాంత్ భాయి సోంపురా సలహాలతో 'నగర శైలి'లో వాస్తు సూత్రాలకు లోబడి రామమందిరా నిర్మించారు.

## దేవాలయ ప్రత్యేకతలు



తూర్పు ప్రధాన ద్వార గోపురం ఆహ్వానం పలుకగా అష్టభుజాకృతిలో ఉన్న ఆలయంలోని గోడలు రాముడి జన్మ విశేషాల చిత్రాలతో అబ్బురపరచనున్నాయి. ఐదు గోపురాలతో పాటు 161 అడుగుల ఒక టవర్‌తో 3 అంతస్థుల్లో నిర్మించిన ఆలయ గర్భ గుడిలో కొలువైన రామయ్యపై సూర్య కిరణాలు సోకనుండడం పరమాద్భుతమైన అంశంగా తోస్తున్నది. గృహ మందిరం, కీర్తన మందిరం, నృత్య మందిరం, రంగ్ మందిరం, రెండు ప్రధాన మండపాలు కూడా ఆలయంలో నిర్మించారు. రామమందిరంలో పురాతన శ్రీరాముడి విగ్రహంతో పాటు పెద్ద సైజ్‌లో ఉన్న రాముడి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఆలయంలో రూ: 21 లక్షలు వెచ్చించి 6 అడుగుల ఎత్తు, 5 అడుగుల వెడల్పు ఉన్న 2,100 కిలోల బరువైన గుడి గంటను తయారు చేశారు. శతాబ్దాల పాటు పూజలందుకోనున్న ఆలయ నిర్మాణానికి మహారాష్ట్ర చంద్రాపూర్ నుంచి సేకరించిన టేకు కర్రలతో ఆలయ ద్వారాలు తయారు చేశారు.

## వెయ్యేండ్లకు పైగా భక్తులకు అందుబాటులో



వెయ్యేండ్లకు పైగా జీవితకాలం కలిగిన ఆలయంలో ప్రతి రోజు లక్ష వరకు భక్త కోటి దర్శనం చేసుకోనున్నారు. రామ మందిర నిర్మాణంలో ఎలాంటి ఐరన్, స్టీల్ వాడకపోవడం ఓ విశేషం. భక్తుల సౌకర్యార్థం అత్యాధునిక శ్రీరామ్ విమానాశ్రయం, రైల్వే స్టేషన్, జాతీయ రోడ్డు మార్గాలు నిర్మించారు. యూపీ రాష్ట్రానికే ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్న రామ మందిరం భారతీయ హృదయ స్పందనగా, పరమత సహనానికి చిహ్నంగా, శాంతియుత సహజీవన సూత్రాలను బోధించే ఆధ్యాత్మిక కేంద్రంగా, సనాతన భారతీయత ప్రతిబింబించే పుణ్య స్థలంగా, హిందూ ధర్మ ప్రచార వేదికగా నిలువనుండడం ఆనందదాయకం. 24 జనవరి 2024 నుంచి భక్తుల సందర్శనకు మందిరం సిద్ధంగా ఉంది. శ్రీరాముడిని కనులారా దర్శించుకొని, మనసులో నింపుకొని, రాముడి బోధనలను ఆచరిస్తూ హిందుత్వ సుగంధాలను విశ్వ వ్యాపితం చేద్దాం



## డైలమా వద్దు! టీ20 ప్రపంచ కప్ జట్టులో వారిద్దరినీ ఆడించండి

ఈ ఏడాది జూన్‌లో ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ జట్టు కూర్పుపై టీమిండియా సెలక్టర్లు మల్లగుల్లాలు పడుతున్న వేళ మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా కీలక సూచన చేశాడు. ఆల్‌రౌండర్లు శివందూబే, హార్దిక్ పాండ్యా ఇద్దరినీ జట్టులోకి తీసుకోవాలని సూచించాడు. దూబేలో తనకు టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ కనిపిస్తున్నాడని, బౌలర్లను అతడు ఎదుర్కొనే తీరు యువీలానే ఉందని పేర్కొన్నాడు. 30 ఏళ్ల దూబే.. లోయర్ ఆర్డర్‌లో చక్కగా పనికొస్తాడని చెప్పాడు. ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో దూబేను ముందుగా క్రీజులోకి పంపి తప్పు చేశారని, అతడిని పంపడానికి ముందు సంజు శాంసన్‌ను కానీ, రింకు సింగ్‌ను కానీ క్రీజులోకి పంపితే బాగుండేదని అభిప్రాయపడ్డాడు. ఎందుకంటే అతడు ఇన్నింగ్స్‌ను నిర్మించలేకున్నా ఎదురుదాడికి దిగుతాడని చెప్పుకొచ్చాడు.

అతడిలో తనకు యువరాజ్‌సింగ్ కనిపిస్తున్నాడని పేర్కొన్నాడు. కాబట్టి అతడిని డౌన్‌లో పంపడమే మేలని ఆకాశ్ చోప్రా తన యూట్యూబ్ చానల్‌లో వివరించాడు.

ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన తొలి రెండు మ్యాచుల్లో దూబే సిక్సర్లు బాదిన విధానం, అతడి బ్యాటింగ్ పవర్ చూసి టీ20 ప్రపంచకప్‌లో హార్దిక్‌ను పక్కన పెట్టి దూబేను తీసుకోవాలని చాలామంది చెబుతున్నారని, కానీ జట్టులో వారిద్దరూ ఉండాలని చోప్రా పేర్కొన్నాడు.

ఆఫ్ఘనిస్థాన్‌తో సిరీస్‌లో మూడు మ్యాచుల్లో దూబే 124 పరుగులు చేసి రెండు వికెట్లు తీసుకున్నాడు.

## బంగ్లాదేశ్‌పై ఓ మోస్తరు

# స్కోరు చేసిన భారత కుర్రాళ్లు

- దక్షిణాఫ్రికాలో అండర్-19 వరల్డ్ కప్
- జనవరి 19న ప్రారంభం
- నేడు భారత్ వర్సెస్ బంగ్లాదేశ్
- టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్
- నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 251 పరుగులు చేసిన భారత్

దక్షిణాఫ్రికాలో జనవరి 19 నుంచి అండర్-19 వరల్డ్ కప్ జరుగుతోంది. ఇవాళ భారత్, బంగ్లాదేశ్ జట్లు తలపడుతున్నాయి. బ్లూంఫోంటీన్ లో జరుగుతున్న ఈ పోరులో బంగ్లాదేశ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది.

టాస్ ఓడి మొదట బ్యాటింగ్ కు దిగిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 251 పరుగులు చేసింది. ఓపెనర్ ఆదర్శ్ సింగ్ (76), కెప్టెన్ ఉదయ్ సహారన్ (64) అర్ధసెంచరీలతో మెరిశారు. ప్రియాన్షు మోలియా 23, తెలుగుతేజం ఆరవెల్లి అవనీశ్ రావు 23, సచిన్ దాస్ 26 పరుగులు చేశారు. బంగ్లాదేశ్ లెఫ్టార్మ్ మీడియం పేస్ బౌలర్ మారుఫ్ మ్రిధా 5 వికెట్లు తీశాడు.



## విరాట్ కోహ్లీని మానసికంగా

# దెబ్బ తీయాలి



- అలా చేస్తేనే తొందరగా ఔట్ చేయొచ్చు..
- ఇంగ్లండ్ మాజీ స్పిన్నర్ మాంటీ పనేసర్ సూచన

భారత్‌ను ఓడించాలంటే విరాట్ కోహ్లీ )ని నిలకడగా ఆడనివ్వకూడదని మాజీ స్పిన్నర్ మాంటీ పనేసర్ ఇంగ్లాండ్ ఆటగాళ్లకు సూచించాడు. భారత్-ఇంగ్లాండ్ మధ్య టెస్టు సిరీస్ మరో 5 రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో తమ దేశ ఆటగాళ్లకు పనేసర్ పలు కీలక సూచనలు చేశాడు. కోహ్లీని స్లెడ్జింగ్ చేయాలి. అప్పుడు ఆటపై ఏకాగ్రత కోల్పోయి త్వరగా పెవిలియన్ చేరతాడు అని ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్‌కు సూచించాడు.

కోహ్లీ, అండర్సన్‌లే ప్రధాన ఆకర్షణ

ఈ టెస్టు సిరీస్‌లో విరాట్ కోహ్లీ, జేమ్స్ అండర్సన్‌ల మధ్య పోటీ ఆసక్తికరంగా ఉండనుంది. యాషెస్ సిరీస్ తర్వాత స్టువర్ట్ బ్రాడ్ రిటైర్‌మెంట్‌తో జట్టులో అండర్సన్ స్థానం సుస్థిరమైంది. టెస్టుల్లో అతడు కోహ్లీని 7సార్లు ఔట్ చేశాడు. అండర్సన్ బౌలింగ్‌లో టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్ కోహ్లీనే. ఇంగ్లాండ్‌పై 28 టెస్టుల్లో 1991 పరుగులు, 5 శతకాలు సాధించాడు.

## షోయబ్ మాలిక్‌తో విడాకులపై సానియా మీర్జా తండ్రి ఏమన్నారంటే...!

భారత టెన్నిస్ తార సానియా మీర్జా గతంలో పాకిస్థాన్ క్రికెటర్ షోయబ్ మాలిక్‌ను పెళ్లి చేసుకున్నప్పుడు ఎంత చర్చ జరిగిందో, ఇప్పుడు అంతకంటే ఎక్కువ చర్చ జరుగుతోంది. సానియా, షోయబ్ మాలిక్ విడాకులు తీసుకున్నారన్న వార్తలు రావడమే అందుకు కారణం. షోయబ్ మాలిక్, పాక్ నటి సనా జావెద్‌ను పెళ్లాడినట్టు సోషల్ మీడియాలో ఫొటోలు సందడి చేస్తున్నాయి.

## కోహ్లీ మరో 545 పరుగులు చేస్తే చాలు..

# సచిన్ రికార్డ్ బ్రేక్..!

భారత దేశ క్రికెట్ లోనే కాదు, ప్రపంచ క్రికెట్ లో ఎన్నో రికార్డులను సచిన్ టెండుల్కర్ నెలకొల్పాడు. సచిన్ రిటైర్ అయి 10 ఏళ్లు దాటింది. ఇప్పటి వరకు తను స్థాపించిన చాలా రికార్డులను విరాట్ కోహ్లీ నెమ్మదిగా సమం చేస్తూ, కొన్నింటిని దాటుకుంటూ వెళుతున్నాడు. వాటిలో మరొకటి కోహ్లీ ముందుంది.

ఇంగ్లాండ్-ఇండియా మధ్య జరిగిన టెస్ట్ మ్యాచ్ ల్లో సచిన్ టెండుల్కర్ 53 ఇన్నింగ్సుల్లో 2535 పరుగులు చేశాడు. ఇప్పుడు ఈ రికార్డుపై టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కన్నేశాడు. తనిప్పటి వరకు ఇంగ్లాండ్ పై 50 ఇన్నింగ్సు ఆడి, 1991 పరుగులు చేశాడు. జనవరి 25 నుంచి జరగనున్న ఇంగ్లాండ్ తో ఐదు మ్యాచుల టెస్టు సిరీస్‌లో కోహ్లీ మరో 545 రన్స్ చేస్తే చాలు.. సచిన్ టెండూల్కర్ రికార్డును బ్రేక్ చేసే అవకాశం ఉంది.

ఐదు టెస్టుల్లో మొత్తం 10 ఇన్నింగ్స్ లో తను ఉన్న ఫామ్ కి అది సాధ్యమేనని అంటున్నారు. అలాగే సెంచరీల సంఖ్య కూడా పెంచుకోవాలని అభిమానులు కోరుతున్నారు. ఇప్పటికి టెస్టుల్లో 29, వన్డేల్లో 50, టీ 20లో 1 సెంచరీ మొత్తం 80 ఉన్నాయి. ఈ టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ లో ఎన్ని ఎక్కువ సెంచరీలు చేయగలిగితే అంత మంచిదని అంటున్నారు.


ఇంగ్లాండ్ కీలక ప్లేయర్ జో రూట్ ఇప్పటివరకు ఇండియాపై 9 సెంచరీలు చేశాడు. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, అలిస్టర్ కుక్‌లు ఏడేసి సెంచరీలతో రెండో స్థానంలో ఉన్నారు. కోహ్లీ 5 సెంచరీలు మాత్రమే చేశాడు.సచిన్ రికార్డ్ కి కేవలం 10 పరుగుల దూరంలో జో రూట్ ఉన్నాడు. తను కూడా ఇండియా అంటే చాలు, బ్రహ్మాండంగా ఆడతాడు. ఇండియాపై తనకి మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. కానీ సచిన్ కోరిక ఏమిటంటే, తన రికార్డులను ఒక ఇండియన్ బ్రేక్ చేయాలి. అప్పుడే సంతోషమని తెలిపాడు. మరి క్రికెట్ గురువుగా పేర్కొనే సచిన్ మాటను కోహ్లీ నిలబెడతాడా? లేదా చూడాల్సిందే.





## విండీస్ మహిళా జట్టు నుంచి..

# ఒకేసారి నలుగురు రిటైర్మెంట్



వెస్టిండీస్ క్రికెట్ బోర్డులో ఎప్పుడూ ఏదొక తలనొప్పి వస్తూనే ఉంటుంది. ఒకవైపు నుంచి వెస్టిండీస్ జట్టు అన్ని ఫార్మాట్లలో ఘోరంగా విఫలమవుతోంది. నాణ్యతలేని టీమ్ తో ఇంటా బయటా విమర్శలపాలవుతోంది. ఒకప్పుడు అరవీర భయంకరంగా ఉండే జట్టు, నేడు కళావిహీనంగా మారిపోయింది. ఒకరిద్దరూ జట్టులో ఉన్నా 11 మంది సరిగా లేక, వారి ప్రభ వెలవెలబోతోంది.

ఉదాహరణకి ఒకప్పుడు బ్రియాన్ లారా ఉండేవాడు. తనకి తోడు, ఒకరిద్దరు మాత్రమే స్టార్ ప్లేయర్లు ఉండేవారు. తర్వాత యూనివర్శల్ బాస్ క్రిస్ గేల్ ఉండేవాడు. ఎంత ఆడినా తనొక్కడే ఆడేవాడు. తనకి సపోర్ట్ ఇచ్చేవారే కరవయ్యేవారు. దాంతో తను బాగా ఆడినా మ్యాచ్ ఓడారు.

చివరికి అలాంటి ఒకరిద్దరు కూడా ప్రస్తుత జట్టులో లేరనే అంటున్నారు. అందుకే ఐసీసీ నిర్వహించే 2023 వన్డే వరల్డ్ కప్ లో వెస్టిండీస్ జట్టు క్వాలిఫై కాలేదు. అంతటి ఘోరమైన స్థితిలో పురుషుల జట్టు ఉంది.

అది అలా ఉంటే, మహిళల జట్టయినా పర్వాలేదనుకుంటే తాజాగా నలుగురు స్టార్ ప్లేయర్లు ఒకేసారి రిటైర్మెంట్ ప్రకటించారు. దీనిని వెస్టిండీస్ క్రికెట్ బోర్డు ధృవీకరించింది. మరో 8 నెలల్లో బంగ్లాదేశ్ వేదికగా టీ 20 ప్రపంచకప్ జరగనున్న నేపథ్యంలో వీరి రిటైర్మెంట్ తో వెస్టిండీస్ జట్టులో కుదుపులు మొదలయ్యాయి. బోర్డులో విభేదాల వల్లే ఇలా జరిగిందని అంతా అనుకుంటున్నారు.

ఇప్పటికే వెస్టిండీస్ బోర్డులో ఆర్థిక పరిస్థితులు బాగుండక, ఆటగాళ్లకు తగిన పారితోషికం ఇవ్వకపోవడంతో చాలామంది ఇతర దేశాల్లోని లీగ్ ల వైపు వెళ్లిపోతున్నారు. సొంత జట్టుకి ఆడటం లేదు. దీంతో పురుషుల జట్టు ఎక్కడికెళ్లినా ఓటమిపాలై, పరువు పోగొట్టుకుని వస్తోంది. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్ట్ లో వెస్టిండీస్ ఇన్నింగ్స్ ఓటమి చవిచూసింది.


ఇంతకీ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన మహిళా స్టార్ క్రీడాకారిణుల్లో అనిసా మొహమ్మద్, షకేరా సెల్మాన్, కైసియా నైట్, కిషోనా నైట్‌లు ఉన్నారు. కానీ వీరెందుకు రిటైర్మెంట్ సడన్ గా ప్రకటించారనేది చెప్పడం లేదు.


## ప్రో కబడ్డీ వేదికపై

# తొడకొట్టిన బాలయ్య

కంగారు పడకండి.. ఇది సినిమా వేదికలపైనో, రాజకీయ వేదికలపైనో జరిగింది కాదు. ప్రో కబడ్డీ వేదికపై బాలయ్య తన స్టయిల్ లో తొడ కొట్టి తెలుగు టైటాన్స్ ని ఎంకరేజ్ చేశారు.

నిజానికి ఒకప్పుడు సంప్రదాయ ఆటలంటే అందరికీ ముందుగా గుర్తుకొచ్చేది కబడ్డీ.. గ్రౌండ్ లోకి.. కబడ్డీ కబడ్డీ అంటూ కూత పెట్టుకుంటూ వెళ్లి అవతలి వాళ్లని టచ్ చేసి వస్తే చాలు.. ఒక పాయింట్ వచ్చేది. దీనికి పైసా ఖర్చు కూడా అయ్యేది కాదు. నలుగురు కలిస్తే చాలు, ఒక చిన్న ఖాళీ స్థలంలో సరదాగా ఆడుకునేవారు. తర్వాత పండగలు, వేడుకల సమయంలో ఆడేవారు. తర్వాతర్వాత అన్ని సంప్రదాయ ఆటల్లాగే అది కనుమరుగైపోయింది.





ఈ సమయంలో మళ్లీ కబడ్డీ పోటీలకు ఒక కార్పొరేట్ లుక్ తీసుకొచ్చారు. ప్రో కబడ్డీ పేరుతో ఇప్పటికి పది సీజన్లు జరిగాయి. గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియం వేదికగా తెలుగు టైటాన్స్ బెంగళూరు బుల్స్ కి మధ్య జరిగిన మ్యాచ్ కు ముఖ్య అతిథిగా హీరో బాలకృష్ణ వచ్చారు.

వచ్చీరాగానే తన స్టయిల్ లో సందడి చేశారు. తెలుగు టైటాన్స్ ని ఉత్సాహపరుస్తూ సినిమాల్లో తొడగొట్టినట్టు కొట్టారు. దీంతో ఒక్కసారి ఇండోర్ స్టేడియం అంతా కేకలు, అరుపులతో దద్దరిల్లిపోయింది. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ క్రికెట్ తర్వాత కబడ్డీ ప్రాచుర్యం పొందిందని అన్నారు. తనకు ఆటలంటే చిన్నతనం నుంచి చాలా ఇష్టం అని తన స్టయిల్ లో చెప్పారు.

తన కారులో ఎప్పుడూ క్రికెట్ కిట్ ఉంటుందని అన్నారు. షూటింగుల్లో ఖాళీ సమయం దొరికినా, సడన్ గా ప్యాకప్ చెప్పినా, లేదంటే వేరే ప్రాంతాల నుంచి వచ్చేటప్పుడు సమయానికి విమానాలు, రైళ్లు అందుబాటులో లేకపోయినా, యూనిట్ అంతా ఖాళీ అయిపోతుంది. ఆ సమయంలో షూటింగ్ స్పాట్ లోనే యూనిట్ సభ్యులతో సరదాగా క్రికెట్ ఆడతానని అన్నారు.

క్రికెట్ తో పాటు టేబుల్ టెన్నిస్ కూడా ఇష్టమని అన్నారు. కానీ ఇప్పుడు, ఈ లీగ్ కి ప్రచారకర్తగా ఉన్నాను కదా.. అందుకని కబడ్డీ కూడా ఇష్టమేనని అన్నారు. ప్రో కబడ్డీ చూస్తుంటే కళాశాల రోజులు గుర్తుకు వస్తున్నాయని అన్నారు. ఆటలంటే తనకూ ఇష్టమేనని చెప్పారు.

## ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ విరాట్ కోహ్లీ..!



ఆఫ్ఘనిస్తాన్ తో జరిగిన మూడు టీ 20 ల సిరీస్ లో టీమ్ ఇండియా క్లీన్ స్వీప్ చేసింది. ఇందులో మొదటి టీ 20లో విరాట్ కోహ్లీ ఆడలేదు. రెండో టీ 20లో ఆడి, 5 ఫోర్లు కొట్టి 16 బంతుల్లో 29 పరుగులు చేశాడు. తర్వాత మూడో టీ 20లోకి వచ్చేసరికి గోల్డెన్ డక్ అవుట్ అయ్యాడు. అయితే కెప్టెన్ రోహిత్ శర్మ.. ఈ విషయంలో కోహ్లీకి అండగా నిలిచాడు. తన డిక్షనరీలో తనకి నచ్చని ఏకైక పదం..డకౌట్ అని అన్నాడు. అయితే అందరూ విరాట్ కోహ్లీని బ్యాటర్ గానే చూస్తారు. అభిమానిస్తారు. కానీ తను మాత్రం అలా కాదు. ఆటలో ప్రతీ విభాగంలో భాగస్వామ్యం కావాలని అనుకుంటాడు. నిజానికి సీనియర్ ఆటగాళ్లను లాంగ్ ఆన్ లో ఉంచరు. ఎందుకంటే వయసు రీత్యా వారిని గౌరవిస్తూ స్లిప్ లేదా మిడాన్ లో ఉంచుతారు. కానీ విరాట్ మాత్రం షార్ట్ ఫైన్ లెగ్ వద్ద ఫీల్డింగ్ కావాలని అడిగి మరీ తీసుకున్నాడని కోచ్ దిలీప్ తెలిపాడు.

అలా ఆఫ్గనిస్తాన్ తో తాను ఆడిన రెండు మ్యాచ్ ల్లో అద్భుతంగా ఫీల్డింగ్ చేశాడు. ఇక మూడో టీ 20లో అయితే తను 58 మీటర్లు గాల్లోకి ఎగిరి ఒక సిక్సర్ ని ఆపాడు. నిజానికి అక్కడ మిగిలిన 5 పరుగులే టీమ్ ఇండియా విజయానికి దోహదపడ్డాయి. అలాగే రన్నింగ్ క్యాచ్ ఒకటి అందుకున్నాడు.

నిజానికి యువత అందరికీ కూడా విరాట్ కోహ్లీ ఆదర్శంగా ఉంటాడు. ఫిట్ నెస్ విషయంలో, ఇంకా ఆట పట్ల అంకితభావంలో ఇలా పలు అంశాల్లో వారికి స్ఫూర్తిగా నిలుస్తాడు. ఇదంతా ఎందుకంటే విరాట్ ఈ సిరీస్ లో బ్యాటర్ గా ఫెయిలైనా బెస్ట్ ఫీల్డర్ గా అవార్డు అందుకున్నాడు. అంతేకాదు వరల్డ్ కప్ నుంచి టీమ్ మేనేజ్మెంట్ బెస్ట్ ఫీల్డర్ అవార్డుని ఇస్తోంది. ఇప్పుడు కొత్తగా ప్రతీ సిరీస్ అనంతరం ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డుని ఇస్తోంది. అది ఈసారి విరాట్ కోహ్లీని వరించింది.అయితే మూడు టీ 20లు ఆడి, అటు బ్యాటింగ్ లో, ఇటు ఫీల్డింగ్ లో చురుకుగా కదిలి, అద్భుతమైన క్యాచ్ లు అందుకున్న రింకూ సింగ్ కి ఈ అవార్డు దక్కుతుందని అంతా అనుకున్నారు. కానీ తనకన్నా ఒక్క శాతం కోహ్లీ ముందుండటంతో అతన్నే ఈ అవార్డు వరించిందని ఫీల్డింగ్ కోచ్ దిలీప్ తెలిపాడు.

## విరాట్ టీ20ల్లోనూ నీ శైలిలోనే ఆడు..

దాదాపు 14 నెలల తర్వాత అంతర్జాతీయ టీ20ల్లోకి అడుగు పెట్టిన విరాట్ కోహ్లీ అభిమానులను నిరాశకు గురి చేశాడు. అఫ్గాన్‌తో మూడో టీ20లో తొలి బంతి నుంచే దూకుడుగా ఆడదామనే ఉద్దేశంతో బరిలోకి దిగిన కోహ్లీ గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. ఇలా ఆడటం కంటే సహజమైన ఆటతీరును ప్రదర్శిస్తే జట్టుతోపాటు కోహ్లీకి ప్రయోజనమని భారత మాజీ క్రికెటర్ క్రిష్ శ్రీకాంత్ వ్యాఖ్యానించాడు. క్రీజ్‌లో కుదురుకున్నాక విరాట్ దూకుడు ముందు ఎవరూ పనికిరారని వ్యాఖ్యానించాడు. అఫ్గాన్‌పై కోహ్లీ చివరి మ్యాచ్‌లో సున్నాకే ఔటైనప్పటికీ.. అంతకుముందు రెండో టీ20లో కేవలం 16 బంతుల్లోనే 29 పరుగులు రాబట్టాడని క్రిష్ గుర్తుచేశాడు. ప్రతి ఆటగాడికి తనదైన శైలి గేమ్ ఉంటుంది. ప్రతి ఒక్కరూ దానినే అనుసరించాలి. కొందరు తొలి బంతి నుంచే ధాటిగా ఆడతారు. అలాంటి వారిని ఆచితూచి ఆడమని చెప్పడం సరైంది కాదు. ఈ కోవలోకి యువ క్రికెటర్ యశస్వి జైస్వాల్ వస్తాడు. అతడికి సమయం తీసుకొని ఆడాలని చెప్పడం తప్పు. రోహిత్ శర్మ కూడా ఇలాంటి ప్లేయరే. కానీ, విరాట్ కోహ్లీ అలాంటి ఆటగాడు కాదు. ఆరంభంలో కొద్దిగా సమయం తీసుకోవాలి. సిక్సలు కొట్టలేదని కంగారు పడకూడదు. చివరి వరకూ ఇన్నింగ్స్‌ను తీసుకెళ్ల సత్తా కలిగిన స్టార్ బ్యాటర్. చివర్లో సిక్సర్లు బాదేయచ్చు. మెల్‌బోర్న్‌లో పాకిస్థాన్‌తో మ్యాచ్ ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు నిలకడైన ఆటతీరును ప్రదర్శించి.. కుదురుకున్నాక తనని ఆపడం ఎవరి తరమూ కాదని కోహ్లీ నిరూపించాడు. స్ట్రైక్ రేట్ సంగతి కాసేపు పక్కన పెట్టాలి. అందుకోసమే ఆడితే విఫలమయ్యే ప్రమాదం లేకపోలేదు. తొలి బంతి నుంచే దూకుడుగా ఆడాలని భావిస్తే.. ఒక్కోసారి కనెక్ట్ కాకపోవచ్చు. అంతర్జాతీయ క్రికెట్‌లో అదృష్టం కలిసి రాకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. ప్రాథమిక సూత్రాలకు కట్టుబడి విరాట్ తనదైన ఆటతీరుతోనే ఆడాలి. ఇప్పటి వరకు ఇంటర్నేషనల్ క్రికెట్‌లో విజయవంతం కావడానికి ప్రధాన కారణం కూడా అదే. ప్రతి ఒక్కరూ తమ బలాలను బట్టి దూకుడు ప్రదర్శించాలి అని సూచించాడు.

## అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం
# ఫిల్మ్ నగర్ దైవ సన్నిధానంలో ప్రత్యేక పూజలు



500 ఏళ్ల నాటి భారతీయుల కల నెరవేరబోతోంది. జనవరి 22న అయోధ్యలో శ్రీరాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని దేశం మొత్తం ఓ పండుగలా జరుపుకుంటోంది. ఈ వేడుకకు దేశంలో సినీ, రాజకీయా, క్రీడా ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం ఆహ్వానం పంపింది. అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా మంచు మోహన్ బాబు ఫిల్మ్ నగర్ దైవ సన్నిధానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డా.మోహన్ బాబు గారు మీడియాతో ముచ్చటిస్తూ... 'ఫిల్మ్ నగర్లో దైవ సన్నిధానం దేవాలయాన్ని అందరి కోసం నిర్మించాం. ఈ మధ్య కాలంలో దైవ సన్నిధానం పాలక మండలి చైర్మన్ పదవిని నేను స్వీకరించాను. ఈ దేవాలయంలో 18 మూర్తులు, 15 మంది బ్రాహ్మణోత్తములున్నారు. ఈ దైవ సన్నిధానంలో కోరిన కోరికలన్నీ తీరుతున్నాయని భక్తులు చెబుతున్నారు. తిరుపతి వెంకటేశ్వర స్వామి, సాయి బాబా, శ్రీరాముడు, లక్ష్మీ నరసింహ స్వామి, సంతోషిమాత ఇలా 18 మంది దేవతలు ఇక్కడ కొలువై ఉన్నారు. ఇది రాముడు పుట్టిన దేశం.. ఇది రామ జన్మ భూమి అని ప్రపంచానికి చాటి చెప్పేలా చేశారు మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ. అయోధ్యలో రామ మందిరాన్ని ప్రారంభిస్తూ ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన ప్రధాని మోదీ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. జనవరి 22న జరిగే రామ మందిర ప్రారంభోత్సవానికి ఊరూరా తరలి వెళ్తున్నారు. నాకు కూడా అహ్వానం అందింది. కానీ భద్రతా కారణాల దృష్ట్యా రాలేకపోతోన్నాను క్షమించమని ఉత్తరం రాశాను. రామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా దైవ సన్నిధానంలోనూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. అందరూ వచ్చి విజయవంతం చేయండి అని కోరారు.

## ఊరు పేరు భైరవకోన సాంగ్



హీరో సందీప్ కిషన్, ట్యాలెంటెడ్ డైరెక్టర్ విఐ ఆనంద్‌ల మోస్ట్ అవైటెడ్ ఫాంటసీ అడ్వెంచర్ ఊరు పేరు భైరవకోన. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తుండగా, ఎకె ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈ చిత్రానికి సహ నిర్మాత. ఇప్పటికే విడుదలైన ఊరు పేరు భైరవకోన ప్రమోషనల్ కంటెంట్ అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం కోసం శేఖర్ చంద్ర కంపోజ్ చేసిన ఆల్బమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఇందులో 'నిజమే నే చెబుతున్నా' పాట సెన్సేషనల్ వైరల్ హిట్ గా నిలిచింది. స్టార్ సింగర్ సిద్ శ్రీరాం పాడిన ఈ పాట అందరినీ మెస్మరైజ్ చేసింది. శ్రీమణి అందించిన సాహిత్యం మరింత ఆకర్షణగా నిలిచింది. ఈ పాటలో సందీప్ కిషన్, వర్ష బొల్లమ్మ బ్యూటీఫుల్ కెమిస్ట్రీ ప్రేక్షకులని కట్టిపడేసింది. ఈ సాంగ్ రిలీజ్ అయినప్పటికీ నుంచి అన్నీ సోషల్ మీడియా మ్యూజిక్ ఫ్లాట్ ఫార్మ్స్‌లో టాప్ ట్రెండింగ్ అలరిస్తోంది. తాజాగా ఈ పాట 100 మిలియన్+ వ్యూస్ ని క్రాస్ చేసి రికార్డ్ క్రియేట్ చేసింది. బిగ్గెస్ట్ హిట్‌గా అలరి స్తున్న ఈ పాటని బిగ్ స్క్రీన్స్ పై చూడటానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు ఆడియన్స్. ఇక ఇటీవలే విడు దలైన ఊరు పేరు భైరవకోన ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచింది. వండర్ ఫుల్ ఫాంటసీ అడ్వెంచర్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకుల్లో క్యూరి యాసిటీని పెంచింది. వర్ష బొల్లమ్మ, కావ్యా థాపర్ కథానాయికలుగా నటి స్తున్న ఈ చిత్రానికి రాజ్ తోట సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఛోటా కె ప్రసాద్ ఎడి టర్, ఎ రామాంజనేయులు ఆర్ట్ డైరెక్టర్.

## ఎస్.ఎల్.వి. బ్యానర్ ప్రొడక్షన్ నెం.8 అనౌన్స్‌మెంట్



దీక్షిత్ శెట్టి, శశి ఓదెల హీరోలుగా ప్రముఖ నిర్మాణ సంస్థ ఎస్.ఎల్.వి.సినిమాస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం.8 సినిమా రూపొం దనుంది. కె.కె దర్శక త్వంలో సుధాకర్ చెరుకూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. శశి ఓదెల ఈ చిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నారు. డిఫరెంట్ స్టోరీతో 90వ దశకానికి చెందిన పీరియాడిక్ క్రైమ్ డ్రామాగా సినిమా తెరకెక్క నుండటం విశేషం. పూర్ణచంద్ర తేజస్వి సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి నగేష్ బన్నెల్ సినిమాటోగ్రాఫర్‌గా, కార్తీక శ్రీనివాస్.ఆర్ ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ సహా మిగతా వివరాలను త్వరలోనే తెలియజేస్తామని చిత్ర యూనిట్ ప్రకటించింది.

## ఉర్వి హిట్ అవ్వాలి




సంజనా ఫిలింస్ బేనర్‌పై లయన్ గిరి పయ్యావుల నిర్మాతగా రూపొందు తున్న చిత్రం ఉర్వి. న్యూ ఏజ్ హారర్ థ్రిల్లర్గా తెరకెక్కిన ఈ చిత్రం ద్వారా కిరణ్.వై దర్శ కుడిగా పరిచయమవుతున్నాడు. మహేష్, శృతి శంకర్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రా నికి లక్ష్మణ సాయి సంగీత దర్శకుడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 2 విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో ఏర్పాడు చేసిన ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌కు ప్రముఖ నిర్మాత ప్రతాని రామకృష్ణ గౌడ్, నవీన్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా... ప్రముఖ నిర్మాత ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ – ఈ సినిమా నిర్మాత గిరి పయ్యావుల నాకు చాలా మంచి సన్నిహితుడు..అతి తక్కువ సమయంలోనే సినిమా పూర్తి చేసి రిలీజ్‌కి తీసుకువచ్చాడు. ఇదే బేనర్‌లో మరో మూవీ నిర్మాణ దశలో ఉంది. ఈ మధ్యకాలంలో కథకు ప్రధాన్య మిచ్చిన సినిమాలు బాగా ఆడుతున్నాయి. మంచి కంటెంట్‌తో సినిమా తీసి అవసరమైన ప్రమోషన్స్ చేస్తే తప్పకుండా మంచి ఫలితం ఉంటుంది. ఉర్వి సినిమా కూడా మంచి హిట్ అవ్వాలి. ఈ రోజు 'ఉర్వి లాంటి చిన్న సినిమాని సపోర్ట్ చేయడానికి ఇక్కడికి వచ్చిన నవీన్ యాదవ్కి నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీడియా వారు కూడా చిన్న సినిమాలను కాస్త ఎక్కువ పబ్లిసిటీ చేసి నూతన దర్శక, నిర్మాతలకి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా ద్వారా టీమ్ అందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను' అన్నారు.

## సరిపోదా శనివారం చిత్రీకరణలో సూర్య




నాని, వివేక్ ఆత్రేయ మరోసారి కలిసి పని చేస్తున్నారు. ఈ క్రేజీ కాంబినేషన్లో రాబో తున్న సరిపోదా శనివారంలో నానిని కంప్లీట్ యాక్షన్-ప్యాక్డ్ అవతార్లో అలరించనున్నారు. డివివి ఎంటర్టైన్మెంట్స్పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్తో ఈ ప్రాజెక్ట్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ థియేట్రికల్ రైట్స్ ను ప్రముఖ నిర్మాణ, డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఎస్వీసీ సొంతం చేసుకుంది. రెండు తెలుగు రాష్ట్రాలలో చాలా గ్రాండ్ గా విడుదల చేయబోతుంది. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రంలో వెర్సటైల్ యాక్టర్ ఎస్ జే సూర్య కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్ షెడ్యూల్ లో ఎస్ జే సూర్య జాయిన్ అయ్యారు. ఈ చిత్రంలో ఆయన పాత్ర డైనమిక్ గా ఉండబోతుంది. ఇప్పటికే విడుదలైన సరిపోదా శనివారం అన్చెయిన్డ్ వీడియోకుట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇందులో నాని సినిమాలో రగ్గడ్ అండ్ ఇంటెన్స్ లుక్లో కనిపించనున్నారు. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. సెన్సేషనల్ కంపోజర్ జేక్స్ బిజోయ్ సంగీతం అందించగా, మురళి జి సినిమాటోగ్రాఫర్. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్. పాన్ ఇండియా చిత్రం సరిపోదా శనివారం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

## ధనుష్, నాగార్జున కోసం దేవిశ్రీ ప్రసాద్



నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్టర్ ధనుష్, కింగ్ నాగార్జున అక్కినేని, నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల కాంబినేషన్ లో క్రేజీ ప్రాజెక్ట్ డిఎన్ఎస్ రెండజుల క్రితం గ్రాండ్ గా లాంచ్ అయింది. ఈ సినిమా షూటింగ్ కూడా లాంచ్ కి ఒక రోజు ముందే స్టార్ట్ అయ్యింది. శ్రీ నారాయణ్ దాస్ కె నారంగ్ ఆశీస్సులతో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్స్ పై సునీల్ నారంగ్, పుస్కర్ రామ్ మోహన్ రావులు ఈ చిత్రాన్ని నిర్మిస్తునారు. సోనాలి నారంగ్ సమర్పిస్తున్నారు. లేటెస్ట్ అప్డేట్ ఏంటంటే.. ఈ సినిమాకి రాక్స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం సమకూరుస్తున్నారు. సెన్సిబుల్, కంటెంట్ రిచ్ మూవీస్ చేయడంలో నిష్ణాతుడైన శేఖర్ కమ్ములతో దేవిశ్రీ ప్రసాద్ కి ఇది మొదటి సినిమా. కంటెంట్-బేస్డ్ చిత్రాలకు సెన్సేషనల్ ఆల్బమ్లను అందించిన నేషనల్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ దేవిశ్రీ డిఎన్ఎస్ కోసం చార్ట్బస్టర్ ఆల్బమ్ను అందించడం ఖాయం. రష్మిక మందన్న కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. రామకృాఎష్ణ సబ్బని, మోనికా నిగోత్రే ప్రొడక్షన్ డిజైనర్లు.

## గేమ్ స్టార్ట్ చేసాం.. మా గేమ్‌ను ప్రేక్షకులే గెలిపించాలి



గీతానంద్, నేహా సోలంకి జంటగా నటించిన చిత్రం గేమ్ ఆన్. సీనియర్ నటులు మధుబాల, ఆదిత్య మీనన్ శుభ లేఖ సుధాకర్ కీలక పాత్రలు పోషించారు. కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్స్పై దయానంద్ దర్శకత్వంలో రవి కస్తూరి ఈ సినిమాను నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 2న గ్రాండ్ గా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా హైదరాబాదులోని ప్రసాద్ లాబ్స్ లో ఈ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శకుడు దయానంద్ మాట్లాడుతూ కమర్షియల్ స్క్రిప్ట్ ని రా అండ్ రస్టిక్ గా చిత్రీకరించాను. పూరి జగన్నాథ్ ఫ్యాన్‌గా ఈ సినిమాను డైరెక్ట్ చేశాను. ఈ చిత్రంలో పాత్రలన్నీ గ్రే షేడ్లో ఉంటాయి. ప్రతి పాత్రకు ప్రాధాన్యం ఉంటుంది. తన జీవితాన్ని చాలించాలనుకునే ఓ వ్యక్తి ,రియల్ టైమ్ సైకలాజికల్ గేమ్లోకి ఎలా ప్రవేశించాడు? గేమ్లోని టాస్క్‌ను ఎలా స్వీకరించాడు? అసలు ఆ గేమ్ ఎంచుకోబడడానికి కారణం ఏమిటి? ఈ గేమ్ ఎవరు ఆడిస్తున్నారు? అనే అంశాలతో గేమ్ ఆన్ సినిమా తెరకెక్కింది. యాక్షన్, రొమాన్స్, ఎమోషన్స్ ఆకట్టుకుంటాయి. కచ్చితంగా మా సినిమా ప్రేక్షకులకు కొత్త ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. ఈ జర్నీలో చాలా ఛాలెంజెస్ ఫేస్ చేసాం. గీతానంద్ ఇంటెన్స్ క్యారెక్టర్ చేశాడు. మధు బాల గారు చాలా ఇంపార్టెంట్ రోల్ ప్లే చేశారు. రెగ్యులర్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కాకపోయినా ఫ్యామిలీ డార్క్ ఎమోషన్స్ ఉంటాయి అని చెప్పారు.




## కిస్మత్ టైటిల్ సాంగ్



నరేష్ అగస్త్య, అభినవ్ గోమఠం, విశ్వదేవ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న బడ్డీ కామెడీ ఎంటర్ టైనర్ కిస్మత్'. కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అధీరా ప్రొడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో శ్రీనాథ్ బాదినేని దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా మాస్ కా దాస్ హీరో విష్వక్సేన్ 'కిస్మత్' టైటిల్ సాంగ్‌ని లాంచ్ చేశారు. మార్క్ కె రాబిన్ ఈ పాటని స్ట్రయికింగ్ అండ్ క్యాచి నెంబర్ గా కంపోజ్ చేశారు. హేమచంద్ర పాడిన ఈ పాటకు భాస్కరబట్ల అందించిన సాహిత్యం ఆకర్షణీయంగా వుంది. 'లెఫ్ట్ రైట్ పోవచ్చు, లైఫే టర్న్ అయిపోవచ్చు, పట్టుకుంటే మన్ను కూడా మలబార్ గోల్డ్ అయిపోవచ్చు, జాక్ పాటే పాటే తగలొచ్చు.. ట్రాకే మారిపోవచ్చు, ఎవుడూ చూడని వండర్స్ వన్ డేలోనే జరగొచ్చు" పాటలో వినిపించిన ఈ లిరికల్ లైన్స్ కథ, పాత్రలని ఆసక్తికరంగా తెలియజేసేలా వున్నాయి. రియా సుమన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని రాజు నిర్మిస్తున్నారు. సిహెచ్ భానుప్రసాద్ రెడ్డి సహ నిర్మాత. ఈ చిత్రానికి వేదరామన్ శంకరన్ డీవోపీగా పని చేస్తున్నారు. విప్లవ్ నైషధం ఎడిటర్.

## హ్యాపీ ఎండింగ్ ట్రైలర్ లాంఛ్

టాలెంటెడ్ యంగ్ హీరో యష్ పూరి హీరోగా నటించిన కొత్త సినిమా హ్యాపీ ఎండింగ్. ఈ చిత్రంలో అపూర్వ రావ్ హీరోయిన్ గా నటించింది. ఈ చిత్రాన్ని హమ్స్ టెక్ ఫిలింస్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. యోగేష్ కుమార్, సంజయ్ రెడ్డి, అనిల్ పల్లాల



నిర్మాతలు. కౌశిక్ భీమిడి దర్శక త్వం వహించారు. హ్యాపీ ఎండింగ్ సినిమా ఫిబ్రవరి 2న గ్రాండ్ గా థియేటర్స్ ద్వారా ప్రేక్షకుల ముం దుకు రాబోతోంది. ఇవాళ ఈ సినిమా ట్రైలర్‌ను సక్సెస్ ఫుల్ డైరెక్టర్ వేణు ఊడుగుల చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ సంద ర్భంగా దర్శకుడు వేణు ఊడుగుల మాట్లాడుతూ – హ్యాపీ ఎండింగ్ సినిమా ట్రైలర్ చూస్తుంటే ఇదొక న్యూ ఏజ్ మూవీ అనిపిస్తోంది. క్లాసిక్ అప్రోచ్ తో తెరకె క్కించారు. హీరో హీరోయిన్లు ఇద్దరు బాగా పర్ ఫార్మ్ చేశారు. పాటలు బాగున్నాయి. దర్శకుడు కౌశిక్ కు ఈ సినిమా మంచి పేరు తీసుకొస్తుంది. రైటర్ నాగసాయి నాకు బాగా పరిచయం. నాతో వర్క్ చేస్తున్నాడు. బాలీవుడ్ లో వికీ డోనర్ లా తెలుగులో హ్యాపీ ఎండింగ్ మంచి సక్సెస్ కావాలని కోరుకుంటున్నా. అన్నారు. ప్రొడ్యూసర్ అనిల్ పల్లాల మాట్లాడుతూ – హ్యాపీ ఎండింగ్ కమింగ్ ఏజ్ మూవీ. యంగ్ అండ్ టాలెంటెడ్ టీమ్ పనిచేశారు. ఈ వేదిక మీద మీకు ఆ ఎనర్జీ కనిపిస్తూ ఉంటుంది. సౌండ్, విజువల్, మేకింగ్.. ఇలా ప్రతి అంశంలో ఈ సినిమా మీకు కొత్తగా అనిపి స్తుంది. ట్రైలర్ లో మీకు కొంచెం అడల్ట్ కంటెంట్ కనిపించవచ్చు. కానీ సినిమా చూస్తే అది ఎం దుకు ఉందో తెలుస్తుంది. సెక్స్ అనే విషయం గురించి ఇప్పటికీ మనదేశంలో ఓపెన్‌గా మాట్లాడు కోలేకపోతున్నాం. కానీ ఓపెన్‌గా మాట్లాడుకునే మైండ్ సెట్ రావాలి. సినిమా ఔట్ పుట్ పట్ల మేము హ్యాపీగా ఉన్నాం. రేపు మూవీ చూస్తూ మీరు హ్యాపీగా ఫీలవుతారని నమ్ముతున్నాం అన్నారు.

## సమాజానికి స్ఫూర్తినిచ్చే కంచర్ల



సమ సమాజం, నవ సమాజ నిర్మాణానికి స్ఫూర్తినిచ్చే సినిమాలు ఎన్నో వచ్చాయి. ఆ కోవకు చెందిన కథాంశంతో కంచర్ల చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఎస్.ఎస్. ఎల్.ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల ఉపేంద్ర హీరోగా, మీనాక్షి జైస్వాల్, ప్రణీత హీరోయిన్లుగా రెడ్డెం యాద కుమార్ దర్శకత్వంలో కంచర్ల అచ్యుత రావు నిర్మిస్తున్న ఈ చిత్రం టాకీ పార్ట్ పూర్తిచేసుకుని త్వరలో విడుదలకు ముస్తాబు అవుతోంది. ఈ విషయాన్ని నిర్మాత కంచర్ల అచ్యుత రావు తెలియజేస్తూ, ప్రస్తుతం పాటల చిత్రీకరణను కేరళ, గోవా, శ్రీకాకుళం, విశాఖ పట్నం తదితర ప్రాంతాలలో జరుపుతున్నాం. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా జరుపుతున్నాం. యువత రాజకీయాల్లోకి రావాలని, భూస్వాముల దగ్గర ఉన్న భూమి పేద ప్రజలకు పంచాలన్నది ఈ చిత్ర ప్రధానాంశం. దీనికి కమర్షియల్ అంశాలను మేళవించి, ప్రేక్షకులను అలరింపజేసేలా చిత్రాన్ని మలచడం జరుగుతోంది అని చెప్పారు. హీరో కంచర్ల ఉపేంద్ర మాట్లాడుతూ, ఇటీవల;నేను నటించిన ఉపేంద్ర గాడి అడ్డా చిత్రం విడుదలైన విషయం తెలిసిందే. దాని ద్వారా ప్రేక్షకులకు దగ్గరైన నేను ఈ చిత్రం ద్వారా మరింత దగ్గరవుతాను అని నమ్మకంగా చెప్పగలను. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా మా నాన్నతీస్తున్న ఇంకో చక్కటి చిత్రమిది అని అన్నారు. దర్శకుడు రెడ్డెం యాద కుమార్ మాట్లాడుతూ, సామాజిక స్పృహతో సమాజాన్ని జాగృాఎతం చేసే అంశాలను ఇందులో పొందుపరిచామని అన్నారు.

## హనుమాన్ చాలీసా తీపి జ్ఞాపకాలను మిగుల్చుకున్నాము - కాల భైరవ



హనుమంతుని కథలు మన బాల్యంలో ఒక భాగంగా ఉన్నాయి మరియు తరతరాలకు స్ఫూర్తినిస్తాయి. డిస్నీ+ హాట్స్టార్ యొక్క ది లెజెండ్ ఆఫ్ హనుమాన్ కోసం హనుమాన్ చాలీసా అన్స్ వంటి అత్యంత శక్తివంతమైన శ్లోకాల్లో ఒకదానికి జీవం పోస్తూ, ఆస్కార్-విజేత సంగీతకారుడు కాల భైరవ తన తెరవెనుక క్షణాల గురించి మరియు ఈ కొత్త సంవత్సరంలో పాట పాజిటివిటీ మరియు ధైర్యాన్ని ఎలా తీసుకొస్తుంది అనే దాని గురించి తెలియజేశారు. గాయకుడు, స్వరకర్త కాల భైరవ, ఇలా వివరించారు, ప్రారంభ కంపోజింగ్ దశ నుండి పూర్తి అయ్యే వరకు ట్రాక్లో పని చేస్తూ మేము చాలా తీపి జ్ఞాపకాలను మిగుల్చుకున్నాము. అయినప్పటికీ, ఇప్పటికే ఉన్న అన్ని పాటలు మరియు చాలా మంది ఇష్టపడే జనాదరణ పొందిన వాటి నుండి మరింత ప్రత్యేకంగా ఉండే పాటకు కొత్త ట్యూన్ ను రూపొందించడానికి ప్రయత్నించడం అతిపెద్ద సవాలుగా మారింది. అలాగే, హనుమాన్ చాలీసా అన్స్ ఎల్లప్పుడూ చాలా మందికి బలం, ధైర్యం యొక్క అతిపెద్ద ప్రతీక మరియు ఈ పాటతో 2024 సంవత్సరాన్ని ప్రారంభించడం ద్వారా, ప్రజలు బలం, ధైర్యం స్ఫూర్తిని కోరుకునే ప్రదేశాలలో ఇది ఒకటిగా మారుతుందని నేను ఆశిస్తున్నాను అన్నారు.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**.